మొజాయిక్ గత వారం పుస్తకాల పై విహంగ వీక్షణం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 269, పేజీలు : 12 వెల : 8.00



యుపిలో 50 దాటిన పోలీసులకు రిటైర్‌మెంట్

ఒకే కుటుంబంలోని ఏడుగురు ఆత్మహత్య

5లో


## షెడ్యూలు మేరకే అసెంబ్లీ ఎన్నికలు



ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

### మార్చిలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం: ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు. ప్రాథమిక అంచనాలను అనుసరించి మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందన్నారు. ఎపి ఎన్నికల సంఘం ఇప్పటికే ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. ఇందుకు సంబంధించి తాజాగా మరి కొన్ని వివరాలు ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న ఓటర్లు ముసాయిదా జాబితాను పరిశీలించాలన్నారు. ఓటర్ల జాబితా సవరణల విషయంలో ఎవరైనా అక్రమాలకు ప్రయత్నించినట్లు తమ దృష్టికి వస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. పర్చూరు నియోజకవర్గం పరిధిలో ఓటర్ల జాబితా తయారీలో పోలీసు సిబ్బంది జోక్యం చేసుకున్నట్లు ఆరోపణలు రావడంతో తగిన చర్యలకు ఆదేశించామన్నారు. ఎన్నికల సంఘానికి ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు అందినా స్పందిస్తామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాను అనుసరించి రాష్ట్రంలో మొత్తం 4,02,21,450 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో మహిళా ఓటర్లు 2,03,85,851 ≫2

# పేద విద్యార్థికి ధనిక విద్య

### గత నాలుగేళ్లలో విద్యా రంగాన్ని పరుగులు పెట్టించాం

### డిజిటల్ విద్యావిధానంలో తెలుగుకు ప్రాధాన్యం

### అంతర్జాలం, యుట్యూబ్‌సహా అన్ని ఆధునిక విధానాల్లో బోధన: సిఎం జగన్



**విజయివాడ,అక్టోబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యారంగంలో ప్రభుత్వం తీసుకుని వస్తున్న ప్రతి మార్పు పేద విద్యార్థులకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని సిఎం జగన్ స్పష్టం చేసారు. పెట్టుబడిదారి యాజమాన్య పాఠశాలల్లోలేని సదుపాయాలు మన ప్రభుత్వ బడుల్లో ఉంటాయన్నారు. నాలుగు విద్యా సంవత్సరాల నుంచి ప్రభుత్వం తీసుకుని వచ్చిన వరుస మార్పులు ఒక సామాన్య విద్యార్థి ఓ ధనిక విద్యార్థితో దీటుగా నిలిచి ఏ విషయాన్నయిన వివరించే దిశకు తీసుకుని వచ్చాయన్నారు. పేద విద్యార్థులు చక్కటి ఉచ్చరణతో ఆంగ్లంతో పాటు తెలుగులో మాట్లాడటాన్ని స్వయంగా చూస్తున్నప్పుడు ఎంతో సంతృప్తికరంగా ఉందన్నారు.

ప్రభుత్వం సిఎం జగన్ సారథ్యంలో విద్యావ్యవస్థలో తీసుకుని వస్తున్న సంస్కరణల ప్రభావం పేద విద్యార్థులను ప్రభావితం చేసే దిశలో ముందుకు సాగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో కచ్చితంగా పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఆంగ్లమాధ్యమాన్ని అమలు చేస్తున్నది ప్రభుత్వం. సమాంతరంగా తెలుగుకు ప్రాథాన్యతను ఇస్తూ బైలింగువల్ పాఠ్యంశాలు అందుబాటులో ఉంచి. ఒక పాఠం ఒక పేజీలో ఆంగ్లంలో ఉంటే, అదే పాఠం మరో పేజీలో తెలుగులో ఉండే విధంగా చర్యలు తీసుకుంది. దీని వలన విద్యార్థులకు పాఠ్యంశాల అధ్యయనం సులభతరంగా ఉంటుందని సిఎం జగన్ స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం విద్యాసంస్కరణలో భాగంగా ప్రాథమిక విద్యాస్థాయి, ఆపై స్థాయి నుంచి ప్రభుత్వ పాఠశాలలను డిజిటలైజేషన్ చేస్తోంది. ఈ విధానంలో తెలుగులోను సులభగ్రాహ్యమైన బోధన పద్ధతులు అనుసరిస్తారు. విద్యార్థులకు బోధించే భాషా పాఠాలు డిజిటల్ రూపం సంతరించుకున్నాయి. 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు అనువుగా ఈ-పాఠాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్సీఈఆర్టీ) రూపొందించింది. ఇప్పటికే సబ్జెక్టు పాఠ్యాంశాలను ఈకంటెంట్‌లో బోధిస్తుండగా ఇప్పుడు తెలుగు, ఇంగ్లీష్, హిందీ డిజిటల్ పాఠ్యాంశాలను సైతం సిద్ధం చేసింది. ఆయా సబ్జెక్టుల్లో నిపుణులైన ప్రభుత్వ ≫2

# తప్పు లేకుండా 50 రోజులు శిక్షా?

**చంద్రబాబుపై జగన్ వ్యక్తిగత కక్ష సాధింపు**

**అవినీతికి పాల్పడ్డారని ఒక్క రుజువైనా చూపారా?**

**కంటి డాక్టర్‌పై ఒత్తిడితెచ్చి రిపోర్టు మార్పించారు..**

**బాబాయిని చంపిన వారు బయట తిరుగుతుంటే, ఏ తప్పు చేయని చంద్రబాబును జైల్లో పెట్టారు..**

**ములాఖత్ అనంతరం మీడియాతో లోకేష్**



శనివారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతున్న నారా లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 28, ప్రభాతవార్త:** చంద్రబాబు నాయుడును జైలులో బంధించి 50రోజులైంది. ఏతప్పు చేయక పోయినా వ్యవస్థలను మేనేజ్ చేసి ఆయనను ప్రజల మధ్యకు రాకుండా చేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబు నాయుడుతో ములాఖత్ అనంతరం యువనేత లోకేష్ విలేకరులతో మాట్లాడారు. గతంలో రాజకీయ కక్ష సాధింపు చూశాం, ఇప్పుడు వ్యక్తిగత కక్షసాధింపులు ఇప్పుడు చూస్తున్నాం. వ్యక్తిగత కక్షతో జగన్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు చంద్రబాబును చంపేస్తామని చెప్పడం ఎపి ప్రజలు చూస్తున్నారు. అనంతపురంలో ఎంపి స్టేట్మెంట్ చూశాం, జైలులోనే చనిపోతారని చెబుతున్నారు. కేసుకు ఎలాంటి సంబంధం లేని మా తల్లిని జైలుకు పంపుతామని మహిళా మంత్రి స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారి స్టేట్‌మెంట్లను చూశాక చంద్రబాబు భద్రతపై మాకు సందేహాలు ఉన్నాయని లోకేష్ అన్నారు.

గత 50 రోజులుగా ఒక్క ఆధారమైన ప్రభుత్వం బయట పెట్టిందా ఇదంతా వ్యవస్థల మేనేజ్‌మెంట్‌గాక మరే మిటి ప్రభుత్వం చంద్రబాబును జైలులో ఉంచడా నికి పదేసి కోట్లు లాయర్లకు ఖర్చు పెడుతోంది. ముకుల్ రోహత్గీతో వారం వారం వాయిదాలు అడుగుతూ బెయిల్ రాకుండా జాప్యం చేస్తున్నారు. ప్రభుత్వంలో పిపిలు, ఎజిలుగా పనిచేసిన వారు జగన్ కేసులు వింటున్నారు, మాకు సందేహాలు ఉన్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో గరిష్టంగా ఒకవ్యక్తి 38రోజులు రిమాండ్‌లో ఉన్నారు. ఏ ఆధారం లేకుండా చంద్రబాబు నాయుడును 50 రోజులుగా రిమాండ్‌లో ఉంచడం వ్యవస్థల మేనేజ్‌మెంట్ కాదా ≫2



**బిసిల కులగణనతోనే**

## అసలైన సాధికారత

**పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు**

**విజయవాడ, అక్టోబరు 28, ప్రభాతవార్త :** కులగణనతో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల వారికి కులగణనతోనే సాధికారత లభిస్తుందని, ఓబిసిలకు లభించే ప్రయోజనాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతునిస్తూ ఆదివారం 29న గుంటూరులో ఓబిసిలతో భారీ సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఆలిండియా కాంగ్రెస్ కమిటీ, ఓబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్, మాజీ మంత్రి కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్‌తో పాటు సిడబ్ల్యుసి సభ్యులు, మాజీమంత్రి డా.ఎన్.రఘు ≫2

### గరీబీ హటావో

## ప్రభుత్వ లక్ష్యం

### ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు సముచిత స్థానం: బస్సుయాత్ర సభలో మంత్రి జోగి రమేష్



సామాజిక సాధికారకత బస్సు యాత్ర సభలో మాట్లాడుతున్న గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

**బాపట్ల,అక్టోబరు 28,ప్రభాతవార్త :** రాష్ట్రంలో సమాజిక న్యాయమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ పాలన సాగిస్తున్నారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో శనివారం ఏర్పాటు చేసిన సామాజిక సాధికారత బస్సుయాత్రసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో సంగుపాలెం కోడూరు నుంచి బాపట్ల సెంటర్‌వరకు సుమారు 20 కిలో మీటర్ల మేర సామాజిక సాధికారత బస్సు యాత్ర విజయవంతంగా నడిచిందన్నారు. అభిమానంతో వచ్చిన ప్రజలందరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశ చరిత్రలో ఏముఖ్యమంత్రి చేయని అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించిన ఘనత వైఎస్‌జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుదేశానికే అదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కాని రాష్ట్రంలో కొంతమందికి కడుపు మంటగా ఉందన్నారు. దేశ చరిత్రలో నాలుగున్నర సంవత్సర కాలంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు సామాజిక సాధికారత కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ≫2

## రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ అపహాస్యం

### రిజిస్ట్రార్లు చేసే పనిని గ్రామ కార్యదర్శులకు అప్పగించటం సబబేనా?

### గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లకు చట్టబద్ధత ఉంటుందా?

### మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు ధ్వజం



**అమరావతి, అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవస్థల్లో జగన్‌రెడ్డి జోక్యం పరాకాష్టకు చేరిందని, మైనింగ్, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్‌శాఖల వంటి ఆదాయార్జన శాఖలను కూడా వైఎస్సార్సీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, 1.4.2022 నుంచి రిజిస్ట్రేషన్‌శాఖలో ఎందుకూ పనికిరాని మార్పులు చేసిన ప్రభుత్వం, క్రమక్రమంగా ఆశాఖను చివరకు పేరుగొప్ప ఊరు దిబ్బ అన్నతీరుగా మార్చిందని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు అన్నారు. శనివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి ఎప్పుడైతే ప్రజారాజధాని అమరావతిపై తన రాజకీయ కుట్రల పడగ విప్పారో అప్పటి నుంచే రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయానికి గండిపడిందన్నారు.

**పారదర్శకంగా, పకడ్బందీగా జరగాల్సిన రిజిస్ట్రేషన్లను ప్రభుత్వం అపహాస్యం చేసింది:**

వైఎస్సారీ ప్రభుత్వం 1.4.2022 నుంచి దేశంలో వ్యవహారాలను గ్రామ సచివాలయాలకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలోని 4,200 పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసే అధికారం కట్టబెట్టిందని, గతంలో రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరిగే రిజిస్ట్రేషన్లు అన్నీ ఎంతో పారదర్శకంగా పకడ్బందీగా జరిగేవని అన్నారు. కానీ జగన్ సర్కార్ తీసుకొచ్చిన కొత్త విదానంతో రిజిస్ట్రేషన్ల వ్యవహారమంతా చిల్లర వ్యాపారంగా మారిపోయిందన్నారు. రిజిస్ట్రేషన్ల తంతుని సచివాలయ వ్యవస్థకు అప్పగించిన ప్రభుత్వం అసలు గ్రామ పంచాయతీ కార్యలయంలో ఉండే సిబ్బంది, అక్కడ పరికరాలు, ఇతర పరిజ్ఞానం ఎంతవరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సమర్థవంతగా నిర్వహిస్తుందని ఆలోచించిందా అని ప్రశ్నించారు. రిజిస్ట్రేషన్ అనంతరం డాక్యుమెంట్లుకూడా తమవద్దే ఉంచుకుంటామని, క్రయ, విక్రయదారులకు కేవలం జిరాక్స్ పత్రాలు మాత్రమే ఇస్తామని అధికారులు చెబుతున్నారని అన్నారు. ఒరిజినల్ డాక్యుమెంట్లు తమకు ఇవ్వకుండా, తూతూ మంత్రంగా జరిగే రిజిస్ట్రేషన్లకు ఎంతవరకు చట్టబద్ధత ≫2

# రాష్ట్ర ఆర్థికం ఆందోళనకరం

### 'కాగ్' 2021-22 నివేదిక ప్రకారం మూడేళ్లలోనే రూ.3.25 లక్షల కోట్లు అప్పు చేసిన వైఎస్సార్సీ ప్రభుత్వం!

### అప్పు, స్థూల ఉత్పత్తి నిష్పత్తి 40 నుంచి 45 శాతం వరకు ఉందని ఆశ్చర్యపోయా!

### ఆర్థికశాఖ మంత్రి 'బుగ్గన'కు 'యనమల' లేఖ



యనమల రామకృష్ణుడు



బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**అమరావతి, అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని రాష్ట్ర ప్రజలందరూ నమ్ముతున్నారని ఎపి లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రధాన ప్రతిపక్షనేత, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు రాష్ట్ర అర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి లేఖ రాశారు.. కాగ్ సంస్థ 2021-22 ఆడిట్ నివేదికలో ఇచ్చిన గణాంకాలను చూసిన తర్వాత గత ఆగస్టు 23, 2023న తాను ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రావత్‌కు ఒక లేఖరాసి కొంత సమాచారాన్ని కోరానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రధాన ప్రతిపక్షనేతగా ఉన్న తనకు ఆర్థిక శాఖ కార్యదర్శి నుంచి ఏ విధమైన సమాచారం రాకపోవటం శోచనీయమని మీ దృష్టికి తెస్తున్నానని యనమల లేఖలోపేర్కొన్నారు.

కాగ్ 2021-22 నివేదిక ప్రకారం మీరు ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత మూడేళ్లలోనే రూ.3.25 లక్షల కోట్లు అప్పుచేశారని మరియు అప్పు, స్థూల ఉత్పత్తి నిష్పత్తి 40 నుంచి 45 శాతం వరకు ఉందని చూసి ఆశ్చర్యపోయానని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో టిడిపి ప్రభుత్వం రూ.1.39 లక్షల కోట్లు అప్పు చేస్తే ప్రతిపక్షంలో ఉన్న మీరు రాష్ట్ర పరిస్థితి గురించి అసెంబ్లీ సాక్షిగా ఆందోళన చెందారో నాకు ఇప్పటికి గుర్తుందని పేర్కొన్నారు.. అటువంటిది మూడు సంవత్సరాల్లో రెండున్నరరెట్లు అప్పు చేయటమే కాకుండా ఎంత అప్పు చేశారనేది కాగ్ కూడా తన నివేదికలో మార్చుకునే పరిస్థితి వచ్చిందంటే గణాంకాలను తప్పుగా చూపిస్తున్నారని అర్థమవుతోందన్నారు. 2021 - 22 ఆడిట్ తర్వాత ≫2


ఇజ్రాయెల్ దాడిలో హమాస్ వైమానిక దళాధిపతి హతం

5లో


## కనువిందు చేసిన చంద్ర గ్రహణం

### దేవాలయాల మూసివేత

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఈ ఏడాది చివరి చంద్ర గ్రహణం శనివారం అర్ధరాత్రి కనువిందు చేసింది. భారత్ సహా ఆసియా దేశాల్లో పాక్షికంగా కనిపించిన ఈ చంద్ర గ్రహణం అర్ధరాత్రి 1.05 గంటలకు మొదలుకాగా ఔత్సాహికులు నల్ల కళ్లద్దాలతో వీక్షించారు. కాగా పాక్షిక చంద్ర గ్రహణం నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలన్నీ శనివారం మధ్యాహ్నం నుంచే మూతపడ్డాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు తిరుపతి, శ్రీశైలం, యాదగిరి గుట్ట సహా అన్ని ముఖ్య దేవాలయాలు ఆగమన శా స్త్రం ప్రకారం శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పూజలునిర్వహించి తలుపులు మూసివేయగా తిరిగి ఆదివారం ఉదయం సంప్రోక్షణ తరువాత తెరు చుకోనున్నాయి.

కాగా ఈ చంద్ర గ్రహణం పశ్చిమ పసిఫిక్ మహా సముద్రం, అట్లాంటిక్ సముద్రం, ఆస్ట్రేలియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా, ఆసియా దేశాల సహా భా రత్‌లోని తూర్పు, ఉత్తరాది రాష్ట్రాలలో సంపూర్ణంగా కనిపించగా భారత్‌లోని దక్షిణాది రాష్ట్రాలు, శ్రీలంకసహా మరికొన్ని దేశాల్లో పాక్షికంగా కనిపించింది. కాగా ఈ చంద్ర గ్రహణం కుమార పౌర్ణమి రోజున ఏర్పడుతున్నందున ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూరి ఆలయంతోపాటు రాహువు, కేతువులు పూజలందుకునే చిత్తూరులోని శ్రీకాళహస్తి భక్తుల సందర్శనార్థం తెరిచి వుంచారు. ఈ రెండుచోట్ల శనివారం రాత్రి నుంచి ప్రత్యేక పూజలు మొలయ్యాయి. భారత్‌లో కనువిందు చేసిన చంద్ర గ్రహణం ఔత్సాహికులతో పాటు శాస్త్రవేత్తలను అలరించింది. ఆకాశంలో శనివారం రాత్రి మరో ఖగోళ అద్భుతం ఆవిష్కృతమయ్యింది. ఈ ఏడాది చివరి చంద్ర గ్రహణం ఔత్సాహికులతో పాటు శాస్త్రవేత్తలను గంటన్నర పాటు కనువిందు చేసింది.



మధ్యప్రదేశ్‌లోని ధూల్‌కోట్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గిరిజనులతో కలిసి డాన్స్ చేస్తున్న ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

# ప్రక్రియ అపహాస్యం

>> ఉంటుందనే సందేహం ప్రజల్లో ఉందని అన్నారు. సచివాలయాల్లో జరిగే రిజిస్ట్రేషన్లకు సంబంధించిన డాక్యుమెంట్లును బ్యాంకులు పరిగణలోకి తీసుకోవటం లేదన్నారు. గ్రామ సచివాలయాల్లో జరిగే రిజిస్ట్రేషన్లకు ఎంత వరకు చట్టబద్ధత ఉంటుందో ప్రజలకు తెలియజేయాలన్నారు. కొత్త రిజిస్ట్రేషన్ విధానం పాలకులకే మేలు చేస్తుందని, ప్రజల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్‌ను తనఖాపెట్టి ప్రభుత్వమే రుణాలు పొందుతుందనే ప్రచారం ఎక్కువైందన్నారు.. ఇలా జరిగే ప్రచారాన్ని ప్రజలు కూడ నమ్ముతున్నారని అన్నారు. ఎందుకంటే జగన్ సరాకర్ ఇప్పటికే ప్రభుత్వ భూములు, కార్యాలయాలు, ప్రభుత్వ ఆధీనంలోని సంస్థల ఆస్థుల్ని తాకట్టుపెట్టి ఇష్టానుసారంగా అప్పులుచేసేసిందని అన్నారు.

**రిజిస్ట్రార్లు చేసే పనిని గ్రామ కార్యదర్శులకు అప్పగించిన ప్రభుత్వం:**

రాష్ట్రంలోని 294 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉంటే, ఏడాదికి 20లక్షల వరకు రిజిస్ట్రేషన్లు జరిగటమే గొప్ప అయ్యిందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో 22 లక్షల నుంచి 24 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయని తెలిపారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు తోడు ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలుపెట్టటంతో, మొత్తంగా 4,500 రిజిస్ట్రార్ కార్యాలయాలు తయారయ్యాయని అన్నారు. వీటన్నింటిలో ఎన్ని రిజిస్ట్రేషన్లు జరగుతున్నాయంటే ప్రభుత్వం వద్ద సమాధానం లేదన్నారు.. తమ ఆస్తులు, భూములు అత్యవసరంగా అమ్ముకోదల్చిన పరిస్థితి వచ్చినపుడు, గ్రామ సచివాలయాల్లో చేసే చట్టబద్ధం కాని రిజిస్ట్రేషన్ల వల్ల అమ్ముకునే వారికి ఎంతవరకు ఉపయోగం అని ప్రశ్నించారు.

# పేద విద్యార్థికి ధనిక విద్య

>> ఉపాధ్యాయులను ఎంపిక చేసి, వారి ద్వారా 3 నుంచి 10వ తరగతి వరకు ఆయా భాషల పాఠ్యాంశాలను తయారు చేసింది. పదో తరగతి మినహా మిగిలిన తరగతుల కంటెంట్‌ను ప్రభుత్వ పాఠశాలలకు అందించేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ ఏడాది నుంచి ఉన్నత పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్ల (ఐఎఫ్‌పి) ద్వారా డిజిటల్ బోధనను అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం.. సబ్జెక్టు పాఠాలను డిజిటల్ రూపంలోకి మార్చి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందించింది. ఇప్పటివరకు ఒకటి నుంచి 9వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం పాఠాలను ఎస్సీఈఆర్టీ రూపొందించింది. వచ్చే ఏడాది పదో తరగతి ఇంగ్లీష్ మీడియం పూర్తిస్థాయిలో అమల్లోకి రానున్న నేపథ్యంలో ఆ తరగతి పాఠాలను సైతం డిజిటల్ రూపంలో సిద్ధం చేశారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి కలిగించేందుకు డిజిటల్ పాఠాలను డైరెక్ట్ టు హోమ్ (డిటిహెచ్) విధానంలో 'ఈ-విద్య' చానళ్ల ద్వారా టీవీల్లో కూడా ప్రసారం చేస్తోంది. ఒకటి నుండి ఐదు తరగతులకు ఒక చానెల్ ద్వారాను, ఆరు నుంచి 9వ తరగతి వరకు మరో చానెల్ ద్వారాను పాఠ్యాంశాలను టెలీకాస్ట్ చేస్తున్నారు. అలాగే యూట్యూబ్‌లోని ఈ-పాఠశాల చానల్ ద్వారా ఎప్పుడు కావాలన్నా పాఠాలు వినేందుకు అవకాశం కల్పిస్తూ అన్ని పాఠాలను అప్‌లోడ్ చేశారు. ఆన్‌లైన్‌లో కూడా విద్యార్థులు పాఠాలు చదువుకునేందుకు ఉపాధ్యాయులు చెప్పినవి వినేందుకు అనువుగా ఈ-పాఠశాల మొబైల్ యాప్‌ను సైతం అందుబాటులోకి తెచ్చారు. ఐఎఫ్‌పి, ట్యాబ్, డిటిహెచ్, యూట్యూబ్, మొబైల్ యాప్.. అన్ని మాధ్యమాల్లోను ఒకే తరహా కంటెంట్, బోధన ఉండేలా వీడియోలను ఉంచారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన సబ్జెక్టులోని పాఠాల కంటెంట్‌ను ఇప్పటికే బైజూజ్ రూపొందించి విద్యాశాఖకు అందించింది. వీటిని విద్యార్థులకు ఐఎఫ్‌పిల్లో బోధించడంతో పాటు ట్యాబ్స్‌లోను అప్‌లోడ్ చేశారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు లాంగ్వేజెస్ కొన్ని సబ్జెక్టుల వీడియో పాఠాలను ఎస్సీఈఆర్టీ రూపొందించింది. ఇందులో ప్రధానంగా మూడో తరగతి విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్ మాథ్స్ - ఈవిఎస్, నాలుగు అయిదు తరగతులకు తెలుగు, ఇంగ్లీష్ ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు తెలుగు ఇంగ్లీష్ హిందీ సబ్జెక్టుల్లో వీడియో పాఠాల కంటెంట్‌నుపాఠశాల విద్యాశాఖ అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఆయా సందర్భాల్లో నాడు, నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్ళలో అదే సమయానికి ట్యాబులు పంపిణీతో పాటు, ఐఎఫ్‌బీ ప్యానెల్స్ ఏర్పాటు కావాలని సిఎం జగన్ ఆదేశించారు. నాడు, నేడు కింద నిర్దేశించిన ప్రతి పని ఈ డిసెంబరు మాసాంతానికి పూర్తి చేయాలన్న సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా విద్యాశాఖ చర్యలు చేపట్టింది.

పలు పర్యాయాలు సిఎం జగన్ విద్యార్థులపై అంతర్జాతీయ స్థాయిలో దృష్టి ఉందన్నారు. అందుకు తగిన రీతిలో రాష్ట్రంలో విద్యాబోధన అమలు చేయాల్సివుంద న్నారు. మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇటీవల అమెరికాలో వ్యక్త పరిచిన ప్రతిభ ప్రపంచాన్ని ఆశ్చర్యచికితులను చేసింది. మనం ఈ సందర్భంలో పాఠశాలల స్థాయి నుంచే ప్రపంచస్థాయిలో విద్యను అందిస్తున్నామన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. అంతర్జాతీయ పరీక్షా విధానం లోనే అనుహ్యంగా మార్పులు ఉంటాయన్నారు. అంతర్జాతీయ స్థాయి పరీక్షా విధానాలను మనం మన విద్యావ్యవస్థలో తీసుకుని రావాలన్నారు. ఇప్పుడు ప్రపంచ విద్యారంగంలో పోటీని సృష్టించే దిశలో మన విద్యావిధానంలో మార్పు రావాల న్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కారణంగా ఈ విద్యాసంవత్సరం సుమారు 6వేల ప్రభుత్వ పాఠశాలలు డిజిటలైజేషన్ పరిధిలోకి రానున్నాయి.



శనివారం చంద్రగ్రహణం సందర్భంగా వారణాసిలో అర్చకులు 'గంగాహారతి' ఇస్తున్న దృశ్యం

# గరీబీ హటావో ప్రభుత్వ లక్ష్యం

>> అని అన్నారు. కేబినెట్‌లో 25 మంది మంత్రులు ఉండగా వారిలో 15 మంది బిసిలకే స్థానం కల్పించారన్నారు. అటువంటి వ్యక్తి మరలా 20 సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు .అదే విధంగా బాపట్లను అభివృద్ధి చేసిన కోన రఘుపతిని వచ్చేఎన్నికల్లో అత్యదిక మెజార్టితో గెలిపించాలన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీ 175 స్థానాల్లో విజయం సాధిస్తుందన్నారు. రాజ్యసభ సభ్యులు, జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎస్సీ, ఎస్టీ బిసిలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజిక పరంగా సమన్యాయం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో సామాజిక సాధికారత యాత్రను ప్రారంభించారన్నారు. గరీభీహఠావో అనే నినాధం పేరుతో జగన్ పాలనసాగిస్తున్నారన్నారు. పేద వారి జీవితాల్లో వెలుగులు నింపాలని అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారన్నారు. లబ్ధి పొందిన ప్రతిలబ్ధిదారుడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎంపి నందిగామ సురేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకే కాకుండా అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించి అనేక సంక్షేమ పదకాలను పేదవారికి అందిస్తున్ననాయకుడు జగన్ అని అన్నారు. అమలు అవుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే రానున్న ఎన్నికల్లో జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు.

# అసలైన సాధికారత

>> వీరా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై బిసి సాధికారత, కులగణన తరువాత వారికి లబించే మరింత మెరుగైన సంక్షేమ అంశాలు వివరిస్తారన్నారు. నవంబర్ 9, 10, 11 తేదీల్లో శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నాలలో ఓబిసి సమావేశాలను నిర్వహిస్తామని, ఉత్తరాంధ్ర జిల్లాలో బిసి జనాభా ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఈ సమావేశాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ నెల 30న విజయవాడ ఆంధ్రరత్నభవన్‌లో నూతన కార్యవర్గం భేటీ అవుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ఏఐసిసి ఏపి అధ్యక్షులు క్రిష్టోఫర్ తిలక్, మయప్పన్‌లు హాజరవుతారని, ప్రజల తరపున పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి మీడియా కూడా సహకరించాలని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విజ్ఞప్తి చేశారు.

# ఆందోళనకరం

>> సంవత్సరన్నర కాలంలో సుమారు రూ.1.25లక్షల కోట్లు అప్పుచేశారని, అంటే నాలుగున్నర సంవత్సరాల్లో 4.5 లక్షల కోట్లు అప్పుతో ఈ ప్రభుత్వం నడుస్తోందన్నారు.. ఇంతేకాకుండా 97 పబ్లిక్ సెక్టార్ సంస్థలకుగాను కేవలం కేవలం 30 సంస్థలు మాత్రమే ఆడిట్‌కు లెక్కలు సమర్పించాయని కాగ్ ఆక్షేపించిందన్నారు. లక్ష కోట్ల రూపాయల అప్పును ప్రతి ఏటా చేస్తూ వచ్చే సంవత్సరం నుంచి (2024-25) సంవత్సరానికి రూ.50వేల కోట్లకు మించిన చెల్లింపుల భారాన్ని ప్రజల మీద పెట్టారని కాగ్ చెబుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరాలను తెలియజేయాలని కనీసం కాగ్ లెక్కలను నిర్ధారించాలని తాను ఆర్థికశాఖ కార్యదర్శికి కోరానని తెలిపారు.

ఆయన నిర్లిప్తత నా అనుమానాలను మరింత బలపరుస్తోందన్నారు.

1. 30.9.2023 నాటికి రాష్ట్ర అప్పుల వాస్తవ పరిస్థితిని ప్రజల ముందు ఉంచాలి.
2. ఉద్యోగస్తులకు, కాంట్రాక్టర్లకు, విద్యుత్ సంస్థలకు మరియు మిగిలినవారికి పెండింగ్ ఉన్న బకాయిలను ప్రజల ముందు ఉంచండి.
3. ఎస్సీ, ఎస్టీ, బిసి సబ్‌ప్లాన్స్‌లో కేటాయించి మొత్తాన్ని ఆ వర్గాలకు మాత్రమే సంబంధించి పథకాల్లో ఎంత ఖర్చుచేశారో ఈ నాలుగుసంవత్సరాల గణాంకాలను ప్రజలు ముందు ఉంచండి. మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రాన్ని ప్రచురించి గత ప్రభుత్వం కంటే ఎంతో మిన్నగా పరిపాలన కొనసాగిస్తున్నామని మీరు చెప్పిన మాటలు నాకు ఇంకా గుర్తున్నాయని పేర్కొన్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:28/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 573546
2nd Prize Rs.7000/- 31513
3rd Prize Rs.3500/-
04452 22289 56426 59757 61518
69376 72587 74998 75043 83576
4th Prize Rs.200/-
1703 2357 2390 3744 4505 5173 6450
7706 9364 9714
5th Prize Rs.100/-
0117 3843 4209 4859 5386 5832 6326
7304 8566 9476
6th Prize Rs.50/-
0188 1341 2280 4749 6471 7457 9395
0467 1425 2312 4779 6571 7569 9505
0478 1593 2539 4996 6718 7635 9599
0645 1665 2677 5049 6823 7661 9679
0697 1706 3003 5177 7035 7684 9785
0747 1716 3023 5248 7037 7745 9826
0793 1723 3044 5573 7047 7856 9832
0818 1758 3160 5641 7106 7962 9844
0876 2045 3235 5699 7114 8277 9859
0891 2090 3514 5822 7134 8406 9867
0925 2091 3575 5917 7183 8561
1122 2144 3994 5950 7254 8673
1137 2184 4254 6057 7301 8860
1168 2185 4596 6398 7316 8876
1202 2267 4693 6442 7414 9195

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 786279
2nd Prize Rs.7000/- 35418
3rd Prize Rs.3500/-
16629 23003 31619 59340 60902
61731 72212 75192 94519 96968
4th Prize Rs.200/-
1356 1642 1753 2361 3782 4789 5036
5269 7260 9052
5th Prize Rs.100/-
0795 1058 2358 4178 5158 6526 8315
8842 9068 9446
6th Prize Rs.50/-
0002 1552 2591 4041 4931 7297 9061
0327 1667 2732 4146 5509 7367 9146
0343 1813 2931 4147 5590 7389 9339
0514 1829 3000 4270 5659 7426 9565
0520 1909 3126 4288 5736 7477 9622
0642 1967 3203 4309 5847 7715 9751
0856 1968 3256 4337 5963 8078 9755
0997 2054 3287 4395 6177 8101 9804
1011 2122 3423 4513 6337 8335 9897
1048 2223 3531 4549 6441 8529 9934
1203 2229 3596 4577 6575 8547
1235 2365 3809 4629 6617 8707
1286 2379 3997 4645 6682 8724
1360 2409 3999 4680 6701 8873
1409 2417 4017 4829 6970 8964

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:28/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 539892
2nd Prize Rs.7000/- 99278
3rd Prize Rs.3500/-
05995 12692 14845 19305 23260
43765 50135 50936 70041 75208
4th Prize Rs.200/-
0138 1161 3247 4525 4526 5221 6594
7757 9093 9715
5th Prize Rs.100/-
1532 1777 1967 2737 3582 4667 4789
6255 6517 9833
6th Prize Rs.50/-
0012 1265 2382 4130 6310 7664 8789
0120 1308 2414 4354 6312 7789 8976
0346 1362 2459 4651 6457 7864 9098
0422 1407 2549 5173 6519 7911 9193
0459 1549 2664 5190 6662 7951 9308
0486 1556 2749 5275 6732 8151 9367
0516 1574 2750 5500 6836 8184 9435
0701 1621 2995 5522 6960 8260 9670
0755 1901 3268 6027 7037 8264 9841
0852 1931 3327 6126 7061 8403 9957
0962 1952 3411 6137 7205 8434
0969 1972 3604 6171 7210 8436
1063 2084 3834 6198 7367 8558
1081 2108 3842 6231 7378 8646
1221 2206 3934 6275 7394 8731

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 726263
2nd Prize Rs.7000/- 94005
3rd Prize Rs.3500/-
06869 11038 18713 33360 35998
37145 46140 53934 81751 88799
4th Prize Rs.200/-
1212 2867 3840 4351 5340 5423 5576
8400 9484 9645
5th Prize Rs.100/-
2580 2984 3598 3618 4616 5398 5833
6559 7916 9667
6th Prize Rs.50/-
0013 1332 2693 4094 5713 7099 8315
0270 1546 3008 4164 5730 7155 8421
0284 1556 3010 4234 5770 7181 8697
0302 1589 3267 4431 5859 7229 8709
0309 1665 3424 4497 5907 7254 9071
0537 1979 3464 4652 6029 7291 9620
0618 2179 3559 4708 6222 7317 9627
0745 2215 3564 4739 6353 7328 9692
0847 2334 3608 4815 6443 7403 9823
0856 2422 3617 5107 6456 7801 9984
0931 2448 3645 5117 6810 7824
1096 2498 3682 5373 6814 8027
1186 2520 3690 5416 6845 8074
1256 2611 3913 5537 6851 8191
1263 2659 4089 5569 6917 8282

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:28/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 425500
2nd Prize Rs.7000/- 35397
3rd Prize Rs.3500/-
20293 24046 42042 59321 71339
72182 93591 94203 94830 99079
4th Prize Rs.200/-
1476 2337 2500 3393 5078 7766 7774
8477 8603 9171
5th Prize Rs.100/-
2755 3231 3326 3598 6095 6161 6576
8883 8985 9722
6th Prize Rs.50/-
0051 1199 2442 4542 6003 7699 9115
0128 1257 2572 4634 6011 7709 9254
0208 1302 2797 4766 6030 7784 9258
0400 1424 3112 4770 6607 7808 9559
0715 1574 3183 4807 6647 7960 9614
0822 1677 3190 4832 6719 8055 9794
0837 1689 3401 4848 6779 8090 9833
0869 1725 3409 4937 6793 8401 9843
0966 1860 3433 5462 6896 8647 9981
0992 1892 3475 5490 7190 8657 9992
1000 1894 3579 5540 7354 8658
1012 2044 3587 5560 7394 8822
1034 2197 3679 5563 7438 8882
1120 2223 3781 5639 7519 8983
1125 2254 4146 5702 7620 9013

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 859181
2nd Prize Rs.7000/- 24337
3rd Prize Rs.3500/-
04394 12126 16433 29912 42640
67467 67741 73169 76440 97385
4th Prize Rs.200/-
3749 3991 4506 4987 5410 6649 7022
7074 9443 9733
5th Prize Rs.100/-
0455 2290 2665 2825 2911 3938 4228
4734 7284 8525
6th Prize Rs.50/-
0002 1451 2722 4320 5564 7047 8595
0191 1533 2864 4366 5827 7058 8651
0279 1746 3006 4378 5834 7064 8750
0465 1781 3185 4577 5887 7085 8872
0491 1912 3260 4633 5930 7140 9154
0577 2067 3425 4655 6036 7358 9427
0648 2079 3545 4894 6039 7434 9719
0788 2204 3686 4970 6201 7686 9791
0994 2228 3744 4989 6236 7694 9806
1030 2393 3950 5027 6349 7816 9926
1053 2471 3970 5048 6491 7857
1086 2491 4170 5064 6637 7892
1174 2498 4294 5121 6698 8094
1411 2574 4316 5356 6926 8305
1420 2610 4318 5470 7036 8415

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:28/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 454790
2nd Prize Rs.7000/- 95962
3rd Prize Rs.3500/-
06213 36210 45579 52293 54726
55198 71622 74992 80714 87282
4th Prize Rs.200/-
0526 0702 3142 3852 4614 5870 6544
7921 8151 9828
5th Prize Rs.100/-
0645 2458 3764 4908 7755 8466 9183
9272 9574 9755
6th Prize Rs.50/-
0198 1223 2522 3889 5006 7414 9058
0288 1371 2644 3922 5029 7445 9082
0348 1697 2713 3998 5041 7826 9350
0429 1823 2992 4092 5444 7871 9391
0447 1852 3041 4459 5702 7992 9481
0593 1881 3263 4468 5946 8029 9803
0606 1894 3269 4585 6129 8084 9931
0627 1951 3357 4650 6246 8177 9943
0677 2039 3407 4653 6345 8204 9988
1089 2067 3445 4688 6407 8212 9996
1102 2266 3488 4719 6676 8241
1120 2304 3513 4733 6832 8707
1163 2331 3635 4788 6926 8880
1195 2386 3771 4792 7194 9011
1206 2484 3828 4841 7406 9037

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 494946
2nd Prize Rs.7000/- 32818
3rd Prize Rs.3500/-
01887 03690 05474 18436 43351
44487 64587 73590 78556 85881
4th Prize Rs.200/-
0381 0855 2103 2803 5410 6039 7211
8282 8883 9556
5th Prize Rs.100/-
0191 1226 1799 6072 7601 8309 8319
8459 9291 9796
6th Prize Rs.50/-
0050 1463 3064 4818 6041 7843 9323
0082 1513 3093 4934 6203 7899 9473
0198 1797 3175 4977 6513 7917 9504
0229 1847 3255 5235 6556 8092 9583
0412 1935 3391 5333 6620 8103 9656
0613 1975 3480 5388 6709 8191 9734
0669 2033 4096 5390 6786 8226 9825
0849 2040 4128 5431 6874 8267 9852
0938 2163 4262 5432 6986 8268 9909
0957 2196 4346 5448 7005 8635 9954
1017 2480 4395 5521 7071 8681
1027 2528 4468 5544 7165 8718
1222 2780 4506 5623 7179 8815
1250 2789 4520 5751 7245 8953
1300 3057 4625 5797 7390 9219

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:28/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 827185
2nd Prize Rs.7000/- 76220
3rd Prize Rs.3500/-
13163 25564 32169 39851 43583
56981 72751 81374 83868 97659
4th Prize Rs.200/-
2257 2822 4376 4599 4740 4837 5247
6891 7473 8514
5th Prize Rs.100/-
1312 2391 2392 3291 6003 6526 6769
7641 8045 9252
6th Prize Rs.50/-
0096 1816 2744 3907 6110 7353 8716
0310 1853 2818 4469 6199 7406 8851
0353 1914 3015 4502 6345 7411 9027
0374 1956 3053 4535 6467 7501 9112
0612 1992 3251 5039 6610 7547 9382
0632 2053 3361 5113 6712 7606 9570
0716 2054 3389 5200 6728 7720 9631
0774 2165 3598 5209 6815 7766 9679
0962 2208 3606 5277 6842 7891 9881
1048 2298 3708 5323 6917 7904 9992
1075 2322 3752 5356 6980 7955
1126 2587 3758 5819 7062 8239
1395 2608 3770 5893 7130 8280
1414 2618 3875 5931 7140 8436
1460 2699 3889 6099 7298 8592

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 156800
2nd Prize Rs.7000/- 36661
3rd Prize Rs.3500/-
02121 09870 11975 20344 36901
45229 72398 87405 93169 93575
4th Prize Rs.200/-
0659 1081 1756 2187 4573 6078 6091
6416 9182 9303
5th Prize Rs.100/-
0696 0711 1326 1458 1512 3014 3945
5846 7210 9976
6th Prize Rs.50/-
0343 2097 3610 5236 6893 8311 9414
0485 2105 3822 5409 7011 8365 9546
0598 2154 3893 5412 7164 8565 9612
0864 2155 3966 5468 7208 8570 9684
0898 2265 4206 5486 7269 8632 9701
0972 2387 4239 5513 7347 8802 9814
1132 2635 4355 5669 7375 9015 9826
1138 2708 4492 5713 7452 9036 9962
1180 2759 4701 5898 7767 9079 9968
1314 2813 4761 5929 7815 9128 9974
1504 2836 4763 6391 7849 9214
1535 2874 4853 6414 7860 9299
1747 2892 4912 6592 7998 9318
1785 2978 5027 6723 8109 9379
1937 3464 5113 6812 8267 9380

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:28/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 262839
2nd Prize Rs.7000/- 95997
3rd Prize Rs.3500/-
16129 16514 27826 38230 49946
51756 73988 84302 84649 95153
4th Prize Rs.200/-
0034 1619 3143 3437 3875 5774 5915
6183 9467 9793
5th Prize Rs.100/-
1086 5490 6613 8033 8040 8228 8547
8596 9607 9861
6th Prize Rs.50/-
0022 0855 2324 3619 5144 6851 7981
0024 0918 2551 3642 5194 6857 8185
0060 0957 2574 3708 5439 6887 8218
0073 1045 2616 4080 5498 6967 8466
0167 1222 2728 4108 5540 7187 8648
0208 1341 2793 4118 5562 7461 8888
0214 1346 2917 4128 5592 7462 9089
0275 1501 3100 4281 5701 7481 9227
0456 1913 3163 4292 5890 7544 9393
0462 1920 3216 4324 5984 7623 9522
0468 1962 3232 4516 6016 7696
0510 1964 3308 4523 6297 7701
0621 1979 3315 4667 6388 7723
0683 2123 3417 4847 6725 7833
0771 2183 3581 5043 6759 7979

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 494440
2nd Prize Rs.7000/- 59136
3rd Prize Rs.3500/-
15588 15776 26540 37115 37941
48749 59573 61388 72614 83252
4th Prize Rs.200/-
0314 1817 1891 1973 3317 4548 4865
5689 7229 9950
5th Prize Rs.100/-
0586 1489 1610 2608 2887 3532 4705
6665 7147 7441
6th Prize Rs.50/-
0134 1381 3309 4883 6825 8153 9111
0151 1472 3380 5282 6864 8167 9400
0247 1608 3523 5316 6883 8285 9513
0251 1633 3697 5351 7156 8324 9526
0316 1755 3761 5452 7199 8368 9625
0322 1813 3939 5470 7207 8370 9631
0596 1832 4005 5527 7311 8465 9744
0645 2142 4008 5730 7528 8490 9814
0723 2342 4102 6136 7545 8563 9915
0812 2413 4272 6166 7602 8669 9925
0992 2438 4441 6239 7640 8720
1023 2449 4469 6479 7895 8801
1197 2853 4660 6735 7901 8816
1270 3022 4665 6771 8055 8861
1303 3306 4868 6813 8144 8927

# అసెంబ్లీ ఎన్నికలు

>> మంది ఉన్నారు. పురుష ఓటర్లు 1,98,31,791మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు 68,158 మంది ఉన్నారు. ముసాయిదా జాబితాలోని అభ్యంతరాల స్వీకరణకు ఆఖరి తేది డిసెంబరు 9గా నిర్ణయించారు. 2024 జనవరి 5న ఓటర్ల తుది జాబితాను విడుదల చేస్తారు. 2023 జనవరి 5వ తేది తరువాత ఓటర్లుగా నమోదైన వారి సంఖ్య 15,84,789 మంది, వారిలో 18-19 సంవత్సరాల నడుమ కొత్త ఓటర్ల సంఖ్య 2,88,155 మంది. ముసాయిదా జాబితా ప్రకటించే నాటికి తొలిగించిన ఓట్లు 13,48,203గా ఉన్నాయి. ఇందులో మృతి చెందిన ఓటర్ల సంఖ్య 7,10,000, ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఓటర్లు 5,78,625, పునారావృతమైన ఓటర్ల సంఖ్య 81,185, రాష్ట్రంలో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 46,165. అనంతపురం జిల్లాలో అత్యధికంగా 19,79,775 మంది ఓటర్లు, అత్యల్పంగా అల్లూరి జిల్లాలో 7,40,857 మంది ఓటర్లు ఉన్నారు. 2022 జనవరి 6 నుంచి 2023 ఆగస్టు 30 వరకు అన్ని స్థాయిల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టినట్లు ఇసి వెల్లడిం చింది. 21,18,940 ఓట్ల తొలిగింపు ప్రక్రియను పునః సమీక్షించారు. ఆగస్టులో చేపట్టిన ఇంటింటి సర్వేలో జీరో డోర్ నెంబర్లుతో 2,51,767 ఓట్లు గుర్తించినట్లు ఇసి స్పష్టం చేసింది. 1,57,939 ఇళ్లలో 10 మంది కంటే ఎక్కు ఓటర్లు నమోదైనట్లు గుర్తించారు. ప్రత్యేక డ్రైవ్‌చూట్టి జీరో డోర్ నెంబర్లులో నమోదైన ఓటర్లును 66,740కి కుదించామని ఇసి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. 10మంది ఓటర్లు కంటే ఎక్కువ ఉన్న ఇళ్లను కుడా తనిఖీ చేసి, దానిని 71,581కి తగ్గించినట్లు వెల్లడి చేసారు. 2023 సెప్టెంబరు 18వ తేది నుంచి ఓటర్లు జాబితా ప్రక్రియను ఫ్రీజింగ్ పెట్టడం వల్ల తనిఖీ ప్రక్రియ ముందుకు సాగలేదన్నారు. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు సరిదిద్దుకునేందుకు డిసెంబరు 9 వరకు అవకాశం ఉందన్నారు. ప్రతి శాసనసభా నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్‌బూత్ వద్ద ఇందుకు రెండు సార్లు ప్రత్యేక కార్యక్రమం ఉంటుందన్నారు.

నవంబరు 4,5 డిసెంబరు 2,3 తేదిల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అక్కడకు వెళ్లి అభ్యంతరాలు, సవరణలకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

# తప్పు లేకుండా 50 రోజులు శిక్షా?

>> అని ప్రశ్నించారు.

**'దమ్ముంటే ఆధారాలు బయటపెట్టండి'**

ఈ ప్రభుత్వానికి ఛాలెంజ్ చేస్తున్నాం, దమ్ముంటే ఆధారాలు బయట పెట్టండి. అన్నింటికీ సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. 50 రోజులుగా మీరు పీకింది ఏమిటి స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగ్ రోడ్డులో ఒక కొత్త ఆధారమైనా బయటపెట్టరా స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ అజయ్ రెడ్డి అన్ని సెంటర్లు నడుస్తున్నాయని చెప్పారు. మొదటి నుంచి మేం చంద్రబాబు ఏ తప్పు చేయలేదనే చెబుతున్నాం. మా అకౌంట్లు కూడా ప్రజల మధ్య పెట్టాం. వ్యవస్థలను మేనేజ్ చేసి 15 ఏళ్లు సిఎంగా, 15 ఏళ్లు ప్రతిపక్షనేతగా పనిచేసిన వ్యక్తిని జైలులో బంధించడం అన్యాయమన్నారు. మా తల్లి నిజం గెలవాలని ప్రజల్లోకి వెళితే మా తల్లిని కూడా జైలుకు పంపుతామని అనడం వ్యక్తిగత కక్ష సాధింపు కాకపోతే మరేమిటి మాకుగానీ, కుటుంబ సభ్యులకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఎలాంటి పాత్ర లేదు. చంద్రబాబు ఎలాంటి అవినీతి చేయలేదు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో 2.13 లక్షల మందికి శిక్షణ ఇచ్చింది నిజం, 85వేల మందికి ఉద్యోగాలు ఫైబర్‌గ్రిడ్‌లో 10లక్షల కనెక్షన్లు ఇచ్చింది నిజం, ఏటా వందకోట్ల టర్నోవర్ చేసే ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టు ఏర్పాటు నిజం. నాలుగేళ్లలో ఒక్కసారి ఐటిరిటర్న్స్ స్క్రూటినీ జరగలేదు, మేం నిజాయితీగా ఉన్నామని లోకేష్ ముక్త కంఠంతో చెప్పారు.

**'న్యాయ పోరాటం కొనసాగిస్తాం'**

వ్యవస్థలను మేనేజ్ చేసి మా నాయకుడ్ని బంధిస్తే ఊరుకోం, న్యాయ పోరాటం చేస్తాం. 17ఎపై జడ్జిమెంట్ రిజర్వ్ అయ్యింది. రాబోయే రెండు వారాల్లో 17 ఏపై జడ్జిమెంట్ వస్తుంది. అందు కోసం వేచి చూస్తున్నాం. వ్యవస్థలను మేనేజ్ చేశారు కనుకే చంద్రబాబు జైలులో ఉన్నారు. నేను సూటిగా అడుగుతున్నా. మేనేజ్ చేయకపోతే పదేళ్లుగా లక్ష కోట్ల అవినీతి చేసిన జగన్ పదేళ్లుగా బెయిల్‌పై ఎలా బయట ఉన్నారు. బాబాయి హత్య కేసులో అవినాష్ ఎలా బయట తిరుగుతున్నారు. సిబిఐ అరెస్టు చేయడానికి వస్తే ఎందుకు అడ్డుకున్నారు. తప్పులుచేసిన, అవినీతిని చేసిన వ్యక్తి రోడ్లపై హాయిగా తిరుగుతాడు. బాబాయిని గొడ్డలితో చంపినవ్యక్తి రోడ్లపై తిరుగుతాడు. మైనింగ్ దోచేసిన పాపాల పెద్దిరెడ్డి బయట ధైర్యంగా తిరుగుతారు. ఇదంతా వ్యవస్థలను మేనేజ్ చేయడం గాక మరేమిటని ప్రశ్నించారు.

**'కంటి డాక్టర్ రిపోర్టు ఎలా మారిపోయింది'**

బాబు గారికి నెలలోగా ఆపరేషన్ చేయాలని ఒక రిపోర్టులో ఉంది. అదే అప్తాల్మాజిస్ట్ తొందరేం లేదని మరో రిపోర్టులో ఉంది. 24 గంటల్లో అప్తాల్మాలజిస్ట్ ఎలా మనసు మార్చుకున్నారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారనడానికి ఇంకా ఎన్ని ఆధారాలుకావాలి. ఈప్రభుత్వంపై నమ్మకంకోల్పోయాం. పరీక్షల పేరుతో ఏం చేస్తుందోనన్న భయం మాలో ఉంది. దక్షిణ భారతదేశంలో ఎన్ఎస్‌జి రక్షణలో ఉన్న ఒకేఒకవ్యక్తి చంద్రబాబు, ప్రతిపక్షంలో ఉన్నా ఆయనకు కేంద్రం రక్షణ కల్పించింది. చంద్రబాబును చంపుతామని మావోయిస్టులు లేఖ రాశారు. జైలులో డ్రోన్లు ఎగురుతున్నాయి, గంజాయి సరఫరా జరుగుతోంది, ఇంత జరుగుతుంటే భద్రతపై సందేహం ఉండదా డిఐజి, డిజి, హోంమంత్రిని సూటిగా ప్రశ్నిస్తున్నా, బాబు విజువల్స్ ఎలా బయటకు వచ్చాయి. దానికి సమాధానం చెప్పమనండి. సీల్డ్ కవర్ ప్రజల్లో పెట్టమనండి అని లోకేష్ సవాల్ విసిరారు.

**'అంతా ప్యాలెస్ బ్రోకర్ సజ్జల నేతృత్వంలోనే'**

ప్యాలెస్ బ్రోకర్ నాయకత్వంలోనే అంతా జరుగుతోంది. ఆయన డిజి, డిఐజిలకు ఎలా సమీక్ష చేస్తారు. అందుకే మేం కాల్ డేటా అడుగుతున్నాం. తప్పు చేయకపోతే కాల్ డేటా ఇవ్వడానికి ఎందుకు భయం. ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారో తెలిసిపోతుందని భయమా చంద్రబాబు 6 కిలోలు బరువు తగ్గిన మాట వాస్తవం. 72 ఉండేవారు. 66 కిలోలకు తగ్గారు. ఆయన రెగ్యులర్‌గా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటారు. ఆయనకు గుండె సంబంధిత సమస్య ఉన్నమాట వాస్తవం. చంద్రబాబు నాయుడు నంద్యాలలో ప్రజల మధ్య భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఉంటే ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసింది. జైలు అధికారులకు స్వేచ్ఛ ఉన్నట్లుగా కన్పించడం లేదు. మేం ములాఖత్‌కు వెళ్లాక అధికారికి పదిసార్లు ఫోన్లు వచ్చాయి. ఈ ప్రభుత్వ పర్యవేక్షణలో మేం వైద్య పరీక్షలకు సిద్ధంగా లేము. మాకు నమ్మకం లేదు. సొంత బాబాయిని చంపినోడు, చెల్లిని మెడబట్టి బయటకు గెంటేసిన వాడు మా ముఖ్యమంత్రి, ఆయనను ఎలా నమ్ముతామని లోకేష్ అన్నారు.

## వారం - వర్జ్యం

**తేది : 29-10-2023, ఆదివారం**
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
బ.పాడ్యమి రా.11.53, అశ్విని ఉ.8.02,
వ.మ.3.01-4.32,
దు.సా.4.05-4.51
శుభసమయం ఉ.6.00-7.00, స్వాతి కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** బంధుమిత్రులపై మీ అభిప్రాయం మార్చుకోవడం మంచిది. దైవదర్శనం చేసుకుంటారు.

**వృషభం :** చేపట్టిన పనులలో విజయం కలుగుతుంది. నూతన వ్యాపారం ప్రారంభిస్తారు.

**మిథునం :** ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలి. ఉద్యోగ ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు.

**కర్కాటకం :** ఆదాయనికి మించిన ఖర్చులు ఉంటాయి. చేపట్టిన పనులలో అవరోధాలు పోతాయి.

**సింహం :** ఉద్యోగంలో అధికారుల సహాయంతో వివాదాలు పరిష్కరించుకుంటారు.

**కన్య :** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. రాని బాకీలు వసూలవుతాయి.

**తుల :** వృత్తి, వ్యాపారాలు అంతంతమాత్రంగా వుంటాయి. నిరాశ, నిస్పృహ ఉంటుంది.

**వృశ్చికం :** గతంలో వ్యాపారపరంగా తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు ఉపయోగపడతాయి.

**ధనుస్సు :** చేపట్టిన పనులలో అవాంతరాలు కలుగుతాయి. దైవచింతన కలిగి ఉంటారు.

**మకరం :** వృత్తి వ్యాపారాలు లాభాల బాటలో ఉంటాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కుంభం :** ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది. మానసిక ప్రశాంతతను కలిగి ఉంటారు.

**మీనం :** చేపట్టిన పనులలో కష్టానికి తగిన ప్రతిఫలం కనిపించదు. వస్తు లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో๋, హైదరాబాద్



## ఆర్టీసీ డ్రైవర్‌పై హత్యాయత్నం చేసిన జగన్ ఫ్యాన్స్

### -లోకేష్ ఆరోపణ

**అమరావతి, అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ అధినేత తన అవినీతి దందాలకు అడ్డొస్తున్నారని సొంత బాబాయ్‌ని వేసేస్తే, ఆయన సైకో ఫ్యాన్స్ హారన్ కొట్టారని ఆర్టీసీ డ్రైవర్‌పై హత్యాయత్నం చేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు.. కావలిలో రోడ్డుకి అడ్డంగా ఉన్న బైక్ తీయాలని ఆర్టీసీ బస్సు డ్రైవర్ బిఆర్‌సింగ్ హారన్ కొట్టటమే నేరమైందన్నారు.. నడిరోడ్డుపై పట్టపగలు వైఎస్సార్సీ నేతలు గూండాల కంటే ఘోరంగా దాడిచేశారని పేర్కొన్నారు.. ఆంధ్రప్రదేశ్ సైకో జగన్ ఫ్యాక్షన్ ప్రదేశ్‌గా మారిపోయిందన్నారు.

## కపిలేశ్వరునికి శాస్త్రోక్తంగా అన్నాభిషేకం

**తిరుమల,అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని ప్రసిద్ద శైవాలయం తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం అన్నాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ఏకాంతంగా స్వామివారికి శుద్ధోధక అభిషేకం, ఏకాంతంగా అన్నాభిషేకం, దీపారాధన చేపట్టారు. మధ్యాహ్నం భక్తులకు అన్నలింగ దర్శనం కల్పించారు. భక్తులకు పంపిణీ చేశారు. సాయంత్రం సుగంధద్రవ్య అభిషేకం ఏకాంతంగా జరిపించారు. పాక్షిక చంద్రగ్రహణం కారణంగా సాయంత్రం 6.45గంటలకు ఆలయ తలుపులు మూసివేసి ఆదివారం ఉదయం 4గంటలకు ఆలయ తలుపులు తెరిచారు. ఆలయ శుద్ధి అనంతరం భక్తులకు కపిలేశ్వరుని దర్శనం కల్పించారు.

## శ్రీవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి

### తిరుమలేశుని సేవలో హైకోర్టు సిజెఐ జస్టిస్ ఠాకూర్



**తిరుమల,అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని వేడుకున్నట్లు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాకూర్ తెలిపారు. వేంకటేశ్వరస్వామి దర్శనంతో మంచిజరుగుతుందని ఆకాంక్షించారు. కుటుంబసమేతంగా శనివారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఠాకూర్‌కు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభం మొక్కారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి డ్రైఫ్లవర్ చిత్రపటం అందించారు. అలాగే తిరుచానూరుకు చేరుకుని కుటుంబ సమేతంగా పద్మావతిఅమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద జెఇఒ వీరబ్రహ్మం స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులందుకున్న హైకోర్టు జడ్జి జస్టిస్ శ్యామ్‌సుందర్



**తిరుమల, అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌సుందర్ కుటుంబంతో కలసి శనివారం ఉదయం తిరుమలేశుని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభం మొక్కారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### చంద్రగ్రహణం ఎఫెక్ట్!

# తిరుమల ఆలయం మూసివేత

### తెల్లవారుజామున 4గంటలకు తెరచుకున్న ఆలయం



**తిరుమల,అక్టోబరు 28ప్రభాత వార్త ప్రతినిధి:** పాక్షిక చంద్రగ్రహణంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయ తలుపులు శనివారం రాత్రి 7.05 గంటలకు మూత బడ్డాయి. గ్రహణసమాయానికి ఆరుగంటలు ముందు ఆలయ తలుపులు మూసివేసి దర్శనాలు నిలుపుదల చేయడం ఆనవాయితీ. ఇదే విధానంలో శనివారం రాత్రి 7.05గంటలకు ఆలయ తలుపులు టిటిడి అధికారులు, అర్చకులు మూసివేశారు. శనివారం అర్ధరాత్రి 1.05గంటలకు గ్రహణం ప్రారంభమవుతుంది. తెల్లవారూజామున 2.23గంటలకు విడుపుసమయం కావడంతో 1.19గంట సమయం భారత్‌లో ఈ చంద్రగ్రహణం కనిపించింది. గ్రహణం వీడిన తరువాత ఆదివారం తెల్లవారుజామున 3గంటలకు యధావిధిగా ఆలయ తలుపులు తెరిచిన అర్చకులు, పరిచారకులు ఆలయాన్ని శుద్ధిచేసి ఏకాంతంగా సుప్రభాతం, తోమాల,అర్చన నిర్వహించారు. ఉదయం 5గంటలనుండి భక్తులను తిరిగి స్వామివారి దర్శనానికి అనుమతించారు.

ఇదిలా ఉండగా పాక్షికచంద్రగ్రహణంతో తిరుమలలో మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనాన్ని మూసివేశారు. అన్నప్రసాదాలు తయారీని నిలుపుదలచేశారు. భక్తులను వైకుంఠం 1,2, క్యూకాంప్లెక్స్‌లలో ఖాళీచేయించారు. సాయంత్రం నుండి అన్ని దర్శనాలు రద్దయ్యాయి. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం కూడా గ్రహణం కారణంగా మూతబడింది. ఆలయ అధికారులు, అర్చకులు దగ్గరుండి రాత్రి ఆలయ తలుపులు మూసివేశారు. భక్తులను సాయంత్రం నుండి ఆలయంలోనికి అనుమతించలేదు.

## మండపల్లి పంచాయతీలో పెద్దపులి సంచారం

### పాదముద్రలు గుర్తించిన అటవీశాఖ అధికారులు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



**కంచిలి (శ్రీకాకుళం), అక్టోబరు 28 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలంలోని మండపల్లి పంచాయతీ పరిధిలోని బంజరి నారాయణపురం, అమ్మవారిపుట్టుగ, మండపల్లి గ్రామాల పరిసరాల్లో పెద్దపులి సంచరించినట్లు జిల్లా అటవీశాఖ అధికారులు అడుగుజాడలను గుర్తించడంతో స్థానిక ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించింది. మండల పరిసర గ్రామాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఇచ్చిన సమాచారంపై శనివారం ఉదయం జిల్లా ఫారెస్ట్ అధికారి నిషాకుమారి ఆధ్వర్యంలో డివిజన్‌స్థాయి అధికారులు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు కాశీబుగ్గ రేంజ్ అధికారి మురళీ కృష్ణనాయుడు, డిప్యూటీ రేంజ్ అధికారి రాము, బారువ సెక్షన్ ఆఫీసర్ రాజేంద్ర తదితరులు పంటపొలాల్లో పులి అడుగుజాడలను పరిశీలించారు. గ్రామానికి చెందిన మాదిన చౌదరి నాయుడు పంట పొలం వద్ద పులి అడుగుజాడలను పరిశీలించి కొలతలు సేకరించారు. ఈ సందర్భంగా నిషాకుమారిమాట్లాడుతూ ఇటీవల ఒడిశాసరిహద్దుల్లోనూ, పలాస మండల పరిధిలో పులి సంచరించినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ సైతం పెద్దపులి సంచారంపై ప్రజలు ఎవరు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎవరికైనా పులిసంచారంపై సమాచారం తెలిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం తెలియజేసి సహకరించాలన్నారు. అటవీ వన్య ప్రాణిపై ఎటువంటి చర్యలకు పాల్పడకూడదన్నారు. దురదృష్టవశాత్తు పెద్దపులి దాడిలో ఏమైనా పశు సంపదకు నష్టం జరిగినట్లయితే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. సాయంత్రం వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని సూచించారు. అయితే గ్రామ పరిసరాల్లో పులి సంచరిస్తుందన్న సమాచారం తప్ప పులిని కంట పడకపోవడం కొంత ఊరట విషయమని అన్నారు.

**భయాందోళనలో మండల ప్రజలు:**
పెద్దపులి సంచార విషయం తెలియడంతో కంచిలి మండల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈప్రాంతంలో ఎప్పుడూ లేనటువంటి పెద్దపుల్లి సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో ప్రతి ఒక్కరు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువగా ఈ ప్రాంతంలో కొబ్బరి తోటలు, జీడితోటలు ఉండడం వలన పశువులు తోటల్లో కట్టడమే కాకుండా తాము కూడా తోటలో ఉంటున్నామని ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయంతో గడుపుతున్నారు అధికారులు పెద్దపులి ఈ ప్రాంతంలో లేదు అని సమాధానం ఇచ్చేంత వరకు తాము భయంతో గడపాల్సి వస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

## అతి త్వరలో ఫార్మసీ కౌన్సెలింగ్

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ



**విజయవాడ,అక్టోబరు28, ప్రభాతవార్తప్రతినిధి:** ఫార్మసీ కళాశాలల అనుమతి పొడిగింపుకు ప్రభుత్వం అంగీకరించిందని సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఫార్మసీ విద్యా కోర్సుల కన్వీనరుగాను బాధ్యతలు నిర్వహిస్తున్న చదలవాడ నాగరాణి శనివారం మీడియాతో మాట్లాడుతూ కళాశాలల అనుమతిని పొడిగించిన నేప థ్యంలో బీఫార్మసీ,ఫార్మ్-డీ కోర్సుల అడ్మిషన్ షెడ్యూల్‌ను అతి త్వరలో విడుదల చేయనున్నామన్నారు. ఎంపిసి అభ్యర్దులకు తొలుత 5 రోజుల అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. బీ-ఫార్మసీ, ఫార్మ్-డీ కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్దులు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన ధృవీకరణ పత్రాలతో సిద్దంగా ఉండాలన్నారు. ఒకసారి కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల అయిన తరువాత ఈ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరం కొన్ని ఫార్మసీ కళాశాల అనుమతి పొడిగింపు విషయంలో ప్రభుత్వం నిర్ణయం ప్రకటించే విషయంలో కొన్ని సాంకేతికంశాలను పరిగణనలోకి తీసుకొంది. దీంతో ఫార్మశీ కళాశాలల పొడిగింపు అంశంపై పలు అను మానాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలో ప్రభుత్వం ఫార్మసీ కళాశాలల అనుమతి పొడిగింపుకు అంగీకరించింది. దీంతో ఫార్మసీ విద్యాకోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన కౌన్సిలింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సాంకేతిక విద్యాశాఖ సన్నద్దమవుతుంది.

## టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫీజు షెడ్యూల్‌ను ప్రకటించిన ప్రభుత్వం

### అపరాధ రుసుం లేకుండా నవంబరు 10వ తేదీలోపు చెల్లించాలి

### రూ.500 అపరాధ రుసుముతో నవంబరు 30వరకు చెల్లింపునకు అవకాశం

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో 2023-24 టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ప్రభుత్వం పూర్వరంగం సిద్ధం చేస్తోంది. టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ఫీజు షెడ్యూల్‌ను ప్రకటించింది.టెన్త్ తుది పరీక్షలకు ఈ నెల 28 నుంచి నవంబరు 10వరకు పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవికాశం కల్పించింది. ఎపి ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు దేవానంద రెడ్డి ఈ విషయాన్ని ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.అపరాధ రుసుముతో రూ.50తో నవంబరు 16 వరకు, నవంబరు 22 వరకు రూ.200 అపరాధ రుసుం చెల్లింపుపై అవకాశం కల్పించింది.నవంబరు 30వరకు రూ.500 అపరాద రుసుం చెల్లింపుపై పదవ పబ్లిక్ పరీక్షలకు అవకాశం కల్పించింది. ప్రభుత్వ పాఠశాలలు,ఎయిడెడ్ స్కూల్స్,గుర్తింపు పొందిన హైస్కూళ్ల నుంచి విద్యార్థుల వివరాలను నవంబరు 10లోపు పంపాలని ప్రధానోపాధ్యాయులు నవంబరు 10లోపు పంపించాలని దేవానందరెడ్డి ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.టెన్త్‌లో ఎన్‌రోలైన విద్యార్ధి డ్రాపవుట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలల టెన్త్‌లో నూటికి శాతం ఫలితాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సిఎం జగన్‌పై ఉద్దేశ పూర్వకంగా టిడిపి, జనసేన నాయకులు

# విషం కక్కుతున్నారు: మాజీమంత్రి కొడాలి నాని



**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌పై ఉద్దేశ పూర్వకంగా టిడిపి,జనసేన నాయకులు,వారి అనుకూల సామాజిక మాధ్య మాలు కావాలనే విషంగక్కుతున్నాయని మాజీ మంత్రి కొడాలి వెంకట్రామయ్య ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగి 12మంది మరణించారన్నారు. సిఎం జగన్ వెంటనే స్పందించి మన రాష్ట్రానికి చెందిన మృతుల కుటుంబానికి అండగా నిలిచారన్నారు. ఆర్థికంగా పరిహారం అందిస్తామన్నారు.అయితే వారు కర్నాటక వెళ్ళడం,అక్కడ కారు యాక్సిడెంట్‌లో మృతి చెందడం దురదృష్ణకరమన్నారు. పవన్, చంద్రబాబు తాబేదారులు దీనికి మన ప్రభుత్వాన్ని బాధ్యులను చేస్తూ మాట్లాడటం, మృతుల కుటుంబాలను అవహేళన చేసేరీతిలో వ్యాఖ్యానిం చడం, ప్రచారం చేయడం దారుణమన్నారు.సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్ని వర్గాలకు పనులు కల్పించారన్నారు. అయితే కొన్ని పనుల్లో నిపుణులు పనుల కోసం బయటకు వెళ్లడం సహజామన్నారు. ఇందుకు ఎవ్వరు బాధ్యులన్నారు.చంద్రబాబు కాలంలో వేల సంఖ్యలో కార్మికులు ఊళ్లు విడిచిపోయారన్నారు.వారి పనులేక వెళ్లారంటే నమ్మాలన్నారు.సాధారణంగా వ్యవసాయ పనుల్లో నిపుణులు ఆయా రాష్ట్రాలకు వెళ్తారన్నారు.ఖమ్మం జిల్లా నుంచి ప్రతి రోజు విజయవాడకు వస్తారన్నారు. ఒడిశా నుంచి ఉత్తరాంధ్రకు,కర్ణాటక నుంచి ఆంధ్రప్రదేశ్‌కు, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు కూడా వలస వస్తారన్నారు. కర్ణాటకకు వెళ్లిన కార్మికుల మరణం నిజంగా దురదృష్ణ కరమన్నారు. దీనికి సిఎం జగన్ ఎలా బాధ్యులవుతారన్నారు. టిడిపి, జనసేన పిచ్చి కూతలు వేయడం,రాతలు రాయించడం మానుకోవాలన్నారు. టిడిపి ఎంతగా దిగజారుతుందంటే శుభకార్యాలసందర్భంలో నాయకుల పలకరింపులు, సంస్కారానికి చిహ్నామనే విషయాన్ని విస్మరిస్తున్నారన్నారు.



శనివారం విశాఖలో ఎఎంసి పైలాన్ ఆవిష్కరిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్కడ్

## ఎఎంసి పైలాన్ ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి

### ఘనంగా ఎఎంసి శతాబ్ది ఉత్సవాలు

**విశాఖపట్నం,అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ఉపరాష్ట్రపతి జగదీష్ ధన్కడ్ ఆంధ్రా వైద్య కళాశాలకు చేరుకొని ముందుగా మొక్కలునాటారు. అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించారు. శనివారం నిర్వహించిన ఆంధ్ర వైద్య కళాశాల శత వసంతాల వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. వైద్యుల విరాళాలతో 20 కోట్ల రూపాయలతో నిర్మించనున్న క్లినికల్ అండ్ బయోమెడికల్ రీసెర్చ్ సెంటర్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఆంధ్ర వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటివరకు ఉన్న పరిస్థితుల ఛాయా చిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సెషన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ, విదేశాల్లో స్థిరపడిన మూడు వేల మంది వరకు ప్రతినిధులు హాజరయ్యారు. కెజిహెచ్‌తో సహా పలు భవనాలను ఆధునీకరించారు. భారీగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి ధన్కడ్‌కి ఐఎన్ఎస్ డేగాలో ప్రభుత్వం తరపున పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య వైద్య శాఖ మంత్రి విడదల రజని, నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి, జిల్లా పరిషత్ అధ్యక్షులు సుభద్ర, రాజ్య సభ సభ్యులు జీవిఎల్ నరసింహరరావు, సీఎం రమేష్, పార్లమెంట్ సభ్యులు బివీ సత్యవతి, ఎంవివి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ జె.నివాస్, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, డాక్టర్ టి.రవిరాజు, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ తదితర్లు పాల్గొన్నారు.

## విజయవాడ కేంద్రంగా మరో ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం

**విజయవాడ, అక్టోబరు28, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ కేంద్రంగా త్వరలో మరో ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం ప్రారంభం కానుంది. విజయవాడలో ఇప్పటికే ఒక ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం ఉన్న నేపథ్యంలో అదనంగా మరో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఈ విషయాన్ని విజయవాడ రీజినల్ పాస్ పోర్టు అధికారి శివహర్ష శనివారం తెలిపారు.ఈ కార్యాలయం రెండు,మూడు నెలల్లో ప్రారంభమవుతుందన్నారు. ప్రస్తుతం విజయవాడ బందరు రోడ్డులో విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ఉంది.ఈ కార్యాలయానికి రోజుకు 2వేల అప్లికేషన్స్ వస్తున్నాయి.కోవిడ్ తరువాత పాస్‌పోర్టు అప్లికేషనుల సంఖ్య గణనీయంగా పెరిగింది. అక్టోబరు నెలవరకు ఈ ఏడాది మూడు లక్షల పాస్‌పోర్టులు జారీ చేసారు. పోస్టల్,పోలీసు శాఖల బాగస్వామ్యంతో పాస్‌పోర్టులు త్వరితగతిన అందజేస్తున్నామన్నారు. విజయవాడ రీజనల్ ఆఫీసు కేంద్రంగానే ఒకపై పాస్‌పోర్టు ప్రింటింగ్ ప్రారంభమవుతుందన్నారు.విజయవాడలో మరో కార్యాలయం ప్రారంభంకావడంవల్ల త్వరగా సేవలు అందుతాయన్నారు. విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో పాస్‌పోర్టులజారీలో జరుగుతున్నజాప్యం నివారణకు కేంద్ర ప్రభుత్వం అదనంగా మరో పాస్‌పోర్టు కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ కార్యాలయం ఏర్పాటుకు బందర్‌రోడ్డులోనే మరో భవనంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తుంది.

## నేడు 'కళ్లు తెరిపిద్దాం' : టిడిపి పిలుపు

**అమరావతి, అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జనగనాసురుడికి 'కళ్లు తెరిపిద్దాం' అంటూ తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చింది.. ఆదివారం రాత్రి 7 గంటల నుంచి 7.05 గంటల మధ్యలో కళ్లకు గంతలు కట్టుకుని ఇళ్ల వద్దే బాల్కనీ, వీధులు, వాకిళ్లలోకి వచ్చి టిడిపి అధినేత చంద్రబాబుకు మద్దతుగా 'నిజం గెలివాలి' అని నినదించాలని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు.దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్‌మీడియాలో షేర్ చేయాలని పార్టీ వర్గాలు కోరారు.


CSB Bank
Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 6th November2023 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 26-10-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 151 | KOTHAPETA | GOLAKOTI DHARMA RAO | 7457103 | 1 | 141681.38 | 32 |
| 152 | KOTHAPETA | GOLLAPALLI PRATHAPA REDDY | 7483921 | 1 | 284347.37 | 61.2 |
| 153 | KOTHAPETA | ILLA NIRMALA | 4588287 | 3 | 175492.09 | 37.8 |
| 154 | KOTHAPETA | KANDREGULA PARVATHI | 4584043 | 1 | 62362.84 | 13.7 |
| 155 | KOTHAPETA | KASINA RAJA VEERRAJU | 7614772 | 1 | 88617.05 | 19.5 |
| 156 | KOTHAPETA | MACHIREDDY VEERA NAGA KONDALA RAO NAIDU | 4588340 | 1 | 17241.81 | 3.7 |
| 157 | KOTHAPETA | MOKA NAGA VENKATA SATYA SAI PAVAN | 7519780 | 1 | 140375.9 | 30.2 |
| 158 | KOTHAPETA | NAGIREDDY VENKATA MANIKANTA | 7516751 | 2 | 219545.27 | 47.2 |
| 159 | KOTHAPETA | PEDDIREDDY DEVI | 7672130 | 1 | 555249.98 | 119.4 |
| 160 | KOTHAPETA | PERABATTULA DHANAMADAVA RAO | 7484438 | 1 | 532521.99 | 114.8 |
| 161 | KOTHAPETA | POLISHETTI DURGALAKSHMI | 7669149 | 1 | 996021.03 | 214.4 |
| 162 | KOTHAPETA | POLISHETTI GANESWARARAO | 7669021 | 3 | 1250017.9 | 268.9 |
| 163 | KOTHAPETA | REDDY VENKATA RAMASUBRAMANYAM | 4595438 | 1 | 88497.47 | 19.2 |
| 164 | KOTHAPETA | SEELAM KRISHNA | 4594125 | 1 | 68636.16 | 14.8 |
| 165 | KOTHAPETA | YELUBANDI BHAGYALAKSHMI | 4590308 | 1 | 81514.87 | 17.5 |
| 166 | ANAPARATHI | MADDALA DASURAJU | 4447191 | 1 | 76265.61 | 16.4 |
| 167 | ANAPARATHI | NEKURI POTHAYYA | 4590255 | 1 | 157402.46 | 34 |
| 168 | ANAPARATHI | NUNNA SHIRIDI SAINADHA | 4584207 | 1 | 215528.75 | 46.5 |
| 169 | ANAPARATHI | PUNIMANTULA DURGA | 4442291 | 1 | 23290.74 | 5 |
| 170 | ANAPARATHI | TIRUMALANEEDI SURYA KUMARI | 7463875 | 2 | 449206.64 | 97 |
| 171 | JAGGAMPETA | ADDALA BABURAO | 4591907 | 1 | 69730.61 | 15.2 |
| 172 | JAGGAMPETA | AMARADI SUBBALAKSHMI | 7624579 | 1 | 492042.07 | 127.9 |
| 173 | JAGGAMPETA | BATTULA RAJANIKUMAR | 4382176 | 1 | 91522.5 | 20.2 |
| 174 | JAGGAMPETA | DASAM VEERAGHAVAMMA | 7701648 | 1 | 456137.98 | 118.5 |
| 175 | JAGGAMPETA | DEVARAPALLI SUDHAKAR | 7557659 | 1 | 433353.75 | 93.4 |
| 176 | JAGGAMPETA | DOONDRU VENKATESWARLU | 4423850 | 1 | 272917.92 | 59.3 |
| 177 | JAGGAMPETA | GANDHAM VENKATARAMANA | 4587992 | 1 | 91110.41 | 19.6 |
| 178 | JAGGAMPETA | GATTIM SURIBABU | 4594625 | 1 | 178035.08 | 38.4 |
| 179 | JAGGAMPETA | JEERI SIVA KUMAR | 4488546 | 1 | 106820.19 | 23.5 |
| 180 | JAGGAMPETA | KALLA VEERA RAGHAVARAO | 7609602 | 3 | 276335.48 | 60.4 |
| 181 | JAGGAMPETA | KANDAPALLI RAMBABU | 4558390 | 1 | 71998.8 | 15.5 |
| 182 | JAGGAMPETA | KARANAM SATISH | 4480996 | 1 | 100146.44 | 22.4 |
| 183 | JAGGAMPETA | KATTA PRAVEENKUMAR | 4461986 | 1 | 124788.39 | 27.2 |
| 184 | JAGGAMPETA | KOPPULA LAXMI | 4591911 | 1 | 23369.8 | 5.2 |
| 185 | JAGGAMPETA | KOPPULA SUVARNA LATA | 7463955 | 1 | 186311.64 | 40 |
| 186 | JAGGAMPETA | KUPPA TATAJI | 4506780 | 2 | 58755.3 | 15.3 |
| 187 | JAGGAMPETA | MARRI RAMANA | 4592811 | 1 | 36604.16 | 7.9 |
| 188 | JAGGAMPETA | MEDIDI VIJAYADURGA | 4426243 | 5 | 345190.65 | 74.5 |
| 189 | JAGGAMPETA | MUNTAA MAHESWARI | 4565149 | 1 | 50169.69 | 11.1 |
| 190 | JAGGAMPETA | PADALA AYYAPPA SWAMI | 7645478 | 1 | 19854.51 | 4.5 |
| 191 | JAGGAMPETA | PALIKA SATTHIBABU | 7442346 | 1 | 74272.06 | 16.1 |
| 192 | JAGGAMPETA | PENUMARTHI VENKATA RAMANA CHOWDARY | 7675002 | 1 | 342751.45 | 74 |
| 193 | JAGGAMPETA | RAAMIREDDY PRASAD | 4590262 | 3 | 218266.85 | 66.9 |
| 194 | JAGGAMPETA | RAI DURGA PRASAD | 7657625 | 3 | 1144994.5 | 252.9 |
| 195 | JAGGAMPETA | RAYUDU SRINUVASU | 4484031 | 1 | 57587.8 | 12.5 |
| 196 | JAGGAMPETA | REKANA KRANTHI KUMAR | 7669844 | 2 | 426812.94 | 93 |
| 197 | JAGGAMPETA | SANNAPU SANTHA KUMARI | 4499028 | 2 | 141266.07 | 30.9 |
| 198 | JAGGAMPETA | SHEK SUBHASH | 4589658 | 4 | 492497.9 | 106.4 |
| 199 | JAGGAMPETA | THALARI SOWJANYA | 4582245 | 1 | 55724.19 | 12.3 |
| 200 | JAGGAMPETA | THAMMALAPUDI KAVERI | 4443394 | 1 | 67926.44 | 15.6 |
| 201 | JAGGAMPETA | THAMMANA RAMUDU | 4482580 | 1 | 44341.8 | 9.6 |
| 202 | JAGGAMPETA | TURIBILLI VENKATARAMANA | 7472233 | 1 | 313073.58 | 81.7 |
| 203 | JAGGAMPETA | UPPARAPALLI KUMARASWAMY | 7542577 | 1 | 370682.69 | 84 |
| 204 | JAGGAMPETA | VATTIKUTI SEETHA MAHALAXMI | 4505144 | 1 | 124096.15 | 27.5 |
| 205 | JAGGAMPETA | VENUM MALLESWARARAO | 4430988 | 2 | 154224.58 | 33.8 |
| 206 | JAGGAMPETA | YEDIDA NOOKARAJU | 4592231 | 1 | 107444.75 | 23.5 |
| 207 | JAGGAMPETA | YELIDHINDI VEERA VENKATA MURALI KRISHNA | 4574073 | 2 | 110944.38 | 25.2 |
| 208 | DOWLESWARAM | BONAGIRI KRISHNARJUNA | 7673423 | 1 | 8838.51 | 1.9 |
| 209 | DOWLESWARAM | DANGETI RAMESH | 7665580 | 1 | 245687.75 | 52.5 |
| 210 | DOWLESWARAM | GELLA RAVI KUMAR | 7659690 | 1 | 556245.4 | 119.8 |
| 211 | DOWLESWARAM | GIRIGI LAKSHMAN | 7614853 | 3 | 783210.88 | 169.3 |
| 212 | DOWLESWARAM | GONDESI RAJESWARI | 7656337 | 1 | 15409.38 | 3.3 |
| 213 | DOWLESWARAM | GOWTHAM KUMAR JAIN | 7670595 | 4 | 2316319.4 | 498.4 |
| 214 | DOWLESWARAM | GURRAM MANIKANTA | 4579366 | 2 | 283241.15 | 61.3 |
| 215 | DOWLESWARAM | KADIMI KUMARI | 4590144 | 2 | 240082.46 | 51.8 |
| 216 | DOWLESWARAM | KAMAKU BALAJI | 4557516 | 1 | 12989.47 | 2.8 |
| 217 | DOWLESWARAM | KARANAM ANIL KANTH | 4587362 | 1 | 18664.57 | 4 |
| 218 | DOWLESWARAM | KARIMIDI MADHAVA RAO | 4584879 | 2 | 145299.14 | 31 |
| 219 | DOWLESWARAM | REDDI NAGA VENKATA KIRAN KUMAR | 7669958 | 1 | 465952.79 | 100 |
| 220 | DOWLESWARAM | SARIPALLI RAJA SEKHAR | 4572204 | 4 | 485049.13 | 105 |
| 221 | DOWLESWARAM | SIRIKONDA POSI BABU | 4164232 | 2 | 369454.5 | 81.2 |
| 222 | DOWLESWARAM | TALARI PRASAD | 7673007 | 1 | 85849.46 | 20.5 |
| 223 | DOWLESWARAM | TAMMISETTI POSI BABU | 7665215 | 2 | 571576.75 | 124.7 |
| 224 | DOWLESWARAM | THOTA SUBBARAJU | 4544810 | 1 | 44190.15 | 9.6 |
| 225 | DOWLESWARAM | VATTIKUTI GOPALAKRISHNA | 7653415 | 5 | 887082.55 | 193.8 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

**Authorised Officer**
**CSB Bank**

**EAST GODAVARI 29 October 2023**

నాగార్జున సాగర్ నుంచి నీటిని కిందకు వదిలే పరిస్థితులు లేవు. దీనితో కృష్ణా, గుంటూరు జిల్లాలోని అనేక మండలాలు కరవు పీడిత ప్రాంతాలుగా మారాయి. దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కరవు తాండిస్తున్నాఅక్కడి ప్రభుత్వాలు ప్రత్యా మ్నాయ ఏర్పాట్లును చేస్తున్నారు, కేంద్ర ప్రభుత్వం అధికార బృందాలను పరిశీలను రాష్ట్రాలకు పంపించినప్పుడు అక్కడి ప్రభుత్వాలు సమర్థవంతంగా నివేదికలు అందించి కేంద్రం నుంచి సహాయాన్ని పొందుతున్నాయి. అయితే ఇక్కడ అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా సాగునీటి ప్రాజెక్టలలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించు కుని పొలాలకు అంతరాయం లేకుండా నీటి ని అందించే ప్రణాళికలు సిద్ధం చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.గత సంవత్స రంలో భారీగానే వర్షాలు కురిసినా ఈసారి వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి, ఆగస్టు నెలలో 12 జిల్లాల్లో సగటు వర్షం కంటే 54శాతం తక్కువ వర్షం కురిసింది. ఉత్తర కోస్తాలో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఒకపక్క వర్షాలు కురియకపోగా,మరోపక్క రిజర్వాయర్లలో నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితిఏర్పడింది. రుతుపవనాల సమ యంలో వర్షాలు ఆశించిన మేరకు లేనిసమయంలో తుఫానుల వల్ల వర్షాలు కురిసే పరిస్థితి ఉంటుంది.ఈసారి అందుకు భిన్నంగా తుపానుల సమయంలో కూడా సరైన వర్షాలు కురి యలేదు. నాలుగు రోజుల క్రితం బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంవల్ల ఉత్తర కోస్తాతోపాటు దక్షిణకోస్తాకు కూడా భారీ వర్షాలు ఉంటాయని అంచనా వేశా రు అయితే అందుకు భిన్నమైన వాతావరణం నెలకొంది. వర్షాలు లేకపోగే వేసవిని తలపించే రీతిలోఎండలు కాయడంతో పైర్లు ఎండిపో తున్నాయి.కూలీలు వలసలు వెళ్లిపోతున్నారు.ఈ తరుణంలో ప్రభుత్వం ఈ రంగం సంక్షోభాన్నిగుర్తించి తగిన ప్రణాళికలను సిద్ధం చేసి రైతాంగాన్ని ఆదుకోక పోతే ఉత్పత్తి రంగంపై తీవ్రప్రభావం చూపేఅవకాశం ఉంది.

# ఆంధ్రప్రదేశ్‌పై కరవు మేఘాలు

**మంజుల,రఘునాథ**

అప్పులోడు అడగొచ్చే,,,, చేతికి చిప్పవచ్చే,,,అటూ ఓ కవి రాసిన కరవు పాట ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కరవు పరిస్థితి స్పష్టం చేస్తుంది. గతంతో సస్యశ్యామలంగా ఉన్న పలు ప్రాంతాలు ఈ ఏడాది కరవు పీడిత ప్రాంతాలుగా మారాయి. ఆంధ్రలో 679 మండలాల్లో సుమారు 315 మండలాల్లో కరవు తాండవిస్తోంది. వాస్తవానికి గత ఏడాది వర్షాకాలంలో భారీగానే వర్షాలు పడ్డాయి, దాదాపుగా అన్ని రిజయర్వాయర్లు నిండు కుండగా మారాయి. అయితే నీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. రాష్ట్రంలో అన్నదాతగా గుర్తింపు పొందిన ఉభయ గోదావరి జిల్లాలో సైతం కరవు పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత సెప్టెంబరు నెలలో వేల టిఎంసీల నీటిని ధవళేశ్వరం బ్యారేజీ నుంచి సముద్రంలోకి వదిలారు. తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి భారీగా నీటిని వదలడంతో ఆ ప్రభావం పోలవరం ప్రాజెక్ట్ కాఫర్ డ్యామ్‌పై పడింది. దీనితో తూర్పుగోదావరి, అల్లూరు జిల్లాలోని పలు మండలాలు ముంపునకు గురయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అయితే ఈ వరద నీటిని వడిసిపట్టుకోవడంలో అధికారం యంత్రాంగం పూర్తిగా విఫలం అయింది. ఇక రాయలసీమ పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అన్నమయ్య ప్రాజెక్ట్ దెబ్బతిని గేట్లు కొట్టుకుపోవడంతో రైతులకు భారీ నష్టం కలిగింది. ముఖ్యంగా పలు ప్రాజెక్టల నిర్వహణ విషయంలో శ్రద్ధ చూపించకపోవడంతో ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ విషయంలో అనంతపురంతో పాటు రాయలసీమకు చెందిన పలు మండలాల రైతులు పోరాటం చేస్తున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు. ఈ ఏడాది రాయలసీమలో తీవ్ర క్షామ పరిస్థితులు కనిపిస్తున్నాయి.కరవు కరాల నృత్యం చేస్తోంది. ఆరుగాలం పంటల సాగుచేసిన అన్నదాతలు విలవిలలాడుతున్నారు. వర్షాదార పంటలను సాగు చేసిన రైతులు ఆకాశం వైపుకు ఎదురు చూస్తూన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు డెడ్ స్టోరేజికి చేరింది. కెసి కెనాల్‌లో నీటి జాడ లేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పరిస్థితి అగమ్యగోచరం. అదే విధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కూడా వర్షాభావ పరిస్థితులు అన్నదాతను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. లక్షల ఎకరాలలో సాగు చేసిన పైరు చేతికందక రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూన్నారు. రిజర్వాయర్‌లు కనీస నీటి మట్టానికి పడిపోయాయి. భూగర్భ జలాలు రోజు రోజుకో అడుగంటిపోతున్నాయి. కరవు ఘంటికలు మ్రోగాయి. అన్నదాతను ఆదుకోవాలనే ఆలోచనే పాలక పక్షానికి లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది జూన్ నుంచి అక్టోబర్ వరకూ కనీస వర్షపాతం కూడా లేక



రైతులు లబోదిబోమంటుంన్నారు. కడప,చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాలలో ఖరీప్ సాధారణ సాగుతో పోలిస్తే సగటున 50 శాతం కూడా నమోదు కాలేదు. అన్నమయ్య జిల్లాలోని ఐదు వ్యవసాయ డివిజన్లని పరిధిలో 40 శాతం కూడా పైర్లు సాగు కాలేదు. వర్షాభావ పరిస్థితులతోనే దేశంలోనే ప్రసిద్ధిమదనపల్లెలో సాగు చేసిన టమోటా పైర్లపై పెద్ద దెబ్బపడి చరిత్రలోనే అత్యంత రేటు నమోదు కావడానికి కారణం అయింది.ఈ జిల్లాలో ఖరీప్‌లో సాధరణంగా పంట విస్తీర్ణ 47,881 హెక్టర్లా కాగా కేవలం 18,339 హెక్టార్లలో మాత్రమే సాగు చేసారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఖరీఫ్‌లో వేరు శనెగ సాగు 5,740 హెక్టార్లలో సాగు చేయాల్సి ఉండగా కేవళం 4,303హెక్టార్లలో మాత్రమే సాగుచేసారు. ఈదారుణ పరిస్థితిలో జిల్లాలోని బుగ్గవంక,ఎగువ సగిలేరు, వానికొండ, ఎస్సార్ 1ఎస్సార్2 రిజర్వాయర్ సాగర్ ప్రాజెక్టు మైలవరం లాంటి తదితర ప్రాజెక్టులలో నీటిమట్టం పూర్తాగా డెడ్‌స్టోరేజ్‌కి చేరుకున్నాయి. అయితే బ్రహ్మంగారి మఠం, వెలుగళ్లు, పైడిపాల్లె. గండికోట రిజర్వాయర్‌లలో కేవలం 30శాతం మాత్రమే నీరు ఉంది, ఈ మేరకు సాగు చేసిన వరి పైరు గట్టుఎక్కే పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని ఆయా గ్రామాలకు చెందిన రైతులు ఆవేదనవ్యక్తం చేస్తున్నా రు. కనీసం వరుణుడైనా కరుణించకపోతే తమ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతుందని రైతులు కలత చెందుతున్నారు. దీన్నిబట్టిచూస్తే కడప అన్నమయ్య జిల్లాలలో వర్షాబావ పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.అలాగే రాయలసీమ రైతాంగానికి వరప్రసాదిని అయిన శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ కృష్ణా బేసిన్ నుంచి వరద నీరు రాకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. శ్రీశైలం ప్రాజెక్టు ఆధారంగానే ఉమ్మడి కర్నూలు, ఉమ్మడి కడప, ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సాగు నీరు అందుతుండేది. ఒక్క కడప జిల్లాలోనే కేసి కాలువ కింద 90వేలఎకరాలల్లో పంటలను సాగు చేసేవారు. కృష్ణా జలాలు ఆశించినస్థాయిలో శ్రీశైలంకు చేరకపోవడంతో కేసి కాలువ కింద ఆయకట్టు వెలవెలపోతోంది. కర్నూలు జిల్లాలో కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయి. సాగు చేసిన పైర్లు గట్టు ఎక్కే పరిస్థితి కనిపించడం లేదు. సత్యసాయి జిల్లాలో కరువు పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయి. మెత్తా నికి సీమ క్షామం ఈ ఏడాది దేశానికి పట్టేడు అన్నం పెట్టే అన్నదాతను అప్పుల ఊబిలోకి నెట్టనుంది. కడప జిల్లాలో 14 రిజర్వాయర్లు ఉండగా వాటి నీటి నిల్వసామర్థ్యం 88 టిఎంపిలు కాగా గండి కోటప్రాజెక్టు మినహా ఏ రిజర్వాయర్‌లోను కనీస నీటి మట్టం నిల్వలేదు. కేవలం 40 టిఎంసిల నీరు మాత్రమే అన్ని రిజర్వాయర్లలో నీరు నిల్వ ఉంది. ఫలితంగా అయా రిజర్వాయర్ల కింద పంటలు సాగు చేసేందుకు రిజర్వాయర్ల కింద ఆయకట్టు రైతులు ధైర్యం చేయలేక పోతున్నారు. రాయల సీమ జిల్లాలలో ఖరీప్ సీజన్‌లో 2.75 మీటర్ల మేర భూగర్భ జలాలు తగ్గిపోవడం పరిశీలిస్తే కరువు పరిస్దితులు ఎంత తీవ్రంగా ఉన్నాయే అర్థం చేసుకోవచ్చు. పాలకులు కరువు పరిస్థితులను అంచనా వేసేందకు పంట కోత ప్రయోగాలు చేపట్టి కరవు మండలాలుగా ప్రకటించి కరవు రైతులను ఆదుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని చేప్పక తప్పదు.గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది కరవు తీవ్రరూపం దాల్చింది. కనీసం కరవు రైతుల పరిస్థితి గురించి ఇంతవరకూ పాలకులుఏమాత్రం పట్టించుకోకపోవడం రైతులు మరింత ఆందోళనకు గురౌతున్నారు. నాగార్జున సాగర్ నుంచి నీటిని కిందకు వదిలే పరిస్థితులు లేవు. దీనితో కృష్ణా, గుంటూరు జిల్లాలోని అనేక మండలాలు కరవు పీడిత ప్రాంతాలుగా మారాయి. దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కరవు తాండిస్తున్నాఅక్కడి ప్రభుత్వాలు ప్రత్యా మ్నాయ ఏర్పాట్లును చేస్తున్నారు, కేంద్ర ప్రభుత్వం అధికార బృందాలను పరిశీలను రాష్ట్రాలకు పంపించినప్పుడు అక్కడి ప్రభుత్వాలు సమర్థవంతంగా నివేదికలు అందించి కేంద్రం నుంచి సహాయాన్నిపొందుతున్నాయి.అయితే ఇక్కడ అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా సాగునీటి ప్రాజెక్టలలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించు కుని పొలాలకు అంతరాయం లేకుండా నీటి ని అందించే ప్రణాళికలు సిద్ధం చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.గత సంవత్స రంలో భారీగానే వర్షాలు కురిసినా ఈసారి వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి, ఆగస్టు నెలలో 12 జిల్లాల్లో సగటు వర్షం కంటే 54శాతం తక్కువ వర్షం కురిసింది. ఉత్తర కోస్తాలో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఒకపక్క వర్షాలు కురియకపోగా,మరోపక్క రిజర్వాయర్లలో నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితిఏర్పడింది. రుతుపవనాల సమ యంలో వర్షాలు ఆశించిన మేరకు లేనిసమయంలో తుఫానుల వల్ల వర్షాలు కురిసే పరిస్థితి ఉంటుంది.ఈసారి అందుకు భిన్నంగా తుపానుల సమయంలో కూడా సరైన వర్షాలు కురియలేదు. నాలుగు రోజుల క్రితం బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంవల్ల ఉత్తర కోస్తాతోపాటు దక్షిణకోస్తాకు కూడా భారీ వర్షాలు ఉంటాయని అంచనా వేశా రు అయితే అందుకు భిన్నమైన వాతావరణం నెలకొంది. వర్షాలు లేకపోగే వేసవిని తలపించే రీతిలోఎండలు కాయడంతో పైర్లు ఎండిపో తున్నాయి.కూలీలు వలసలు వెళ్లిపోతున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వంఈరంగం సంక్షోభాన్ని గుర్తించి తగిన ప్రణా ళికలను సిద్ధం చేసి రైతాంగాన్ని ఆదుకోక పోతే ఉత్పత్తి రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.●

మధ్యప్రదేశ్

# కూటమిలో బీటలు!

**ఎ.వి.వి ప్రసాద్**

బిజెపికి జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయంగా ఏర్పడిన 'ఇండియా' కూటమిలో అప్పుడే బీటలు మొదలయ్యాయా? అందుకు మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలే బాటలు వేస్తున్నాయా? అనే ప్రశ్నలకు అవుననే సమాధానమే లభిస్తుంది. నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే ఐదు రాష్ట్రాలలో మధ్యప్రదేశ్ ఒకటి. ఇక్కడ బిజెపి అధికారంలో ఉన్నా, ఈసారి తప్పకుండా పూర్తి మెజారిటీతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతోంది. ఇండియా కూటమిలో అతిపెద్ద పార్టీ అయిన కాంగ్రెస్‌కు అదే కూటమిలోని మరో రెండు పెద్దపార్టీలైన జనతాదళ్ (యు), సమాజ్‌వాది పార్టీ (ఎస్పీ)లు కూడా మద్దతునిస్తాయి గనుక గెలుపు ఇక నల్లేరుపై నడకలా సాగిపోతుందని కాంగ్రెస్ భావించింది. ఆ కూటమి ఏర్పడిన తర్వాత జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ఇవే. అందువల్ల కూటమి ఎలాంటి ప్రభావం చూపనున్నదో అనే ఆలోచన కూడా చాలా మందిలో వచ్చింది.కూటమి ప్రభావం ఈ ఎన్నికలలో బాగా కనిపిస్తే, తర్వాత నాలుగైదు నెలల్లో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కూడా అనుకూల ఫలితాలే లభిస్తాయనీ, తమకు విజయావకాశాలు మెరుగుపడతాయనీ ఆ పార్టీల నాయకులు కూడా భావించారు. కానీ పురిట్లోనే సంధికొట్టినట్లు కూటమి ఏర్పడిన నాలుగైదు నెలల్లోనే బీటలువారే సూచనలు కూడా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ మిత్రపక్షాలలో ప్రధానమైన ఎస్‌పి, జెడి(యు) సీట్ల పంపకంలో తిరుగుబాటు స్వరం వినిపించడంతో అసెంబ్లీ ఎన్నికలలో ఈ పార్టీలు ఉమ్మడి అభ్యర్థులను నిలిపే అవకాశం కనిపించడం లేదు. నవంబర్ 17న జరిగే ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం పూర్తి కావస్తున్నా 'మిత్ర'పక్షాల మధ్య ఏకీభావం కనిపించకపోవడంతో కాంగ్రెస్ మరోసారి గట్టి దెబ్బతినే అవకాశం ఉన్నదనే పరిశీలకులు భావిస్తున్నారు. మిత్ర పక్షాలతో సీట్లు సర్దుబాటు కాకపోవడం ఒక తలనొప్పి అయితే, పార్టీలో అంతర్గతంగా కుమ్ములాటలు పెరిగిపోవడం కాంగ్రెస్‌కు మరో పెద్దతలనొప్పిగా మారింది. చివరి నిముషం దాకా అభ్యర్థులను మార్చడాన్ని బట్టి పార్టీలో అసంతృప్తులు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోంది. ముఖ్యంగా 'ఇండియా' కూటమిలో వినిపిస్తున్న అపస్వరాలు భవిష్యత్తులో కాంగ్రెస్‌కుమరిన్ని సమస్యలు తేగలవని కూడా భావిస్తున్నారు. ఏ ఎన్నికలు వచ్చినా కలిసి పనిచేయాలని కూటమిలోని కాంగ్రెస్‌కు, ఇతర పార్టీలకు మధ్య ప్రారంభంలోనే అవగాహన కుదిరింది. అయితే మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ఒక్కసీటు కూడా కేటాయించకపోవడం పట్ల ఎస్పీఅధినేత అఖిలేష్ యాదవ్ మండిపడుతున్నారు. రాష్ట్రంలోని మొత్తం 230 సీట్లలో ఒక్కటి మినహా మిగిలిన అన్ని చోట్ల కాంగ్రెస్ తన అభ్యర్థులను ప్రకటించింది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అఖిలేష్ తమ పార్టీ అభ్యర్థులను కూడా ప్రకటించారు.ఎస్పీకి ఐదు సీట్లు ఇస్తామని కాంగ్రెస్ తొలుత వాగ్దానం చేసింది. ఆ మేరకు ఆ రెండుపార్టీల మధ్య ఒక అవగాహన కుదిరింది కూడా. కానీ చివరికి 229 సీట్లలో కాంగ్రెస్ తన అభ్యర్థులను ప్రకటిచింది. ఇందుకు ప్రధాన కారణం కాంగ్రెస్‌లోని నేతల ఒత్తిడులే. ఏ సీటు విషయంలోను నేతల నుంచి రాజీ ధోరణి కనిపించకపోవడంతో చివరికి వారికే టిక్కెట్లు ఇచ్చింది. కాంగ్రెస్ అగ్రనేతలు కమల్‌నాథ్, దిగ్విజయ్ సింగ్‌లు తమపార్టీ నేతలను చివరివరకు చుట్టూతిప్పుకొని చివరికి మొండిచేయి చూపారంటూ అఖిలేష్ చేసిన వ్యాఖ్య సంచలనం సృష్టించింది. ముందు ముందు ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొనవలసి వస్తుందని అప్పుడే హెచ్చరిక కూడా ఆయన చేశారు. కాంగ్రెస్ పిసిసి చీఫ్ అయిన కమల్‌నాథ్ ఇటు అభ్యర్థుల నుంచి, అటు అధిష్టానం నుంచి వచ్చే ఒత్తిడులు తట్టుకోలేక తప్పించుకు తిరుగుతున్నారని కూడా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక జెడి(యు) కూడా ఎస్పీ తరహాలోనే కాంగ్రెస్‌ను నిశితంగా విమర్శిస్తోంది. కాంగ్రెస్ తమకు కూడా అటువంటి అన్యాయమే చేసిందనీ, అందువల్ల తాము కూడా స్వతంత్రంగా బరిలోకి దిగుతున్నామనీ ఆ పార్టీ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ప్రకటించ డాన్ని బట్టి కూటమిలోని మరో పెద్దపార్టీ కూడా కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తున్నదనే అభిప్రాయమే వినిపిస్తోంది. కాంగ్రెస్‌కు మిత్రపక్షం కారణంగా మధ్యప్రదేశ్‌లో తన ఉనికిని చాటుకోవాలని భావించి కనీసం ఐదు సీట్లివ్వాలని జెడి(యు) కోరింది. తొలుత ఆ డిమాండ్‌ను కూడా కమల్‌నాథ్ ఆమోదించారు గాని, చివరికి జెడియుకు ఒక్క సీటు కూడా కేటాయించలేకపోయారు. దానితో తాము కూడా ఒంటరిగా పోటీ చేస్తామని నితీష్ ప్రకటించారు. అయితే ఎస్పీకి ఉన్న బలం మధ్యప్రదేశ్‌లో జెడి(యు)కు లేకపోవడంతో ఒంటరి పోటీవల్ల ఆపార్టీకి ఎలాంటి ప్రయోజనం ఉండదని పరిశీలకులు భావిస్తున్నారు. ఎస్పీకి మధ్య ప్రదేశ్‌లోని కొన్ని నియోజకవర్గాలలో బలమైన ఓటు బ్యాంకు ఉండడంతో రెండు,మూడు స్థానాల వరకు గెలుపొందే అవకాశాలున్నాయి. ఎస్పీ తొమ్మిది మంది అభ్యర్థులతో తొలుత జాబితా విడుదల చేసింది. తర్వాత మరో 24 స్థానాలకూ అభ్యర్థులను ప్రకటించింది. వాటిలో చాలా చోట్ల కాంగ్రెస్, ఎస్పీ అభ్యర్థులు ముఖాముఖి తలపడుతున్నారు. ఎస్పీ చీల్చే ఓట్ల వల్ల బిజెపికి మేలు జరుగుతుందనీ, కాంగ్రెస్ మరింత నష్టపోతుందనీ వినిపిస్తోంది. కూటమి వైఫల్యాలు ఇలా పెరిగితే జాతీయ ఎన్నికల్లో 'ఇండియా' ఏం ప్రభావం చూపుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఆ పార్టీల తీరు ఇలాగే ఉంటే, లోక్‌సభ ఎన్నికల్లో కూడా 'ఇండియా' కూటమి ఏమీ ప్రభావం చూపకపోవచ్చనే అభిప్రాయమే వినిపిస్తోంది. జెడియు, ఎస్పీ కూటమిలో లేనట్లయితే మిగిలిన పార్టీలు ఉన్నా ఎక్కువ ప్రభావం ఉండదనే అంటు న్నారు. ముందు ముందు ఈ పార్టీల వైఖరి ఎలా ఉంటుందో చూడాలి. ●




కమల్‌నాథ్

పాకిస్థాన్

# దశ తిరిగిందా!

**గన్ని మోహన్**

మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ గతవారం తిరిగి పాక్‌లోకి ప్రవేశించడంతో రాజకీయ కార్యకలాపాలలో ఒక్కసారిగా 'చురుకుదనం' వచ్చింది. నాలుగేళ్ల 'అజ్ఞాతవాసం' తర్వాత ఆయన మళ్లీ స్వదేశానికి రావడంతో ఆశ్చర్యమేమీ లేకపోయినా అప్పుడు ఎందుకు వెళ్లారు? ఇప్పుడెందుకొచ్చారు? అనే ప్రశ్నలే అందరిలో తలెత్తుతున్నాయి. ఎందుకంటే నాలుగేళ్ల క్రితం ఆయన లండన్ వెళ్లిపోయి చికిత్స కోసమంటూ చాలాకాలం ఉన్నారు. తర్వాత స్వస్థత చేకూరినా తిరిగిరాలేదు. లండన్‌లోనే ఉన్నారో, ఇంకెక్కిడైనా వెళ్లారో కుటుంబ సభ్యులు, అంతరంగిక మిత్రులకూ మాత్రమే తెలిసి ఉండవచ్చు.దానికి ప్రధాన కారణం ఆయన బలవంతంగా అప్పుడు పాక్ నుంచి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడడమే. గతంలో మూడుసార్లు ప్రధానమంత్రిగా ఉన్నా,దాని వెనుక సైన్యం మద్దతు బలంగా ఉండడంతో మళ్లీమళ్లీ అధికారంలోకి రాగలిగారు. చివరికి పదవిని కోల్పోయింది కూడా ఆ సైన్యం వల్లనే. అయితే, గతవారం తిరిగి లాహోర్‌కు వచ్చినపుడు కనిపించిన జనస్పందనను చూస్తే,ప్రజలలో ఆయనకు గలఆదరణ ఎంతమాత్రం తగ్గలేదనే అనిపిస్తుంది.ఆయన పునరాగమనంలో కూడా 'సైనికపాత్ర' ఉండవచ్చు. ప్రస్తుతం జైలులో ఉన్న తాజా మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు దీటైన నేత అవసరం ఉన్నందునే నవాజ్‌ను సైన్యం మళ్లీ రప్పించి ఉంటుందనే అభిప్రాయం అందుకే వినిపిస్తోంది. ఆయన వచ్చిన మూడురోజుల్లోనే కోర్టు నుంచి బెయిల్ లభించడం కూడా నాటకీయంగానే జరిగింది.'లయన్ ఆఫ్ పంజాబ్'గా పేరు తెచ్చుకున్న నవాజ్ షరీఫ్ రాజకీయాలలో 'ఎదురులేని మనిషి' అనిపించుకొన్నా, కొన్ని సందర్భాలలో సైనిక పాలకులకు తలొగ్గక తప్పలేదు. 2017లో సైన్యం ఆగ్రహానికి గురై ప్రధాని పదవిని కోల్పోవడం, తర్వాత అవినీతి కేసుల్లో శిక్షపడి లండన్‌కు వెళ్లిపోవడం బాహ్యంగా కనిపించే అంశాలే అయినా,తల్లి, భార్య చనిపోయినా ఆయన స్వదేశానికి రాలేకపోయారంటేనే అంతకు మించిన బలమైన కారణాలు ఇంకా ఏవో ఉంటాయనే అనిపిస్తుంది. ఆయన స్థాపించిన 'పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్' (పిఎంఎల్ఎన్) పార్టీ కూడా ఈనాలుగేళ్లగా స్తబ్దుగానే ఉండిపోయింది. మూడుసార్లు ప్రధాని అయినా ఒక్కసారి కూడా పదవీకాలాన్ని పూర్తి చేయలేకపోయారు.ఆయన సోదరుడు షహబాజ్ ఒక సందర్భంలో సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వంవహించినా, ఆయన కూడా పదవిని నిలుపుకొనలేకపోయారు. బెనజిర్ భుట్టో, హత్య తర్వాత ఆమె పార్టీ కూడా రాణించకపోవడం,మరో పెద్దపార్టీ లేకపోవడంతో పాక్ రాజకీయరంగంలో 'పెద్ద వెలితి' ఏర్పడింది.ఇప్పుడునవాజ్ తిరిగిరావడంతో ఆ వెలితి భర్తీ కావచ్చనే పరిశీలకులు భావిస్తున్నారు.సైన్యం2017లో నవాజ్‌ను పదవీచ్యుతిని చేసిన తర్వాత గత ఐదేళ్లలో ఐదుగురు ప్రధానమంత్రులయ్యారు. క్రికెట్‌స్టార్‌గా ఒకప్పుడు రాణించిన ఇమ్రాన్ ఖాన్ కూడా రాజకీయాల్లోకి వచ్చి ఓ కుదుపు కుదిపినా అవినీతి కుంభకోణాల ఊబిలో చిక్కుకొని ప్రస్తుతం జైలుశిక్ష అనుభస్తున్నాడు. తర్వాత సైన్యంతో నవాజ్ రాజీపడడం వల్లనే అతని తమ్ముడు షహబాజ్‌కు అధికారం లభించిందని భావించారు. రెండు తీవ్రమైన అవినీతి కేసుల్లో అరెస్టయిన నవాజ్ చికిత్స నిమిత్తం లండన్ వెళ్లిపోయినా,సైన్యంతో మంతనాలు సాగిస్తూనే ఉన్నారని, రాజీ కుదరడం వల్లనే తిరిగి సొంత గడ్డపైకి రాగలిగారనీ అంటున్నారు.గతంలో అల్-అజీజియా కేసులో ఆయనకు పడిన ఏడుసంవత్స రాల జైలుశిక్షను పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మరో రెండు అవినీతి కేసుల్లో ప్రత్యేక కోర్టులు ఆయనకు బెయిలు మంజూరు చేశాయి. దానితో ఆయన ఎన్నికల పోటీకి ఇక అడ్డులేదని పరిశీలకులు భావిస్తున్నారు. జనవరిలో జరిగే సాధారణ ఎన్నికల్లో మళ్లీ నవాజ్ ప్రభుత్వాన్ని రప్పించి ఇమ్రాన్‌ను శాశ్వతంగా జైలులో ఉంచడం సైన్యం ఎత్తుగడ అయి ఉండవచ్చు. ప్రస్తుతం అటువంటి సంకేతాలే కనిపిస్తున్నాయి. అధికారిక రహస్యాల వెల్లడి కేసులో కూడా ఇమ్రాన్ అరెస్టవడంతో ఆయనను విడుదల చేయడంగాని, బెయిలు ఇవ్వడంగాని జరగకపోవచ్చనే తెలుస్తోంది.తన నిర్బంధంపై ఆయన గత బుధవారం ఇస్లామాబాద్ హైకోర్టుకు అప్పీలు చేశారుగాని, ఆయనకు ఎలాంటి ఊరట లభించే అవకాశాలు లేకపోవచ్చు.గత సంవత్స రం ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మాణం ద్వారా ఇమ్రాన్ ప్రభుత్వాన్ని తొలగించడం, తర్వాత ఆయనకు జైలుశిక్ష విధించడంలో పాక్‌లో తీవ్ర అనిశ్చిత పరిస్థితి ఏర్పడిందనే చెప్పాలి. ఆపద్ధర్మ ప్రభుత్వం ఏర్పాటైన, షెహబాజ్‌ను నాయకత్వ పటిమ లేకపోవడం వల్ల అంతర్జాతీయంగా పాక్ మరికొన్ని సమస్యలు ఎదుర్కొనవలసిన పరిస్థితి కూడా ఏర్పడింది. ఈ దశలో నవాజ్ సైన్యంతో రాజీపడడం, ఎన్నికల కమిషన్ జనరి చివరిలోగా సాధారణ ఎన్నికలు జరుపుతామని ప్రకటిండంతో మళ్లీ రాజకీయ వాతావరణం వేడెక్కింది. అమెరికా కూడా నవాజ్ పట్ల సానుభూతితో ఉందని అంటున్నారు. ఇమ్రాన్ కంటే నవాజ్ ప్రధానిగా ఉంటేనే తనకు మేలని అమెరికా భావిస్తున్నట్లు న్యూయార్క్ పత్రికలు పేర్కొంటున్నాయి. ఈ కారణాలన్నింటిని వల్లనే నవాజ్ కోర్టు శిక్షల నుంచి తేలికగా బయటపడ్డారనీ, గతవారం ఆయనను హైకోర్టులో హాజరుపరచినప్పుడు కొద్ది నిమిషాలలోనే తేలికగా స్వేచ్ఛ లభించిందనీ తెలుస్తోంది. రెండు అవినీతి కేసులలో ఆయనకు పడిన శిక్షను కూడా హైకోర్టు సస్పెండ్ చేయడంతో ఆయనకు పూర్తి స్వేచ్ఛ లభించినట్లయింది. వచ్చే ఎన్నికల్లో నవాజ్‌పార్టీ పిఎంఎల్(ఎన్) విజయం సాధిస్తే సైన్యం చెప్పినమాట నవాజ్ వింటారో, లేక ఆయన చెప్పిన మాటను సైన్యమే వింటుందో చూడాలి. నాలుగోసారి ప్రధాని అయిన తర్వాతనైనా ఆయన పూర్తికాలం పదవిలో కొనసాగగలిగితే పాక్ రాజకీయం మారినట్లే అనుకోవాలి. ●



నవాజ్ షరీఫ్

# ఆధిపత్య భావజాలం అంతరించడం అవసరం



సుంకవల్లి సత్తిరాజు

స్వేచ్ఛగా జీవించే హక్కును కాలరాయడం, కోట్లాది మంది విధిరాతలను తామే నిర్ణయించడం,తమ దురహంకారానికి, ఉన్మాదానికి, ఉద్వేగానికి అమాయకుల ప్రాణాలను బలిపెట్టడం, మానవ ప్రపంచంలో చోటు చేసుకుంటున్న వికృత నైజానికి పరాకాష్ఠ.నాగరిక ప్రపంచంలో ఆధిపత్యం కోసం ప్రజలను హింసించడం అత్యంత అనాగరికం.ఇప్పటికే ఈ ప్రపంచంలో ఎన్నోయుద్ధాలు జరిగాయి. రెండు మహాప్రపంచ సంగ్రామాలు మిగిల్చిన చేదు అనుభవాల ఫలితాలను ఇంకా మనం చవిచూస్తూనే ఉన్నాం. అయినా ఈ యుద్ధాల నుండి గుణపాఠాలు నేర్చుకోలేకపోయాం.మానవ కళేబరాల గుట్టల్లో విజయంకోసం శ్రమిస్తున్న యుద్ధోన్మాదులు వాస్తవం గ్రహించాలి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం తర్వాత ప్రచ్ఛన్న యుద్ధం పరిసమాప్తమైందని,ప్రపంచ శాంతి నెలకొంటుందని ఊహించాం.కానీ అమెరికా, రష్యాల ఆధిపత్య భావజాలం అంతరించలేదు. ప్రపంచానికి యుద్ధోన్మాద ముప్పు తొలగలేదు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్యకొనసాగుతున్న యుద్ధం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. రోజుల్లో ముగుస్తుందనుకున్న యుద్ధం గత ఇరవై నెలలుగా అప్రతిహతంగా కొనసాగుతున్నది. ఇప్పటికే ఈ యుద్ధంలో వేలాది మంది సైనికులు హతులయ్యారు. వందలాది మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.ఎంతో మంది క్షతగాత్రులయ్యారు.ఇరువైపులా భారీనష్టం సంభవించింది. ఎక్కడ చూసినా ఆక్రందనలు.ఎక్కడ చూసినా పీనుగుల గుట్టలు, ఎక్కడ చూసినా కన్నీటి సుడిగుండాలు.మానవ రక్తం ఏరులైపారుతున్నది. అయినా చలనం లేని ప్రపంచం చోద్యం చూస్తున్నది. మా వరకూ రాదులే అనుకుంటూ మొద్దునిద్దుర నటిస్తున్నది. అమెరికా సారథ్యంలోని నాటో హుంకరింపులు, అణ్వాయుధ బలిమితో రష్యా కవ్వింపులు వెరసి ఉక్రెయిన్ రణక్షేత్రంలో రక్తపుటేరులను పారిస్తున్నది. ఎవరి ప్రయోజనాలు వారికి ముఖ్యం. యుద్ధాల వలన వినాశనమే తప్ప ప్రపంచానికి ఒరిగేదేమీ లేదు. గతించిన చరిత్ర మిగిల్చిన గాయాల నుండి గుణపాఠాలు నేర్వకుండావివిధ దేశాలు అహంకారంతో యుద్ధమేఘాలను సృష్టించి ప్రజలను భయోత్పాతానికి గురి చేయడం క్షంతవ్యం కాదు. చిరుచినుకులే పెనువానగా మారి, మహాప్రళయానికి దారితీసినట్టు వివిధ దేశాల మధ్యనెలకొన్న చిన్నచిన్న తగాదాలు యుద్ధానికి దారితీసే పరిస్థితులు ఏర్పడడం ఆందోళనకరం. గతమంతా రుధిరంతో తడిసిన నేలంతా యుద్ధాల వలనకలిగే విలయాలకు సాక్షీభూతం. అయినప్పటికీ యుద్ధంవైపే మానవ పయనం మరుభూమికి మరో దగ్గర దారిలా అగుపిస్తున్నది.అమెరికా దురహంకారానికి అప్పటి సోవియెట్ యూనియన్ అడుగడుగునా అడ్డుపడేది. ప్రపంచ దేశాల మెప్పుకోసం ప్రజాస్వామ్యంవైపు పరిపాలన అంటూ అప్పటిసోవియెట్ సారథి మిఖాయిల్ గోర్బచేవ్ తీసుకొచ్చిన సంస్కరణలు సోవియెట్ యూనియన్‌ను విచ్ఛిన్నం చేశాయి. బైపోలార్ వరల్డ్ విచ్ఛిన్నమై అమెరికా నాయకత్వంలో యూనిపోలార్ వరల్డ్ ఆవిర్భవించింది. అయినా అమెరికా,రష్యాల మధ్య విభేదాలు అంతం కాలేదు.ఆధిపత్యపోకడలు అంతరించలేదు.ఒకప్పటి తన భూభాగమైన ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరాలని నిర్ణయించుకోవడాన్ని రష్యా జీర్ణించుకోలేకపోయింది. అమెరికా కుటీలనీతిని పరిపాలనా అనుభవం లేని జెలెన్‌స్కీ అర్థంచేసుకోలేదు.ప్రస్తుతంజరుగుతున్న ఉక్రెయిన్, రష్యాయుద్ధ బీభత్సం.ఈ యుద్ధంలో ఎవరు గెలిచినా నిజంగా ఓడింది ఉక్రెయిన్ మాత్రమే అవుతుంది. కుప్పకూలిన ఆర్థికవ్యవస్థ శిథిలమైన ఆకాశహార్మ్యాలు దెబ్బతిన్న ప్రజాజీవనం, ఇలా ఎటు చూసినా ఉక్రెయిన్ భారీమూల్యమే చెల్లించింది. ఉక్రెయిన్ పునర్నిర్మాణం ఇప్పట్లో సాధ్యంకాని పని. ఇకనైనా ప్రపంచం ఈ యుద్ధాలను నివారించాలి. నడుస్తున్నచరిత్రను ఒకసారి పరిశీలించుకోవాలి. ఉగ్రవాదం పేరుతో సామ్రాజ్య వాదకాంక్షతో ప్రస్తుతం ప్రపంచంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను గమనించి అప్రమత్తంగా మెలగాలి. ప్రపంచంలో మరోబలమైన దేశం చైనా కూడా సామ్రాజ్యవాద కాంక్షతో చెలరేగిపోతున్నది.ప్రస్తుతం భారత్‌పట్ల చైనా ప్రదర్శిస్తున్న మొండివైఖరి ఆక్షేపణీయం. ఇరు దేశాల నడుమ యుద్ధం కనుక సంభవిస్తే కలగబోయే విపత్కర



పరిణామాలు కేవలం ఇరుదేశాలకే కాదు యావత్ ప్రపంచ మానవాళి మనుగడకే శరాఘాతం.1956 నుంచి భారత్ చైనాల మధ్య సంబంధాలు క్షీణించడం ప్రారంభించాయి. భారత్,చైనా, మయన్మార్‌ల మధ్య కుదిరిన పంచశీల ఒప్పందానికి ఆరున్నరదశాబ్దాలు దాటింది.చైనాతో సత్సంబంధాలు మాత్రం నెలకొనలేదు. భారత్, చైనాల మధ్య సరిహద్దురేఖ వాస్తవాధీన రేఖను చైనా గౌరవించదు. చైనా కన్ను సియాచిన్ గ్లేసియర్‌పై ఉంది. లడఖ్‌లో చైనా కవ్వింపులు దేనికి సంకేతం? భారత ఈశాన్య రాష్ట్రాలపై చైనా కన్నుపడడం ఆక్షేపణీయం. అందువలనే భారత్ చైనా పట్ల కఠిన వైఖరి అవలంభిస్తున్నది. చైనా-మయన్మార్, ఇండియా, చైనాల మధ్య సంబంధాలు క్షీణించాయి. భారతదేశానికి, ఇతర దేశాలకు విదేశాంగ విధానాల్లో చాలా వ్యత్యాసం ఉన్నది. అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉండడం కూడా భారత్‌కు ప్రపంచంలో విశ్వసనీయత సంపాదించి పెట్టింది. అదే సందర్భంలో భారతదేశ శాంతి వచనాలు పరాయి పాలకులు అసమర్థతగా భావించారు. అయితేక్రమేపీ భారతదేశం కూడా ఈవాస్తవాన్ని గ్రహించి, దూకుడుగా ముందుకు సాగడం హర్షదాయకం.భారతదేశానికి ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఇతర దేశాలవల్ల పీడించబడ్డ వారికి ఆశ్రయం కల్పించిన నేపథ్యం ఉంది. బంగ్లాదేశ్ విమోచనలో కీలక భూమిక పోషించడంలోనూ,టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ఆశ్రయం కల్పించడంలోను, అప్పటి పాలస్తీనా నాయకుడు దివంగత యాసర్ అరాఫత్‌కు మద్దతు నివ్వడంలోను,ఎల్.టి.టి.ఇ దాడుల నుండి శ్రీలంకను కాపాడటంలోనూ భారతదేశం పోషించిన పాత్ర శ్లాఘనీయం. అయితే ఈ చర్య వలన భారత్‌కు జరిగిన నష్టం భర్తీ చేయలేనిది. ఇటీవల ఇజ్రాయిల్‌పై హమాస్ జరిపిన దాడి అమానుషం.ఈ విషయంలో భారత్‌తోసహా పలుదేశాలు ఇజ్రాయిల్‌కు అండగా నిలబడ్డాయి.మనదేశ ప్రయోజనాలను సైతంపక్కన పెట్టి, బలహీన దేశాల పట్ల భారతదేశం చూపించిన ఔదార్యం చరిత్రకు అందని త్యాగాల సమాహారం. చైనా అండ చూసుకుని, రెచ్చిపోయిన నేపాల్, పాకిస్థాన్‌లు ఇప్పుడు భారతదేశాన్ని స్తుతించడం 'అందితే జుట్టు అందకపోతే కాళ్లు' అన్న చందంగా ఉంది. భారతదేశం అణ్వస్త్ర దేశమైనప్పటికీ, మొదటగా తాను ఏదేశంపైనా అణ్వస్త్రాలను ప్రయోగించబోనని భారత్ స్వీయనియంత్రణ విధించుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ అడుగడుగునా భారత్ భద్రతకు ముప్పుగా మారిన పాకిస్థాన్‌తో ఎన్నో శాంతి ఒప్పందాలు కుదుర్చుకుంది.పాక్ పాలకులు అన్ని ఒప్పందాలను కాలరాస్తూ భారత్‌ను ఇబ్బందులకు గురిచేశారు. పంజాబ్ కాశ్మీర్‌లలో పాక్ దురాగతాలను చరిత్ర మరువరాదు. కాశ్మీర్ యువతను రెచ్చగొట్టి భారత్‌పై విద్వేషాలను రెచ్చగొట్టడం,జీహాద్ పేరుతో ఉగ్రవాదులను తయారు చేసి, ప్రజల ధన,మాన ప్రాణాలతో చెలగాటమాడిన పాక్ ప్రస్తుత పరిస్థితి అత్యంత ఘోరంగా ఉంది. దశాబ్దాల తరబడి భారత్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ చైనాతో అంటకాగడం వలన పాక్‌కు ఒనగూడిన ప్రయోజనం శూన్యం. పాక్ తాను నాశనమైనప్పటికీ భారత్‌ను అన్ని రకాలుగా ఇబ్బంది పెట్టాలనిప్రయత్నించింది. ఇప్పుడు ఆ దేశ ప్రజలే పాకిస్థాన్‌ను భారత్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేయడం గమనార్హం.కాగల కార్యం గంధర్వులే తీర్చినట్టుగా పాక్ ప్రజలే భారత్ వైపు నిలబడుతున్నారు. భారతదేశానికి పొరుగున ఉన్న శ్రీలంకలోకి అడుగుపెట్టాలని చైనా ప్రయత్నించింది. హిందూ సముద్ర జలాల్లో తిష్టవేసి భారత్ సమగ్రతను దెబ్బతీయాలని చైనా విశ్వప్రయత్నం చేసింది. శ్రీలంకను అప్పట్లో ముంచింది గతంలో ఎల్‌టిటిఇని అదుపుచేయాలనే నెపంతో శ్రీలంకలోకి అడుగుపెట్టడానికి యత్నించిన చైనాకు అప్పటి రాజీవ్ గాంధీ ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. రెండవ ప్రపంచ సంగ్రామం చివరిదశలో జపాన్ నగరాలైన హిరోషిమా నాగసాకి నగరాలు అణువిధ్వంసంతో అతలాకుతలమైపోయాయి. ఈనాటికీ అక్కడి ప్రజలు నాటి అణుయుద్ధ ప్రభావం నుండి కోలుకోలేదు.విధ్వంసం చేయడంసులభం. నిర్మాణమే కష్టం.గత ప్రపంచ యుద్ధాల అనుభవ సారాంశమిదే. ప్రస్తుత ప్రపంచ మనుగడ వివిధ దేశాల ముఖ్యంగా అగ్రరాజ్యాల విజ్ఞతపైనే ఆధారపడి ఉంది.సామ్రాజ్య విస్తరణకు, యుద్ధకాంక్షకు స్వస్తిచెప్పి, శాంతియుతమైన వాతావరణంలో సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతమైన, అరమరికలు లేని ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలి.యుద్ధతంత్రానికి స్వస్తి చెప్పి శాంతిమంత్రం జపించడమే ప్రస్తుత ప్రపంచసమస్యలకు,యుద్ధ నివారణకు ఏకైక సూత్రం. విద్వేషాలు రగిలి ఉన్మాదమే సామ్రాజ్యవాదమై గర్జిస్తే నింగినంటిన మానవఖ్యాతి మసకబారి మానవత్వం మోడుగామారుతుంది.గతకాలంలో జరిగిన యుద్ధఫలితాలు ప్రపంచానికి విషాదగేయాలను మిగిల్చాయి. చెడు ఫలితాలతో చేదు అనుభవాలను పాఠాలుగా నేర్పాయి. ఈ పాఠాలు గుణపాఠాలు కావాలి. భవిష్యత్తులో యుద్ధాలంటే భయోత్పాతం కలగాలి.ప్రపంచ శాంతి కోసం పాటుబడే మరో అంతర్జాతీయ వేదిక కావాలి. ●





# ఇజ్రాయెల్ దాడిలో హమాస్ వైమానిక దళాధిపతి హతం

## భూతలదాడులు పెరగడంతో హోరాహోరీ పోరు

**జెరుసలెం,అక్టోబరు 28:** హమాస్‌కు చెందిన వైమానిక దళ అధిపతి ఇస్సామ్ అబూ రుక్బే.. ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో హతమయ్యాడు. శుక్రవారం రాత్రి జరిగిన దాడిలో అతను చనిపోయినట్లు ఇజ్రాయెల్ పేర్కొన్నది. హమాస్ ఉగ్రగ్రూపుకు చెందిన డ్రోన్లు, ఏరియల్ వెహికల్స్, ప్యారాగ్లైడర్స్ ఏరియల్ డిటెక్షన్ సిస్టమ్స్‌ను అబూ రేక్బ మేనేజ్ చేసేవాడని ఇజ్రాయెల్ మిలిటరీ పేర్కొన్నది. అక్టోబర్ 7వ తేదీన అబూ ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన భీకర రాకెట్ దాడిలో అబూ రుక్బే కీలక పాత్ర పోషించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. రుక్బే ఆదేశాల ప్రకారమే హమాస్‌కు చెందిన పారాగ్లైడర్లు దక్షిణ ఇజ్రాయెల్ భూభాగంలోకి వచ్చినట్లు ఐడీఎఫ్ తెలిపింది. తమ రక్షణ దళాల పోస్టుపై డ్రోన్లతో దాడి చేసింది కూడా రేక్బేవల్లే అని ఇజ్రాయిల్ పేర్కొంది. అక్టోబర్ 14వ తేదీన జరిగిన దాడిలో హమాస్ ఏరియల్ ఫోర్స్ కుచెంది మాజీచీఫ్ మురాద్ అబూ హతమైనట్లు గతంలో ఐడీఎఫ్ పేర్కొన్న విషయం తెలిసిందే.

### 100 ఫైటర్ జెట్స్‌తో గాజాపై అటాక్

శుక్రవారం రాత్రి వంద ఫైటర్‌జెట్స్‌తో విరుచుకుపడింది. ఇజ్రాయెల్ హమాస్ టార్గెట్లను ధ్వంసం చేసింది. సుమారు 150 టార్గెట్లను పేల్చివేసినట్లు ఐడీఎఫ్ తెలిపింది. గాజాపై స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడి చేసింది. శుక్రవారంరాత్రి సుమారు 100ఫైటర్ జెట్‌తో అటాక్‌చేసినట్లు తెలుస్తోంది. హమాస్‌కు చెందిన వందలాది టార్గెట్లను ధ్వంసం చేశారు. సుమారు వంద ఫైటర్ జెట్స్‌తో అటాక్ చేశామని ఇజ్రాయెల్ ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్స్ బ్రి గేడర్ జనరల్ గిలాడ్ కీనన్ తెలిపారు. గాజా స్ట్రిప్‌లోఉన్న ఉత్తర భాగాన్ని ఇజ్రాయెల్ దళాలు లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. గ్రౌండ్ ఆపరేషన్‌కు చెందిన టెంపోను ఇజ్రాయిల్ ఆర్మీ పెంచుతున్నట్లు స్పష్టమవుతోంది. భారీస్థాయిలో పేలుళ్లు జరిగినట్లు ప్రత్యేక్ష సాక్ష్యులు చెబుతున్నారు.వైమానిక దాడితో కమ్యూనికేషన్ వ్యవస్థలన్నీ దెబ్బతింటున్నాయి.

### 200 హెలికాప్టర్లతో ఇరాన్ యుద్ధ విన్యాసాలు!

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మధ్య ఇరాన్ సైన్యం 200 హెలికాప్టర్లతో యుద్ధ విన్యాసాలు ప్రారంభించింది. ఇరాన్ మీడియా ఈ సమాచారాన్ని ప్రసారం చేసింది ముందు వెల్లడించింది. మధ్య ప్రాచ్యంలో యుద్ధ భయాలు మధ్యప్రణాళికా బద్ధంగా ఇరాన్‌కు చెంది ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ .. ఎన్ఎస్ హాన్‌లో రెండు రోజుల పాటు సైనిక విన్యాసాలను ప్రారంభించారు. ఇలార్ ఆర్మీ కమాండర్ ఒకరు ఇరాన్ ప్రభుత్వ మీడియాతో మాట్లాడుతూ' ఈ మాక్ డ్రిల్ వెనుక ఉన్న ఉద్దేశమేమిటో శత్రువులకు హెచ్చరిక చేయడమేనని అన్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ హమాస్ మధ్య యుద్ధంలో హమాస్‌కు ఇరాన్ బహిరంగంగా



మద్దతు ఇస్తోంది.ఇరాన్ సైన్యం యుద్ధ విన్యాసాలు చేపట్టిన నేపథ్యంలో ఇరాన్ విదేశాంగ మంత్రి హోస్సేన్ అమీర్ అబ్దుల్లా హియాన్ ఒక ప్రకటన విడుదల చేసి, ఇజ్రాయెల్‌కు బహిరంగ హెచ్చరిక జారీ చేశారు.' గాజాపై ఇజ్రాయెల్ తన యుద్ధ నేరాలను ఆపకపోతే, ఆ దేశం ఇతర కూటములతో కూడా పోరాడవలసిన దుస్థితికిచేరుకుంటుందని, అప్పుడు ఆదేశం ఎదుర్కొబోయే పరిస్థితులను ఆపడం అసాధ్యమని హెచ్చరించారు. కాగా ఇరాన్ హెచ్చరికలు మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసేలా ఉన్నాయని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అతిపెద్ద ఆస్పత్రి కాదు.. హమాస్ ప్రధాన కార్యాలయమూ అదే: ఇజ్రాయెల్ ఆరోపణ


గాజాలోని అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి.. హమాస్ ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రధాన కార్యాలయం గానూ ఉందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఉగ్రసంస్థ హమాస్ నెట్‌వర్క్‌ను నాశనం చేయడమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులకు పాల్పడుతోంది. పూర్తిస్థాయి భూతల దాడులకు సన్నాహకంగా కొన్ని రోజులుగా గాజాలోని లక్షిత ప్రాంతాలపై విరుచుకుపడుతోంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ సైన్యం ఐడిఎఫ్ కీలక విషయం వెల్లడించింది. గాజాలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి అయిన 'అల్-షిఫా' కేవలం హాస్పిటల్ మాత్రమే కాదని, అది హమాస్ ఉగ్ర కార్యకలాపాలకు ప్రధాన కార్యాలయంగా కూడా ఉందని ఆరోపించింది. దీనికి సంబంధించి నిఘా వర్గాల ఆధారిత ఓ యానిమేటెడ్ విడియోను ఎక్స్' వేదికగా విడుదల చేసింది. ఆస్పత్రి భవనం కింద భూగర్భంలో ఓ నివాసం ఉన్నట్లు వీడియోలో ఐడిఎఫ్ చూపించింది. గాజాలోని రహస్య ఉగ్రవాద స్థావరాలను బట్టబయలు చేస్తామని హెచ్చరించింది. మరోవైపు శుక్రవారం రాత్రి జరిపిన వైమానిక దాడుల్లో హమాస్ ఉగ్రవాది అబు రకాబా హతమైనట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. హమాస్ యుఎవిలు, డ్రోన్లు పారాగ్లైడర్లు, ఏరియల్ డిటెక్షన్, డిఫెన్స్‌కు అతడే బాధ్యత వహించినట్లు తెలిపింది. ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై జరిపిన దాడి ప్రణాళికలో అబురకాబా పాలుపంచుకున్నాడని, పారాగ్లైడర్‌లతో ఇజ్రాయెల్‌లోకి చొరబడిన ఉగ్రవాదులకు సూచనలు ఇచ్చాడని పేర్కొంది. ఇజ్రాయెల్ పోస్టులపై డ్రోన్ దాడులకూ బాధ్యత వహించినట్లు ఆరోపించింది.

ఇదిలా ఉండగా ఇంధనం, ఆహారం, విద్యుత్ కొరతతో అల్-షిఫా ఆస్పత్రిలో పరిస్థితులు దయనీయంగా మారాయి. వైమానిక దాడుల నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు గానూ పౌరులు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో ఆస్పత్రి కిక్కిరిసి పోయింది. ఇక్కడి ఇంక్యుబేటర్లలో ఉన్న శిశువుల విషయంలో ఎన్ఐసియు వైద్యులు ఆందోళన చెందుతున్నారు. ఇంక్యుబేటర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోతే అనేకమంది శిశువులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతున్నారు. వెంటనే అవసరమైన వైద్య సామగ్రిని పంపించాలని, లేదా భారీ విపత్తు ఎదురవుతుందని అల్-షిఫా ఆస్పత్రి వైద్యుడు నాసర్ బుల్బుల్ అన్నారు.

### ఇజ్రాయెల్‌తో భూతల పోరుకు సిద్ధమే : హమాస్

గాజాపై భూతల దాడులకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్న ఇజ్రాయెల్.. ఆ దిశగా క్రమంగా ముందడుగేస్తోంది. కొన్ని లక్ష్యాలపై ఇప్పటికే దాడిచేసింది. అయితే, ఇజ్రాయెల్ దాడులను తిప్పికొట్టేందుకు తాము కూడా పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని హమాస్ తాజా ప్రకటించింది.' హమాస్ మిలిటరీ విభాగంలోని అల్ కస్సామ్ బ్రిగేడ్లు, ఇతర బలగాలు.. ఇజ్రాయెల్ దూకుడును ఎదుర్కొనేందుకు, ఆ దేశ చొరబాట్లను భగ్నం చేసేందుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి. నెతన్యాహు, అతడి సైన్యం గాజాలో ఎటువంటి విజయాన్ని సాధించలేరు' అని పేర్కొంది.

# గాజాపై ఇజ్రాయెల్ దాడికి వ్యతిరేకంగా ఓటింగ్.. భారత్ దూరం




**న్యూయార్క్,అక్టోబరు 28:** గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న దాడికి వ్యతిరేకంగా ఐరాసలో ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైంది. హమాస్ ఉగ్రదాడితో ఇజ్రాయెల్ గాజాపై ప్రతిదాడులు చేస్తోంది. ఈ తీవ్ర ఘర్షణ వేళ మానవతా దృక్పథంతో తక్షణమే ఇరువర్గాల మధ్య సంధికి పిలుపునిస్తూ ఐక్యరాజ్యసమితిలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఎలాంటి అవరోధం లేకుండా గాజాకు మానవతా సాయం అందాలని అందులో పేర్కొన్నారు. అయితే ఈ తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. దానిలో హమాస్ దాడి గురించి ప్రస్తావన లేకపోవడమే భారత్ గైర్హాజరీకి కారణంగా కనిపిస్తోంది. మొత్తం 40 దేశాల మద్దతుతో జోర్డాన్ ఐరాస అత్యవసర ప్రత్యేక సెషలో ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.పౌరుల రక్షణ చట్టపరమైన మానవతా బాధ్యతలను సమర్థించడయ పేరిట తీసుకువచ్చిన ఈ తీర్మానం ఆమోదం పొందింది. 120 దేశాలు ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా, 14 దేశాలు వ్యతిరేకించారు. 45 దేశాలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, జపాన్, ఉక్రెయిన్,యూకే,ఓటింగ్‌కు దూరంగా ఉన్న దేశాల జాబితాలో ఉన్నాయి.జోర్డాన్ ప్రవేశపెట్టిన ఈ తీర్మాణంలో మిలిటెంట్ గ్రూప్ గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. దీనిని అమెరికా తీవ్రంగా ఖండించింది. చెడును విస్మరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓటింగ్‌కు ముందు అమెరికా మద్దతుతో కెనడా ఈ తీర్మానానికి సవరణ ప్రతిపాదించింది. ఆ పేరాను తీర్మానంలో చొప్పించాలని కోరింది.' అక్టోబర్7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిని, పౌరులను బందీలుగా చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అంతర్జాతీయ చట్టాలకులోబడి ఎటువంటి షరతులు లేకుండా బందీలను తక్షణమే విడుదల చేయాలి అని సవరణలో పేర్కొంది. ఆ ప్రతిపాదనకు భారత్‌తో సహా 87 దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి. 55 దేశాలు వ్యతిరేకించగా.. 23 దేశాలు దూరంగా ఉన్నాయి. అయతే ఆ సవరణకు మెజార్టీ రాకపోవడంతో దానిని తీర్మానంలోకి తీసుకోవడం వీలుపడలేదు. ఈ మేరకు ఐరాస 78వ సాధారణ అసెంబ్లీ అధ్యక్షుడు డాన్నిస్ ఫ్రాన్సిస్ వెల్లడించారు.

అక్టోబర్ 7న జరిగిన ఉగ్రదాడి దిగ్భ్రాంది కలిగించింది. దానిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మా ఆలోచనంతా బందీలుగామారి వారి గురించే ఎటువంటి షరతులు విధించకుండా ఆ తక్షణమ వాని విడుదల చేయాలని పిలుపునిస్తు న్నాం. ఉగ్రవాదం ప్రాణాంతకరమైంది. దానికి ఎలాంటి హద్దులు లేవు. ఇలాంటి ఉగ్రవాద చర్యలకు ఎలాంటి సమర్థన ఉండకూడదు. విభేదాలు పక్కన పెడదాం.ఉగ్రవాదాన్ని ఎమాత్రం సహించం అతాగే మానవతా సాయాన్ని స్వాగతిస్తున్నాం. దీనిని భారత్ కూడా తనవంతుసాయం అందించింది. శాంతి చర్చలకు అనుకూలమైన వాతావారణాన్ని సృష్టించే దిశగా కృషి చేయాలని కోరుతున్నాం. ఈ దిశగా సభ స్పష్టమైన సందేశాన్ని పంపుతుందని ఆశిసిస్తున్నాం అని ఐరాసలో భారత్ స్పష్టం చేసింది.

# గీతాప్రెస్ ట్రస్టీ బైజ్‌నాథ్ అగర్వాల్ కన్నుమూత

**లక్నో,అక్టోబరు 28:**గీతా ప్రెస్ ట్రస్టీ బైజ్‌నాథ్ అగర్వాల్ (90)కన్ను మూశారు. ఆయన 1950లో ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర్‌లోని గల గీతా ప్రెస్‌లో ట్రస్ట్‌లో చేరారు. నగరంలోని సివిల్ లైన్స్‌లో గల హరిఓమ్‌నగర్ నివాసముంటున్న బైజ్‌నాథ్ అగర్వాల్ శుక్రవారం తుది శ్వాస విడిచారు. బైజ్‌నాథ్ అగర్వాల్ మృతిపై యూపీ సీంఎ యోగి ఆదిత్యనాథ్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన తన



ట్విట్టర్(ఎక్స్) ఖాతాలో ఇలా రాశారు. గోరఖ్‌పూర్‌లోని గీతా ప్రెస్ ట్రస్టీ బైజ్‌నాథ్ అగర్వాల్ మరణం విచారకరం. గత 40 సంవత్సరాలుగా గీతా ప్రెస్‌కు ధర్మకర్తగా బైజ్‌నాథ్ వ్యవహరించారు. ఆయన జీవితం ప్రజా సంక్షేమానికే అంకితమయ్యింది. శ్రీరాముడు తన పాదాల చెంత ఆయన ఆత్మకు చోటు కల్పించాలని వేడుకుంటున్నానని' అన్నారు.

# యుపిలో 50యేళ్లు దాటిన పోలీసులకు రిటైర్మెంట్



**లక్నో,అక్టోబరు 28:**పోలీసుల రిటైర్మెంట్ యూపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 50ఏళ్లు దాటిన పోలీసుల నిర్బంధ పదవీ విరమణ కోసం స్క్రీనింగ్‌కు సంబంధిం ఉత్తర్వులు వెలువడ్డాయి. 50 ఏళ్లు నిండిన పోలీసుల ట్రాక్ రికార్డును పరిశీలించి, తప్పనిసరి పదవీ విరమణ చేయనున్నట్లు అందులో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పోలీసుల జాబితాను నవంబర్ 30లోగా ఇవ్వాలని సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.2023, మార్చి 31నాటికి 50 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సిబ్బందికి తప్పని సరిగా పదవీ విరమణ కోసం స్క్రీనింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని ప్రభుత్వం తన ఆదేశాలలో పేర్కొంది. 50ఏళ్లు పైబడిన పోలీసుల ట్రాక్ రికార్డును పరిశీలించిన తర్వాత, నిర్ణీత తేదీలోగా నిర్బంధ పదవీ విరమణ చేయాల్సిన పోలీసుల జాబితాను అధికారులు ప్రధానకార్యాలయానికి పంపించనున్నారు.తమ సర్వీసులో అవినీతికి పాల్పడినట్లు లేదా చెడు ప్రవర్తన ఉన్నట్లు తేలితే అతనిని రిటైర్ చేయనున్నారు. పోలీసుల స్క్రీనింగ్‌లో వారి వార్షిక కాన్ఫిడెన్సియల్ రిపోర్టును పరిశీలించనున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను మెరుగుపరిచే లక్ష్యంతో యోగి ప్రభుత్వం పని చేస్తోంది. కొన్నిరోజుల క్రితం పోలీసుశాఖ నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం లేని అధికారులు, ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో సమర్థవంతులైన వారికి బాధ్యతలు అప్పగించాలని సీఎం యోగి ఆదేశించారు.

# మాఫియా నేత ముక్తార్‌కు పదేళ్ల జైలు, రూ. 5 లక్షల జరిమానా

**ఘాజీపూర్ /లక్నో, అక్టోబరు 28:** మాఫియా నాయకుడి రాజకీయ నేతగా మారిన ముక్తార్ అన్సారీకి ఘాజీపూర్‌లోని ఎంపి-ఎమ్మెల్యే కోర్టు శుక్రవారం పదేళ్ల కారాగార శిక్ష విధించింది. దీంతోపాటు రూ. 5 లక్షల జరిమానాను అదనపు జిల్లా, సెషన్సు న్యాయమూర్తి అరవింద్‌కుమార్ విధించారు. అలాగే అన్సారీ ముఠా సభ్యుడైన సోనుయాదవ్‌కు అయిదేళ్ల జైలుశిక్షతోపాటు రూ. 2 లక్షల జరిమానా వేశారు. ఈ మేరకు ఘాజీపూర్ జిల్లా అదనపు ప్రభుత్వ న్యాయవాది నీరజ్ శ్రీవాస్తవ వెల్లడించారు. ఉపాధ్యాయుడైన కపిల్‌దేవ్‌సింగ్ హత్య, వ్యాపారి మీర్ హసన్‌పై హత్యాయత్నం ఘటనల్లో అన్సారీపై 2010లో కరంద పోలీసు స్టేషన్‌లో గ్యాంగ్‌స్టర్ల చట్టం కింద కేసు నమోదయింది.

# 18 మంది ప్రాణాలు తీసిన నరహంతకుడి మృతి

## 2రోజుల తర్వాత ఊపిరి పీల్చుకున్న స్థానికులు



**న్యూయార్క్,అక్టోబరు 28:** అమెరికాలో రెండు రోజుల క్రితం కాల్పుల ఘటనలో నిందితుడు రాబర్డ్ మృతి చెందాడు. అతడు ఆత్మహత్యచేసుకుని ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికాలోని మైన్ రాష్ట్రంలో ఇటీవ చోటుచేసుకున్న భీకర కాల్పుల ఘటన నిందుతుడు రెండు రోజుల తర్వాత శవమై కన్పించాడు. శుక్రవారం రాత్రి అతడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించి ధ్రువీకరించారు. దీంతో రెండు రోజుల గాలింపు ఆపరేషన్‌ను పోలీసు ముగించగా.. నిందితుడి మృతితో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి మైన్ రాష్ట్రంలోని లెవిస్‌టన్ కాల్పుల ఘటన చోటుచేసుకు విషయం తెలిసిందే. స్థానికంగా ఓ రెస్టారెంట్లో, టెన్‌పిన్ బౌలింగ్ వేదిక వద్ద జరిపిన కాల్పుల్లో కనీసం 18 మంది ప్రాణాలు కోల్పోయారు.13 గాయపడ్డారు. నిందితుడిని 40 ఏళ్ల రాబర్డ్‌కార్డ్‌గా గుర్తించారు. ఘటన తర్వాత రాబర్ట్ అక్కడి పరారయ్యాడు.దీంతో పోలీసులు అతడి కోసం గాలింపు చేపట్టారు. నిందితుడి వద్ద ఆయుధం ఉండటంతో మళ్లీ కాల్పులకు తెగబడే అవకాశం ఉందని పోలీసులు అనుమానించారు. లివిస్‌టన్ నుంచి లిస్బన్ వరకు ప్రజలు, వ్యాపారులు ఇళ్ల నుంచి బటయకు రావొద్దని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కాల్పుల సమయంలో నిందితుడి ఫోటోను విడుదల చేశారు. అతడు తుపాకీతో కన్పించాడు. దీంతో లెవిస్‌టన్, లిస్బన్ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. రెండు రోజులు నిద్రలేని రాత్రులు గడిపారు. ఈ క్రమంలోనే శుక్రవాం రాత్రి లిస్బన్‌లో ఓ రీస్లైకింగ్ సెంటర్ సమీపంలో ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు అతడు రాబర్డ్ కార్డ్ అని గుర్తిం బుల్లెట్ గాయాలతో మరణించనట్లు పోలీసులు తెలిపారు. అయితే, రాబర్ట్ అతహత్య చేసుకున్నాడా? అని మాత్రం స్పష్టత నివ్వలేదు. గతంలో కార్డ్ ఇదే రీస్లైక్లింగ్ సెంటర్‌లో కొంతకాలం పని చేసినట్లు పోలీసులు తెలిపారు. తాజా పరిణామాలపై మైన గవర్నర్ జానెత్ మిల్స్ స్పందిస్తూ రాబర్డ్ కార్డ్‌తో ఇక ఎవరికీ ముప్పు ఉండదని తెలిసి ఊపిరి పీల్చుకున్నాం అని అన్నారు. రాబర్డ్ గతంలో ఆర్మీ రిజర్వాయర్లు ఒక శిక్షణ కేంద్రలో ఆయుధ వినియోగ శిక్షకునిగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇంతకు ముందు గృహహింస కేసులో అరెస్టయి విడుదలయ్యాడని, మానసిక సమస్యలతో వేసివిలో రెండు వారాలపాటు చికిత్స పొందాడని తెలిపారు.

# ఒకే కుటుంబంలోని ఏడుగురు ఆత్మహత్య

## సూరత్‌లో విషాదం.., ముగ్గురు చిన్నారులు సైతం మృతి

### ఆర్థిక సమస్యలవల్లేనంటున్న పోలీసులు

**గాంధీనగర్, అక్టోబరు 28:** ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ఆత్మహత్య చేసుకున్నారు. మృతుల్లో ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. ఆ ఇంటిలో సూసైడ్ నోట్ లభించినట్లు పోలీసులు తెలిపారు. ఆర్థిక సమస్యల వల్ల ఈ కఠిన నిర్ణయం తీసుకుని ఉంటారని అనుమా నిస్తున్నారు. గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం ఉదయం అడాజన్ ప్రాంతంలోని అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నుంచి దుర్వాసన రావడాన్ని పొరుగువారు గమనించారు. తలుపుతట్టి బెల్ మోగించినప్పటికీ ఎవరూ స్పందించకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా, అక్కడకు చేరుకున్న పోలీసులు ఇంటి డోర్‌ను పగులగొట్టి లోనికి వెళ్లి చూశారు. అందులో నివసిస్తున్న కుటుంబం సామూహిక ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రహించారు. మృతులను 35 ఏళ్ల మనీష్ సోలంకి, 32 ఏళ్ల భార్య రీటా, పిల్లలు ఏడేళ్ల దిశ, అయిదేళ్ల కావ్య, మూడేళ్ల ఖుషాల్, మనీష్ తల్లిదండ్రులైన 65 యేళ్ల కాంతిలాల్ సోలంకి, 60యేళ్ల శోభనగా గుర్తించారు. కుటుంబంలోని ఆరుగురు వ్యక్తులు విషం తాగి చనిపోగా మనీష్ ఉరివేసుకున్నాడు. ఆర్థికసమస్యల వల్ల ఆత్మహత్య చేసుకున్నట్లుగా రాసి ఉన్న నోట్, విషం బాటిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఫర్నీచర్ వ్యాపారంతోపాటు కాంట్రాక్టర్‌గా పని చేస్తున్న సోలంకి ఆ అపార్ట్‌మెంట్ బిల్డింగ్‌లో నాలుగు ఫాట్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. చాలా కాలంగా కుటుంబంతో కలిసి ఉంటున్న అతడు చాలా మందికి డబ్బులు అప్పుగా ఇచ్చినట్లు చెప్పారు. దీపావళి పండుగ సమీపిస్తున్నందున డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశాడని, వారు ఇవ్వకపోవడంతో తన కుటుంబ సభ్యులకు విషం ఇచ్చి తర్వాత ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. అయితే ఆ ఫ్యామిలీ సామూహిక సూసైడ్‌కు కారణం ఏమిటన్నదానిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఈజిప్టులో ఘోరం.. ఒకదాన్నొకటి ఢీకొన్న కార్లు, బస్సులు: 32 మంది మృతి





**కైరో,అక్టోబర్ 28:** ఈజిప్టులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రాజధాని కైరోనుంచి అలెగ్జాండ్రియా నగరాన్ని కలిపే హైవేపై పలు కార్లు ఒకదాన్నినొకటి ఢీకొన్నాయి. ఈఘటనలో కనీసం 32 మంది మృతి చెందగా మరో 63 మంది గాయపడినట్లు ఈజిప్టు ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం. శనివారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. రహదారిపై మూడు ప్యాసింజ్ బస్సులు, 10కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో ఓ కారు నుంచి ఆయిల్ లీక్ అయి మంటలు చెలరేగాయి. చూస్తుండగానే అవి మిగతా వాహనాలకు వ్యాపించనట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో పలువురు వాహనాల్లోనే సజీవదహనమైనట్లు తెలిపారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయం చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషయమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు ఆందోళ వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.



# 51,000 మందికి నియామక పత్రాలను పంపిణీ చేసిన ప్రధాని

**న్యూఢిల్లీ,అక్టోబరు 28:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా కొత్తగా ప్రభుత్వ శాఖల్లోకి తీసుకున్న51,000 మందికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. శనివారంనాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వాఆర ఈ నియామక పత్రాలను ఆయన పంపిణీ చేశారు. రోజ్‌గార్ మేళా కింద ఇంత వరకు లక్షలాది మంది యువకులకు నియామక పత్రాలను అందజేసినట్లు ప్రధాని మోడీ ఈ సందర్భంగా మాట్లాడతూ అన్నారు. కొత్తగా ఉద్యోగాల్లో తీసుకున్న వారికి అభినందనలు తెలిపారు.కొత్తగా రిక్రూట్ అయిన వారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని సంభాషించారు. గత ఏడాది అక్టోబర్‌లో రోజ్‌గార్ మేళా ప్రారంభమైంది. కేంద్రం, ఎన్డీయే, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వీటిని ఆర్గనైజ్ చేస్తున్నారు. ఇంతవకు లక్షలాది మంది యువకులకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.

ఈ రోజు 50,000 మందికి పైగా ఉద్యోగాలు ఇచ్చాం. ఏటాదీపావళి పండుగ వస్తుంటుంది. ఈరోజు 50 వేలకుపైగా కుటుంబాల వారు ఈ నియామకపత్రాలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా దీపావళి పండుగకు ఏమాత్రం తక్కువ కాద్ను అని ప్రధాని అన్నారు.

# గురుద్వారాలో చోరీ చేశాడని వ్యక్తిని కొట్టిచంపిన స్థానికులు

**చండీగఢ్, అక్టోబర్ 28:** ఒక వ్యక్తి గురుద్వారాలో దొంగతనం చేసినట్లు జనం ఆరోపించారు. ఈ నేపథ్యంలో అతడిని కట్టేసి కొట్టి చంపారు. పంజాబ్‌లోని మోగా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 16న గురుసర్ మడి గ్రామానికి చెందిన కరమ్‌సింగ్‌ను కొందరు గ్రామస్తులు ఆసుపత్రిలో చేర్చారు. స్థానిక గురుద్వారాలో చోరీకి పాల్పడి పారిపోతుండగా తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. ఆ యువకుడు చికిత్స పొందుతూ మరణించాడు. అయితే గ్రామపెద్దలు, స్థానికుల ఒత్తిడితో కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, కరమ్‌సింగ్ మరణించిన పది రోజుల తర్వాత అతడిని కట్టేసి దారుణంగా కొట్టిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. స్థానికంగా ఇది కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఆ యువకుడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దీంతో ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. మరో 16 మంది పేర్లను కూడా చేర్చి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# రాజస్థాన్‌లో రూ.200కోట్లకు పైగా ఎన్నికల ఉచితాలు స్వాధీనం



**జైపూర్, అక్టోబరు 28:** రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 25న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మురం చేశారు. మూడు వారాల్లో సుమారు రూ.200 కోట్లకుపైగా ఎననఇనకల ఉచితాలకు సంబంధించిన డబ్బు, మద్యం, బంగారు ఆభరాణాలు వంటి వాటి స్వాధీనం చేసుకున్నారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిన అక్టోబర్ 9నుంచి రాజస్థాన్ పోలీ సులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఐటీ వికాస్ కుమార్ నేతృత్వంలో 12 మంది అధికారుల బృందాలతో స్టోర్మ్ క్లబ్‌ను' ఏర్పాటు చేశారు.



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
29 ఆదివారం, అక్టోబర్ 2023


## వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు, ఆదాయం రూ.16 లక్షలు

### ఈవో సత్యనారాయణ రాజు

**ఆత్రేయపురం, అక్టోబర్ 28( ప్రభాత వార్త )**



కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. స్వామివారికి 16 లక్షల 64 వేల 712 రూపాయలకు పైగా ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకుని గౌతమీ గోదావరి నదిలో స్నానాలు ఆచరించి, క్యూలైన్లో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు సౌకర్యార్థం ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్, కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, కే శారదాంబ శ్రీనివాస్, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది, సేవా కార్యకర్తలు భక్తులకు ఉచిత అన్న ప్రసాదాల పంపిణీ, త్రాగునీరు సరఫరా వసతుల కల్పనకు సహాయ సహకారాలు అందించారు. అలాగే ఆత్రేయపురం ఎస్సై బి వై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాడపల్లి గ్రామంలో ట్రాఫిక్ ను నియంత్రించి ఆలయం ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు.



# చంద్రబాబునాయుడుపై జగన్ వ్యక్తిగత కక్షసాధింపు!

-వ్యవస్థలను మేనేజ్ చేసి 50రోజులుగా జైల్లో పెట్టారు
-అవినీతికి పాల్పడ్డారని ఒక్క ఆధారమైనా చూపగలిగారా
-కంటిడాక్టర్ పై వత్తిడి తెచ్చి 24గంటల్లో రిపోర్టు మార్చేశారు
-అవినీతి చేసి, బాబాయిని చంపినోళ్లు బయట తిరగుతున్నారు
-ఏ తప్పూ చేయని చంద్రబాబు నాయుడును జైలులో పెట్టారు
-ములాఖత్ అనంతరం విలేకరులతో యువనేత నారా లోకేష్



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 28 (ప్రభాతవార్త):**

చంద్రబాబునాయుడును జైలులో బంధించి 50రోజులైంది. ఏ తప్పు చేయకపోయినా వ్యవస్థలను మేనేజ్ చేసి ఆయనను ప్రజలమధ్యకు రాకుండా చేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవేదన వ్యక్తంచేశారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబునాయుడుతో ములాఖత్ అనంతరం యువనేత లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ... గతంలో రాజకీయ కక్ష సాధింపు చూశాం, ఇప్పుడు వ్యక్తిగత కక్షసాధింపులు ఇప్పుడు చూస్తున్నాం. వ్యక్తిగత కక్షతో జగన్ తోపాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు చంద్రబాబును చంపేస్తామని చెప్పడం ఎపి ప్రజలు చూస్తున్నారు. అనంతపురంలో ఎంపి స్టేట్మెంట్ చూశాం, జైలులోనే చనిపోతారని చెబుతున్నారు. కేసుకు ఎలాంటి సంబంధం లేని మా తల్లిని జైలుకు పంపుతామని మహిళామంత్రి స్టేట్ మెంట్ ఇచ్చారు. వారి స్టేట్ మెంట్లను చూశాక చంద్రబాబు భద్రతపై మాకు సందేహాలు ఉన్నాయని లోకేష్ అన్నారు. గత 50రోజులుగా ఒక్క ఆధారమైన ప్రభుత్వం బయటపెట్టిందా ఇదంతా వ్యవస్థల మేనేజ్ మెంట్ గాక మరేమిటి ప్రభుత్వం చంద్రబాబుగారిని జైలులో ఉంచడానికి పదేసి కోట్లు లాయర్లకు ఖర్చు పెడుతోంది. ముకుల్ రోహత్గీతో వారంవారం వాయిదాలు అడుగుతూ బెయిల్ రాకుండా జాప్యం చేస్తున్నారు, ప్రభుత్వంలో పిపిలు, ఎజిపిలుగా పనిచేసిన వారు జగన్ కేసులు వింటున్నారు, మాకు సందేహాలు ఉన్నాయి. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో గరిష్టంగా ఒక వ్యక్తి 38రోజులు రిమాండ్ లో ఉన్నారు, ఏ ఆధారం లేకుండా చంద్రబాబునాయుడును 50రోజులుగా రిమాండ్ లో ఉంచడం వ్యవస్థల మేనేజ్ మెంట్ కాదా అని ప్రశ్నించారు.

**దమ్ముంటే ఆధారాలు బయటపెట్టండి**

ఈ ప్రభుత్వానికి చాలెంజ్ చేస్తున్నాం, దమ్ముంటే ఆధారాలు బయటపెట్టండి. అన్నింటికీ సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. 50రోజులుగా మీరు పీకింది ఏమిటి స్కిల్ డెవలప్ మెంట్, ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగ్ రోడ్డులో ఒక కొత్త ఆధారమైనా బయటపెట్టారా స్కిల్ డెవలప్ మెంట్ చైర్మన్ అజయ్ రెడ్డి అన్ని సెంటర్లు నడుస్తున్నాయని చెప్పారు. మొదటినుంచి మేం చంద్రబాబు ఏ తప్పు చేయ లేదనే చెబుతున్నాం. మా అకౌంట్లు కూడా ప్రజల మధ్య పెట్టాం, 50రోజులుగా ఏంపీకారని ప్రశ్నిస్తున్నాం. వ్యవస్థలను మేనేజ్ చేసి 15ఏళ్లు సిఎంగా, 15ఏళ్లు ప్రతిపక్షనేతగా పనిచేసిన వ్యక్తిని జైలులో బంధించడం అన్యాయం. మా తల్లి నిజం గెలవాలని ప్రజల్లోకి వెళితే మా తల్లిని కూడా జైలుకు పంపాతామని అనడం వ్యక్తిగత కక్షసాధింపు కాకపోతే మరేమిటి మాకు గానీ, కుటుంబసభ్యులకు స్కిల్ డెవలప్ మెంట్ లో ఎలాంటి పాత్రలేదు, చంద్రబాబు ఎలాంటి అవినీతి చేయలేదు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టులో 2.13లక్షలమందికి శిక్షణ ఇచ్చింది నిజం, 85వేలమందికి ఉద్యోగాలు ఫైబర్ గ్రిడ్ లో 10లక్షల కనెక్షన్లు ఇచ్చింది నిజం, ఏటా వందకోట్ల టర్నోవర్ చేసే ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టు ఏర్పాటు నిజం. నాలుగేళ్లలో ఒక్కసారి ఐటి రిటర్న్స్ స్క్రూటినీ జరగలేదు, మేం నిజాయితీగా ఉన్నామని లోకేష్ ముక్తకంఠంతో చెప్పారు.

న్యాయపోరాటం కొనసాగిస్తాం

వ్యవస్థలను మేనేజ్ చేసే మా నాయకుడ్ని బంధిస్తే ఊరుకోం, న్యాయపోరాటం చేస్తాం. 17ఎ పై జడ్జిమెంట్ రిజర్వ్ అయింది ఉంది. రాబోయే రెండువారాల్లో 17ఎపై జడ్జిమెంట్ వస్తుంది, అందుకోసం వేచిచూస్తున్నాం. వ్యవస్థలను మేనేజ్ చేశారుకనుకే చంద్రబాబు జైలులో ఉన్నారు, నేను సూటిగా అడుగుడున్నా, మేనేజ్ చేయకపోతే పదేళ్లుగా లక్షకోట్ల అవినీతి చేసిన జగన్ పదేళ్లుగా బెయిల్ పై ఎలా బయట ఉన్నారు, బాబాయి హత్యకేసులో అవినాష్ ఎలా బయట తిరుగుతన్నారు, సిబిఐ అరెస్టు చేయడానికి వస్తే ఎందుకు అడ్డుకున్నారు తప్పులు చేసిన, అవినీతినిచేసిన వ్యక్తి రోడ్లపై హాయిగా తిరుగుతాడు, బాబాయిని గొడ్డలితో చంపిన వ్యక్తి రోడ్లపై తిరుగుతాడు, మైనింగ్ దోచేసిన పాపాల పెద్దిరెడ్డి వ్యక్తి బయట ధైర్యంగా తిరుగుతారు, ఇదంతా వ్యవస్థలను మేనేజ్ చేయడం గాక మరేమిటని ప్రశ్నించారు.

కంటిడాక్టర్ రిపోర్టు ఎలా మారిపోయింది

బాబుగారికి నెలలోగా ఆపరేషన్ చేయాలని ఒక రిపోర్టులో ఉంది, అదే అప్తాల్మాలిజిస్ట్ తొందరేం లేదని మరో రిపోర్టులో ఉంది. 24గంటల్లో ఆప్తాల్మాలజిస్ట్ ఎలా మనసు మార్చుకున్నారు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారనడానికి ఇంకా ఎన్ని ఆధారాలు కావాలి ఈ ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయాం, పరీక్షలపేరుతో ఏం చేస్తుందోనన్న భయం మాలో ఉంది. దక్షిణ భారతదేశంలో ఎన్ఎస్ జి రక్షణలో ఉన్నఒకే ఒక వ్యక్తి చంద్రబాబు నాయుడు, ప్రతిపక్షంలో ఉన్నా ఆయనకు కేంద్రం ఆయనకు రక్షణ కల్పించింది. చంద్రబాబును చంపుతామని మావోయిస్టులు లేఖ రాశారు, జైలులో డ్రోన్లు ఎగురుతున్నాయి, గంజాయి సరఫరా జరుగుతోంది, ఇంత జరుగుతుంటే భద్రతపై సందేహం ఉండదా డిఐజి, డిజి, హెూంమంత్రిని సూటిగా ప్రశ్నిస్తున్నా, బాబుగారి విజువల్స్ ఎలా బయటకు వచ్చాయి దానికి సమాధానం చెప్పమనండి. సీల్డ్ కవర్ ప్రజల్లో పెట్టమనండి అని లోకేష్ సవాల్ విసిరారు.

**అంతా ప్యాలెస్ బ్రోకర్ సజ్జల నేతృత్వంలోనే**

ప్యాలెస్ బ్రోకర్ నాయకత్వంలోనే అంతా జరుగుతోంది. ఆయన డిజి, డిఐజిలకు ఎలా సమీక్ష చేస్తారు, అందుకే మేం కాల్ డేటా అడుగుడున్నాం, తప్పు చేయకపోతే కాల్ డేట్ ఇవ్వడానికి ఎందుకు భయం ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారో తెలిసిపోతుందని భయమా చంద్రబాబు 6కిలోలు బరువుతగ్గిన మాట వాస్తవం, 72 ఉండేవారు, 66కిలోలకు తగ్గారు, ఆయన రెగ్యులర్ గా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటారు, ఆయనకు గుండె సంబంధిత సమస్య ఉన్న మాట వాస్తవం. చంద్రబాబు నాయుడు నంద్యాలలో ప్రజలమధ్య భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఉంటే ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసింది. జైలు అధికారులకు స్వేచ్ఛ ఉన్నట్లుగా కన్పించడం లేదు, మేం ములాఖత్ కు వెళ్లాక అధికారికి పదిసార్లు ఫోన్లు వచ్చాయి. ఈ ప్రభుత్వ పర్యవేక్షణలో మేం వైద్య పరీక్షలకు సిద్ధంగా లేము, మాకు నమ్మకం లేదు. సొంత బాబాయిని చంపినోడు, చెల్లిని మెడబట్టి బయటకు గెంటేసినవాడు ఈ ముఖ్యమంత్రి, ఆయనను ఎలా నమ్ముతామని లోకేష్ అన్నారు.

## రీసర్వేలో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను సకాలంలో పూర్తిచేసేందుకు చర్యలు:

### కలెక్టర్ డా.మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**



గృహ నిర్మాణ ప్రక్రియలో స్టేజి కన్వర్షన్ ప్రాధాన్యత ఇస్తూ రెండో దశ లో చేపట్టిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసే దిశలో చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు.శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎస్ జవహర్ రెడ్డి విజయవాడ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ లతో ఎమ్ ఎస్ ఎం ఈ, హౌసింగ్, రెవెన్యూ రీ సర్వే, జాతీయ రహదారులు, వ్యవసాయం, పంచాయతీ రాజ్ లో ప్రాధాన్యత భవనాలు,ఉపాధిహామీ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.స్థానిక కలెక్టరేట్ దృశ్య శ్రవణ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత జిల్లా ప్రగతి పై వివరాలు తెలియచేస్తూ, మూడోవదశ రీ సర్వే ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయి అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, తొలి రెండు దశల్లో రీ సర్వే లో ఎదుర్కొన్న పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు జల్ జీవన్ మిషన్ కింద 404 పనులకు రూ.164.34 కోట్ల తో 1,63,070 కనెక్షన్స్ ఇచ్చే పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ప్రతి గ్రామంలో నీటి లభ్యత కింద 39 గ్రామాల్లో నూరుశాతం లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు. ఉపాధిహామీ పంచాయతీ రాజ్ పనుల్లో భాగంగా 373 గ్రామ సచివాలయ భవనాలకు గాను 286 పూర్తి చేశామని, 347 అర్భికేలకు గాను 238 భవనాలు, 258 వైయస్ఆర్ హెల్త్ క్లినిక్స్ కుగాను 144 పూర్తి చేసినట్లు తెలిపారు. వ్యవసాయ రంగం పై సమీక్ష లో 3,22,959 ఏకకరాలకి గాను 3,15,860 ఈ కేవైసి పూర్తి చేసినట్లు, 97.80 శాతం లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు. పిఎం కిసాన్ యోజన కింద అర్హత కలిగిన 97,359 మందికి గాను 96,029 ఈ కేవైసి పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో 100 శాతం ఈ పంట నమోదు చేశామన్నారు. ఉపాధి హామీ పథకం, స్వమిత్వ, రీ సర్వే, తదితర అంశాలపై ప్రధాన కార్యదర్శి కలెక్టర్ల కు పలు సూచనలు చేశారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ భవన నిర్మాణాలకు చెంది 53 చోట్ల స్థలాలు గుర్తించడం జరిగిందన్నారు. తదుపరి దశలో ఆయా భవన నిర్మాణాలకు చెందిన కార్యాచరణ ప్రణాళిక లను సిద్దం చేసుకోవాలని పేర్కొన్నారు. మూడోవదశ రీ సర్వే ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయి అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, సరిహద్దు రాళ్ల ఏర్పాటు కు చెందిన క్షేత్ర స్థాయి రెవెన్యూ అధికారులు , సర్వే సిబ్బంది సమన్వయంతో పూర్తి చెయ్యాలని పేర్కొన్నారు. హౌసింగ్ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు వారం వారం లక్ష్యాలను ఇవ్వడం జరిగిందని, రెండో దశలో 19253 ఇళ్ళకి గాను ఈ వారం 2467 స్టేజ్ కన్వర్టింగ్ లక్ష్యాలను ఇవ్వడం జరిగిందని, 73 ఇళ్ళ నిర్మాణాలు లక్ష్యం కాగా 96 ఇళ్లను పూర్తి చేశారన్నారు. స్టేజ్ కన్వర్షన్ పై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, ఎస్ ఈ ఎస్ బి వి ప్రసాద్, ఆర్డ్ల్యుఎస్ ఎస్ ఈ డి. బాల శంకర్ రావు, వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, డ్వామా పిడి పి. జగదాంబ, డిపివో జేవి సత్యనారాయణ, డిసివో వై. ఉమా మహేశ్వర రావు, పశు సంవర్ధక అధికారి డా ఎస్ జీ టి సత్యగోవింద్, హౌసింగ్ పిడి జి. పరశురామ్, ఇతర అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోలీస్ శాఖపై అవగాహన కల్గి ఉండాలి ...

### ఓపెన్ హౌస్ అమర్ ఉత్సవాల్లో ...

### జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్. ..

**అమలాపురం టౌన్, అక్టోబరు 28 ప్రభాతవార్త.**

అమలాపురం డిఎస్పీ కార్యాలయం ఆవరణలో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ ఓపెన్ హౌస్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ శాఖ పై అవగాహన కల్పించే విధంగా పలు అంశాలను పిల్లలకు వివరించా మన్నారు. తుపాకీ ఉపయోగించే విధానం, బుల్లెట్స్ ఉపయోగం, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీమ్ పని తీరు, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ నిబంధనలు తదితర విషయాలు తెలిపామన్నారు. ఈ అమర వీరుల కార్యక్రమాలను ఈ నెల 21 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమం లో అమలాపురం సి వి రామన్, విద్యానిధి స్కూల్, జిల్లా పరిషత్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్ లో ఏఎస్ పి ఖాదర్ బాషా, అమలాపురం డిఎస్పీ అంబికా ప్రసాద్, అర్మడ్ డిఎస్పీ విజయ సారధి, సి ఐ లు క్రాంతి కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ తప్పుడు ప్రచారాలు ప్రజలు నమ్మవద్దు

### - రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు

**రావులపాలెం (కొత్తపేట)అక్టోబర్ 28, (ప్రభాతవార్త) :**



వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు పెంచేసిందని టీడీపీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, ప్రస్తుతం దేశం మొత్తం విద్యుత్ ఛార్జీలు పెరిగాయని రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు స్పష్టం చేసారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో శనివారం ఆయన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డితో కలిసి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కొత్తపేట మండలం గంటి గ్రామంలో రూ. 1.32 కోట్లతో నిర్మించిన నాలుగు వాటర్ ట్యాంకులు, పైప్ లైన్లను ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. రూ.90 లక్షలతో నిర్మించిన గంటి - పల్లిపాలెం రోడ్డు, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు గతంలో కన్నా ప్రస్తుతం విద్యుత్ ఛార్జీలు పెరిగాయని, ఎక్కువ మొత్తంలో బిల్లులు వస్తున్నాయని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై మంత్రి ప్రసాదరావు మాట్లాడుతూ గతంలో కన్నా విద్యుత్ వినియోగం బాగా పెరిగిందని, అయితే మన రాష్ట్రంలో విద్యుత్ వినియోగానికి తగినంత ఉత్పత్తి లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం బయట రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసి ప్రజలకు అవసరాలు తీరుస్తుందన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి ఉందని, టీడీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి, అముడా ఛైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, వైసీపీ మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత రావులపాలెంలో మంత్రి ధర్మాన ప్రసాదరావుకు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రావులపాలెం సెంటర్ లో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమసుందరరెడ్డి విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఏపీ కి జగనే ఎందుకు కావాలి

## గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేసినందుకు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 28 ప్రభాతవార్త**

ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే సంస్థగత కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించిందని, ప్రతిష్టాత్మంగా పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం జిఎన్ఆర్ ,కళ్యాణమండపం.. కడియం లో నిర్వహించారని రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ మరియు రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ చెప్పారు. ఏపీలో వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రతిష్టాత్మకంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఏపీకి జగనే ఎందుకు కావాలి అంటూ విస్తృత స్థాయిలో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని చందన నాగేశ్వర్అధ్యక్షత జరిగిన ఈ కర్యక్రమంలో చందన మాట్లాడుతూ ఏపీ కి జగనే ఎందుకు కావాలి అంటే..స్కామ్ లు లేని పారదర్శక పాలన చేస్తున్నందుకు.. అవినీతి, లంచాలు లేకుండా అర్హులకు పింఛన్లు అందిస్తున్నందుకు అని చెప్పాలన్నారు.మన జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన ఈ నాలుగున్నర ఏళ్లలో ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టారన్నారు.పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు.ముఖ్యంగా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేశారన్నారు.గ్రామ, వార్డు సచివాలయాలు ప్రజలు ముంగిటకు తీసుకొచ్చారని, గ్రామీణ ప్రాంతాల్లో 92 శాతం, పట్టణ ప్రాంతాల్లో 87 శాతం కుటుంబాలకి మంచి చేసినందుకు..అందుకే ఏపీ కి జగనన్న కావాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే అంశానికి సంబంధించి ప్రచార కార్యాచరణను ఆయన వివరించారు. పార్టీ కేంద్ర కమిటీ పంపించిన వీడియోని ప్రదర్శించి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వివరించారు.ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గిరిజాల వీర్రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి తడాల చక్రవర్తి, కడియం మండల ప్రెసిడెంట్ స్టాలిన్, డాక్టర్ వెంకటాచలం మాజీ సర్పంచ్, బడుగు ప్రశాంత్ కుమార్ ఏపీ స్టేట్ ఎస్సీ సెల్ సెక్రెటరీ, హరిచంద్ర ఎంపీటీసీ, తోకల శ్రీనువాసు. వైసీపీ ముఖ్య నాయకులు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు , సంగీత సూరిబాబు, ఎండిఎస్ భాష, కట్ట జమీందారు, అయినవిల్లి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, తోట శ్రీనివాస్, వాడపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# రాత్రి వేళల్లో గ్రామాల్లో పోలీస్ ప్రత్యేక నిఘా: ఎస్ఐ శ్రీను నాయక్

**కొత్తపేట రూరల్ అక్టోబర్ 28 ప్రభాతవార్త**

కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలంలోని అన్ని గ్రామాల్లో రాత్రి వేళల్లో పోలీసుల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆలమూరు ఎస్సై ఎల్ శ్రీను నాయక్ వెల్లడించారు. శనివారం తెల్లవారుజామున సుమారు రెండు గంటల ప్రాంతంలో ఆయన గ్రామాల్లో పర్యటించారు. ద్విచక్ర వాహనాలపై తిరుగుతున్న కొందరిని ఆపి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి కారణాలు లేకుండా రాత్రి వేళల్లో తిరిగితే చట్టం తన పని తాను చేసుకు పోతుందని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చేవారు తగిన కారణాలు చెప్పాలని అన్నారు. వాహనాలకు సంబంధించిన రికార్డు పోలీసులు వారు అడిగిన తక్షణం వారికి సూపి పోలీసులు సహకరించాలని అన్నారు. కొత్తూరు సెంటర్, జొన్నాడ, మడికి నుండి జొన్నాడ వరకు జాతీయ రహదారిపై నిరంతరం నిఘా ఉంచామని తెలిపారు.

# సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కొత్తపేట రూరల్ అక్టోబర్ 28 ప్రభాతవార్త**




ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేలా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు పనిచేస్తున్నాయని, వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జాన్ లింకన్, డిప్యూటీ తాసిల్దార్ జానకి రాఘవ అన్నారు. ఆలమూరు మండలం మడికి ఎంపీపీ పాఠశాల ఆవరణలో జగనన్న సురక్ష వైద్య శిబిరం ఉప సర్పంచ్ పడమటి సుజాత అధ్యక్షతన నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా మందికి తమ శరీరంలో ఏఏ రోగాలు ఉన్నాయో తెలియదని, రక్త పరీక్షలు చేస్తేనే కొన్ని రోగాలు బయటపడతాయని బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు ఈ కోవకు చెందినవన్నారు. ఈ వైద్య శిబిరం ద్వారా ప్రతి ఇంటికి వైద్య ఆరోగ్య సిబ్బంది వాలంటీర్లు నేరుగా వచ్చి రక్త పరీక్ష నిర్వహించడం ద్వారా వారికి ఏ రకాల జబ్బులు ఉన్నాయో తెలుసుకొని వెంటనే వారికి చికిత్సను ప్రారంభించి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష దోహద పడుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో చొప్పెల్ల పీహెచ్‌సీ వైద్యురాలు సువర్చలాదేవి, మల్లికార్జున రావుతో పాటు గైనిక్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాలిటీల నుంచి ఇద్దరు చొప్పున వైద్యులు తమ వైద్య సేవలను అందిస్తున్నారని అన్నారు. ఈ క్యాంపులో 14 రకాల వైద్య పరీక్షలతో పాటు 172 రకాల మందులను అందుబాటులో ఉంచి రోగులకు అందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక నాయకులు పడమటి రాంబాబు, మల్లిమొగ్గలు చిన్న మాట్లాడుతూ గత పరిపాలనలో ఏ ప్రభుత్వము ఈ స్థాయిలో నేరుగా వైద్య శిబిరాలను నిర్వహించలేదని, ప్రజలకు ఆర్థిక భారం తగ్గించేలా స్పెషలిస్టు వైద్య సేవలు గడప వద్దకే రావటం స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార స్టాల్ ను ఆయా అంగన్వాడి కార్యకర్తలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చెల్లబోయిన ముసలయ్య, వీఆర్వోలు సూర్యప్రకాష్ రావు, జ్యోతి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 136 మంది రైతులు ఇకెవైసీ చేయించుకోవాలి : పి రమేష్ నాయుడు.

**రాజవొమ్మంగి, అక్టోబర్ 28, ప్రభాతవార్త.**



అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్, రాజవొమ్మంగి మండలంలో 136 మందికి చెంది సాగు చేసిన 510 ఎకరాలు పంటల వివరాలు ఇకెవైసీ నమోదు చేసుకోవాల్సి ఉందని మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్ నాయుడు తెలిపారు. కింద్రలో జరిగిన కార్యక్రమంలో రమేష్ నాయుడు మాట్లాడుతూ మండలంలో 3,982 రైతులు 11,022 ఎకరాల్లో వివిధ పంటలను గుర్తించి నమోదు చేయడం జరిగిందన్నారు. కాని 3,846 రైతులకు సంబంధించిన 10,512 ఎకరాల పంటలు మాత్రమే ఇకెవైసీకి నమోదు జరిగిందన్నారు. ఇకెవైసీ నమోదు వివరాలు ప్రతి రైతు భరోసా కేంద్రాల్లో నోటీసు బోర్డులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యంతరాలు ఉంటే రైతులు నేరుగా తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో కింద్ర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీపీని పరామర్శించిన ఎమ్మెల్యే కొండేటి..

**అంబాజీపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త..**



డెంగీ ఫీవర్ తో బాధపడుతున్న ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావును ఎమ్మెల్యేకొండేటి చిట్టిబాబు పరామర్శించారు. అంబాజీపేట పెద్దవీధిలో ఉన్న సాయికృష్ణచిల్డ్రన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అంబాజీపేట ఎంపీపీ వెంకటేశ్వరరావును ఎమ్మెల్యే చిట్టిబాబు శనివారం పరామర్శించారు.ఆయన వెంట వైఎస్సార్సీపీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు, తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

## ఓటమి భయంతో దొంగ ఓట్లను నమోదు చేయిస్తున్న జగన్ రెడ్డి:కొండబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

ఓటమి భయంతో దొంగ ఓట్లు వేయించుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా నేతలు పెద్ద ఎత్తున దొంగ ఓట్లు నమోదుకు కుట్రలు పన్నుతున్నారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శనివారం కాకినాడ సిటీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి కొండబాబు, నియోజకవర్గ పరిశీలికులు నాగిడి నాగేశ్వరరావు, మల్లిపూడి వీరు పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం చంద్రబాబు అక్రమ అరెస్టు, వైకాపా ప్రభుత్వం వైఫల్యాలు, భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలు, ఓటర్ వెరిఫికేషన్, తదితర కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఒక్క ఓటుతోనే పార్టీలు, అభ్యర్థుల భవితవ్యాలు తారుమారు అవుతాయని, అలాంటిది రాష్ట్రంలో 27లక్షల అనుమా నాస్పద ఓట్లను గుర్తించడం జరిగిందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల క్రతువుకు ఆయువుపట్టులాంటి ఓటర్ల జాబితాలో ఇన్ని అక్రమాలు, లోపాలు ఎన్నడు చోటు చేసుకోలేదని, వైసీపీ ప్రభుత్వంలో ఓటుహక్కు పొందడం, ఉన్న ఓటుహక్కును కాపాడుకోవడం కూడా సగటు పౌరుడికి తలకు మించిన భారంగా మారిందని, తటస్థులు, విపక్షాల మద్దతుదారుల ఓట్లను తొలగించ డానికి వైసిపి నాయకులు కాకినాడ నగరంలో అడ్డగోలుగా ఫామ్-7 దరఖాస్తులు సమర్పిస్తున్నారని ఆధారాలతో సహా తెలుగుదేశం పార్టీ ఫిర్యాదు చేస్తున్నా అధికార యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, దొంగ ఓట్ల కట్టడిపై పార్టీ శ్రేణులంతా బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, నవంబరు 1 నుంచి 45 రోజులపాటు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి, బూత్ స్థాయిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను, ఎమ్మెల్యే అవినీతిని, ప్రజలకు వివరిస్తూ, రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ అమలు చేయబోయి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరుగుతుందని, ప్రజా సంక్షేమ పాలన తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలిపారు.

నియోజకవర్గ పరిశీలకులు నాగిడి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన చంద్రబాబు ఏనాడు తప్పు చేయరని, ఆ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా చివరకు నిజమే గెలుస్తుంది నిప్పులా నిలుస్తుందని, ఓటు అనే ఆయుధంతో రాబోయే ఎన్నికల్లో వైకాపాకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పలివెల రవి, నృసింహదేవర విశ్వనాథం, గదులు సాయిబాబా, తుమ్మల రమేష్, అంబటి చిన్న, ఒమ్మి బాలాజీ, చింతా పేర్రాజు, పంతాడి రాజు, చొల్లంగి వీరబాబు, గుజ్జు లక్ష్మణరావు, తుమ్మల సునీత, మీసాల సునీత, బంగారు సూర్యావతి, హెూతా రవి, గెద్దం పూర్ణ, మేడిశెట్టి చిన్ని, చింతలపూడి రవి, పాలిక నాని, మల్లాడి చిన్న, బొచ్చా దాసు, ఆమన్ జైన్, జొన్నాడ వెంకటరమణ, నీలకాయలు సన్నీ, అరదాడి శివ, గోరుసు దుర్గారావు, ఏరిపిల్లి రాము, వడిసేల దాలమ్మ, మూగు చిన్ని, తిరుదు ఎల్లయమ్మ, వల్లెపు సౌజన్య, కోదూరు పెద్ద, గుర్రాల శ్రీనివాస్, అమలకంటి బలరాం, రెడ్డనం సత్తిబాబు, పొంగా బుజ్జి, గుమ్మల్ల చిన్నా, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రజలందరికీ ఉపయోగకరం.

**మామిడికుదురు.అక్టోబర్28 ప్రభాతవార్త.**



జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రజలందరికీ ఉపయోగకరమని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. మామిడికుదురు మండలం మొగలికుదురు సచివాలయ పరిధిలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు.ఈ సందర్భంగా పలు విభాగాల్లో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులతో సంప్రదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ కశిరెడ్డి అంజిబాబు, సర్పంచ్ కడి అరుణ కుమారి, జక్కంపూడి వాసు,కడి శ్రీను,ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ శరణ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా కంకిపాటి.

**మామిడికుదురు.అక్టోబర్28 ప్రభాతవార్త.**



భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చారాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా కంకిపాటి సుబ్బారావు ను బిజెపి రాష్ట్ర పార్టీ నియమించింది.గతంలో ఆయన జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడుగా, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా, బిజెపి మండల అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులుగా, జిల్లా కార్యదర్శిగా,పలు బాధ్యతలు నిర్వహించారు, సుబ్బారావు నియామకం పట్ల మండల బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కంకిపాటి మాట్లాడుతూ కిసాన్ మోర్చా కార్యవర్గంలో తనకు రెండో సారి స్థానం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కి, రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి కి, జిల్లా బిజెపి అధ్యక్షులు యాళ్ళ దొరబాబుకు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మానేపల్లి అయ్యాజీ వేమాకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యా నందంకు,అసెంబ్లీ కన్వీనర్ చీకురుమెల్లి వెంకటేశ్వరరావుకు, కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని సుబ్బారావు పేర్కొన్నారు.

# మన సంస్కృతికి శ్రీ హర్ష స్కూల్ విద్యార్థి ఎంపిక

**రౌతులపూడి, అక్టోబర్ 28( ప్రభాతవార్త ):**



రౌతులపూడిలోని శ్రీహర్ష స్కూల్ ఆరో తరగతి విద్యార్థి సిహెచ్ పవన్ మన సంస్కృతి నిర్వహించిన ప్రతిభా పురస్కారానికి ఎంపికైనట్లు కరస్పాండెంట్ కొరుప్రోలు బుజ్జి బాబు నాయుడు తెలిపారు. రాష్ట్రస్థాయిలో తెలుగు, హిందీ ప్రతిభా పరీక్షలను మన సంస్కృతి నిర్వహించిందన్నారు. తెలుగు పరీక్షలో పవన్ జిల్లా ద్వితీయ స్థానం సాధించడంతో అవార్డు స్వీకరణకు పరీక్షా సంచాలకులు అనిల్ కుమార్ దివేది లేఖ పంపారన్నారు. వచ్చే నెల రెండో తేదీన హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ లో పవన్ కు నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేస్తారన్నారు. విద్యార్థి ఎంపికకు కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

# బలరామపురం సర్పంచ్ తాతాజీ మృతి

**రౌతులపూడి, అక్టోబర్ 28( ప్రభాతవార్త ):**



మండలంలోని బలరాంపురం గ్రామ సర్పంచ్ దాసరి సన్యాసి అనే తాతాజీ(36) శనివారం మృతి చెందారు. ఈనెల 24న ఆయన అనారోగ్యానికి గురయ్యారు. దీంతో కాకినాడలను ప్రైవేట్ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తీసుకెళ్లారు. ఆస్పత్రిలో వైద్యం పొందుతూ ఆయన మృతి చెందారు. తాతాజీ మృతి పట్ల కుటుంబీకులు, బంధువులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికై సేవలందిస్తున్న ఆయన అనతి కాలంలోనే మృతి చెందడం పట్ల కుటుంబీకులుజీర్ణించుకోలేకపోతున్నారు. పార్టీలకతీతంగా నాయకులు తరలి వెళ్లిసంతాపం తెలియజేశారు.

# సంఘ అభివృద్ధికి సహకరించండి.. మాజీ ఎమ్మెల్సీ వెంకయ్యను కోరిన కోనసీమ జిల్లా శాలివాహన సంక్షేమ సంఘ సభ్యులు..

**అంబాజీపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త..**



సంఘ అభివృద్ధికి సహకరించాలని మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్యను కోనసీమ శాలివాహన సంక్షేమ సంఘ సభ్యులు కోరారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ వెంకయ్యను విజయవాడలో మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు శాలివాహన సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. దీనిలో భాగంగా తమ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ వెంకయ్యను కలిసి కోనసీమ జిల్లాలో సంఘ అభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మానేపల్లి వీరబ్రహ్మం, ప్రధాన కార్యదర్శి దాలిపత్తి భీమేశ్వరరావు, సఖినేటిపల్లి పెద్దిరాజు, పుల్లేటికుర్తి రత్నం, వెల్ల త్రిమూర్తులు, ఆదుర్తి నారాయణమూర్తి, ర్యాలీ శ్రీనివాస వడయార్, వెల్ల శేఖర్, దాలిపత్తి వేమన ప్రసాద్, వెల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ పై దాడి నిరసిస్తూ గోకవరం డిపోలో నిరసన ప్రదర్శిన

**గోకవరం అక్టోబర్ 28 ప్రభాత వార్త**



కావలి డిపో డ్రైవర్ని కొంతమంది వ్యక్తులు బస్సు సైడ్ ఇవ్వలేదని ఒకే ఒక కారణంతో ఆ డ్రైవర్ పై దాడికి దిగారు డ్రైవర్ పై వైఎస్ఆర్సిపి నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ డిపోలో ఇటువంటి సంఘటనలో మరి ఎక్కడ జరగకుండా ఉండాలని గోకవరం డిపోకు చెందిన కార్మికులు శనివారం డిపో గ్యారేజ్ ఎదుట గంటసేపు నిరసన ప్రదర్శన చేశారు.

# కెమెరా సృష్టికర్త జోహాన్ జాహ్నా ఆశయాలకు అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు పనిచేయాలి

**గోకవరం అక్టోబర్ 28ప్రభాత వార్త**



కెమెరా సృష్టికర్త జోహాన్ జాహ్నా ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ ఫోటోగ్రాఫర్లు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని గోకవరం మండలం మాజీ ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు గుబ్బల బాలు, గంధం బాబురావు అన్నారు.మండలం లో ఫోటోగ్రాఫర్ల సంఘం నూతన కార్యవర్గ ఎంపిక గ్రామ శివారులోని మామిడి తోటలో జరిగింది. ఈ సమావేశంలో గోకవరం మండల ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షునిగా ఎస్. శాంతి బాబు, ఉపాధ్యక్షులుగా ఏ శివ, కార్యదర్శిగా చిన్న లావయ్య,కోశాధికారిగా పి దుర్గబాబు,సహాయ కార్యదర్శిగా ఈ రత్న రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల మాజీ కార్యవర్గ సభ్యులు గోకవరం మండలానికి ఫోటోగ్రాఫర్ల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎంపికైన వారు తమ తోటి వారిని కలిసిమెలిసి పనిచేస్తూ గోకవరం ఫోటోగ్రాఫర్ సంఘానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సంఘ సభ్యులు కె. శివరామకృష్ణ, తోలేటి రాం ప్రసాద్, పి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన వికేంద్రీకరణ కోసమే ప్రభుత్వ భవనాల నిర్మాణం: ఎమ్మెల్యే చంటిబాబు

**గోకవరంఅక్టోబర్ 28 ప్రభాత వార్త**



పరిపాలన వికేంద్రీకరణ కోసమే పలు ప్రభుత్వ భవనాలను నిర్మిస్తున్నట్లు శాసనసభ్యులు జ్యోతులు చంటిబాబు అన్నారు. మండలంలోని అచ్చుతాపురం గ్రామంలో శనివారం 30 లక్షల రూపాయలు తో నిర్మించిన ప్రభుత్వ సచివాలయ భవనాన్ని,20 లక్షల రూపాయలుతో నిర్మించిన రైతు భరోసా కేంద్రంను, మరో 20 లక్షల రూపాయలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా అచ్చుతాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ను ఎమ్మెల్యే చంటిబాబు తిలకించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రానికి వచ్చిన రోగులకు వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ చేయడంతో పాటు వ్యాధి నియంత్రణకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమానికి సుమారు 500 మంది రోగులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ,గ్రామ సర్పంచ్ బత్తుల శ్రీను,ఎంపీటీసీ కొత్తపల్లి బుజ్జి, వైఎస్ఆర్సిపి నాయకులు ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరి ఆదారిత ఉత్పత్తుల తయారీపై ఉత్పత్తి దారులు దృష్టి సారించాలి .

## -జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 28 (ప్రభాతవార్త):**

స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా పరిశ్రమల శాఖ, వాణిజ్య ఎగుమతుల ప్రమోషన్ సంయుక్తంగా కొబ్బరి ఉత్పత్తుల తయారీదారులు మరియు రైతు ఉత్ప త్తిదా రుల ప్రతినిధులతో జిల్లా స్థాయిలో సంప్రదింపుల సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కొబ్బరి ఉత్పత్తుల తయారీ అమ్మకాల ప్రక్రియలలో ఇబ్బందులను ప్రతినిధుల సమక్షంలో గుర్తించి జిల్లా స్థాయి ఎగుమతులు హబ్ కార్యాచరణ రూపొందించి కేంద్ర ప్రభుత్వం తో టైయప్ చేసి అంతర్జాతీయంగా మార్కెటింగ్ సౌలభ్యం కల్పించి కొబ్బరి మరియు మత్స్య సంపద ఉత్పత్తిదారులకు గిట్టు బాటు ధరలు కల్పించే ఉద్దేశం తో ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిం దన్నారు. కొబ్బరి ఉత్పత్తిదారులతో ఎగుమతుల కొరకు ఫెడరేషన్ ఆర్గనైజేషన్ ద్వారా ఉత్పత్తుల కు లాభదాయకమైన మార్కెటింగ్ సౌలభ్యం కల్పించడం జరుగుతుం దన్నారు. కొబ్బరి ఉత్పత్తులుమరియు మత్స్య సంపద ఉత్పత్తులు 35 కేజీల వరకు ఇతర దేశాలకు తపాలా శాఖ ద్వారా పంపేందుకు స్థానిక కోనసీమ తపాలా శాఖ కార్యాలయాన్ని ఎంపిక చేయడం జరిగిందని తద్వారా 35 కేజీల లోపు ఉత్పత్తులను నేరుగా డోర్ డెలివరీ చేసే అవకాశం ఉందన్నారు దీనికి సంబంధించిన అనుమతులు ముందుగా పొందాల్సి ఉంటుందని ఆయన సూచించారు. కోకోనట్ బోర్డు వారు కొబ్బరి ఉత్పత్తులపై వాటి ద్వారా లభించే పోషక విలువలపై సమాజంలో ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించాలని అదే విధంగా కొబ్బరి ఉత్పత్తులకు ఆకర్షణీయమైన ప్యాకింగ్ కల్పించేందుకు చర్యలు చేపట్టి గిట్టు బాటు ధరలుకల్పనకై తోడ్పాటు నందించాలన్నారు. నేడు ఆధునిక యుగంలో ఒక వస్తువుకి ప్రత్యామ్నా యంగా పలు వస్తువులు మార్కెట్లోనికి వచ్చి వినియోగదారులను ఆకట్టుకో వడంతో మార్కెటింగ్ రంగంలో ఒడిదుడుకులు ఎదుర వుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. కేవలం నాణ్యత ఆధారంగా మార్కెటింగ్ పోటీని తట్టు కోవాలని ఆయన సూచించారు. నేటి ఆధునిక యుగంలో మైదాను ఆహార పదార్థాలలో వినియోగించడం వల్ల ఆరోగ్యంపై చూపి అనర్ధాలపై అవగాహన పెంపొందిస్తూ ,కృషివల ఉత్పత్తిదారులు మైదాకు ప్రత్యామ్నాయంగా కొబ్బరిని వాడి తయారు చేస్తున్న బర్ఫీని వినియోగదారులందరూ ప్రోత్సహిం చాలని సూచించారు. ఉత్పత్తిదారులు ట్రేడ్ ఫెయిర్ ను అప్రోచ్ అయితే మార్కె టింగ్ సౌకర్యాలు పెంపొందుతాయ న్నారు. 35 కేజీలు దాటిన ఉత్ప త్తులను కార్గో లాజిస్టిక్స్ కంటైనర్ల ద్వారా విదేశాలకు రవాణా చేసే అవకాశం ఉందన్నారు. లాజిస్టిక్ అభివృద్ధి చెందడం





మూలంగా మారుమూల ప్రాంతాలకు ఉత్ప త్తులు చేరేందుకు అవకాశం పెరిగా యన్నారు ఫలవంతమైన చర్చలు సంప్రదింపులు జరగడం అభినం దనీయమన్నారు. ఈ సందర్భంగా కొబ్బరి ఉత్పత్తిదారుల, రైతు ఉత్పత్తిదారుల నుండి తీసుకున్న అభిప్రాయాలను క్రోడీకరించి జిల్లా స్థాయి ఎగుమతులు హబ్ కొరకు కార్యకరణ సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరుగు తుందని పరిశ్రమల శాఖ ఎగుమతులు విభాగం సంయుక్త సంచాలకులు జి ఎస్ రావు తెలిపా రు .ఈ సందర్భంగా ఉత్పత్తి దారులు స్థానికంగా లభించే కొబ్బరి అరటి నర్సరీ మొక్కలకు సంబంధించి దుబాయ్ మార్కెటింగ్ అంశాలపై వర్చువ ల్ విధానంలో ఉత్పత్తి దారులు సమావేశమై మార్కెటింగ్ సౌలభ్యం పై చర్చించగా, స్థానికంగా లభించే ఉత్పత్తుల సంబంధించి శాంపుల్స్, ప్రొఫైల్స్ పంపాలని వాటి నాణ్యత ఆధారంగా మార్కెటింగ్ సౌలభ్యాన్ని కల్పించడం జరుగుతుందని దుబాయ్ నుంచి అమీర్ తెలిపారు. అవసరమైతే కొబ్బరి నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సందర్శన యాత్ర నిర్వహణ కూడా చేపడతామన్నారు. తమ శాఖ ద్వారా యూనిట్లు నెలకొల్పేం దుకు రాయితీలు వివిధ పథకాల అను సంధానంతో చేయూత నందించడం జరుగుతుందన్నారు. ఎగుమతుల ప్రతినిధి రఘునాథ్ బాబు మాట్లాడుతూ ఏపీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎక్స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ ద్వారా ఉత్పత్తుల ఎగుమతులకు సంబంధించిన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగా హన పెంపొందించారు. కార్గో రవాణా లాజిస్టిక్స్ కు సంబంధించిన ప్రతినిధి శంకర్ కూడా రవాణా సౌలభ్యంపై విశదీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీ కే పీ ప్రసాదు సహాయ సంచాలకులు శివరాం ప్రసాద్, కొబ్బరి ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు జిల్లాలో క్వాయర్, కోకో పిట్ తయారీదారులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం.. ఎమ్మెల్యే కొండేటి..

### అంబాజీపేట మండలంలో ముగిసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం..

**అంబాజీపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త..**

ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. అంబాజీపేట మండలంలో గత నాలుగు వారాలుగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు శనివారంతో ముగిసాయి. మండలంలోని మాచవరం సచివాలయం-2 కార్యాలయంలో ఎంపీడీఓ కె.సత్యనారాయణ పర్యవేక్షణలో సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఐసిడిఎస్ పి.గన్నవరం ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార ప్రదర్శన స్టాల్ ను ఎమ్మెల్యే చిట్టిబాబు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ వైద్య రంగంలో మార్పులు తీసుకువచ్చి పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను దిగ్విజయంగా నిర్వహించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, వాలంటీర్లకు, వివిధ శాఖల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పోరేషన్ సంక్షేమ చైర్మన్ పి.కె.రావు, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, ఏ ఎంసీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్,ఎంపీటీసీ మట్టా పార్వతి, వైసీపీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు, కొర్లపాటి కోట బాబు, కోమలి అనంతలక్ష్మి,ఉందుర్తి నాగబాబు,మట్టా వెంకటేశ్వరరావు, నేదునూరి ఏసుబాబు,కోమలి సురేంద్ర, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి జిజివికె.కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# బాలల హక్కులు చట్టాలపై అవగాహన కల్పించాలి

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 28 (ప్రభాతవార్త):**

నేటి బాలలే రేపటి పౌరులని వారికి బాలల హక్కులు చట్టాలపై అవగాహన కల్పించాలని తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ గంధం సునీత సూచించారు. జుడీషియల్ ఆఫీసర్స్, రెవెన్యూ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ పోలీసు ఆఫీసర్స్, జువెనైల్ జస్టిస్ బోర్డు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులకు, ప్యానెల్ లాయర్లుకు నల్సా వారి చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ టు చిల్డ్రన్ రక్షణ స్కీమ్ 2015 సంబందించి సెన్సిటైజేషన్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ, బాలల హక్కులు వారికి సంబందించిన వివిద చట్టాల కోసం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల పట్ల అనేక అఘాయిత్యాలను జరుగుతున్నాయని వీటిని అరికట్టేందుకు పిల్లలకు వివిధ చట్టాలపై, వారి హక్కుల పై అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యా హక్కు, బాల్య వివాహ నిషేధం, పోక్సో చట్టం, మొదలగు చట్టాల గురించి వివరించారు. పిల్లల పట్ల అమానుషంగా ప్రవర్తించే వారి పట్ల చట్టం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

పిల్లలతో బిక్షాటన చేయించడం, వారి పై లైంగిక దాడులు చేయడం, వెట్టి చాకిరీ చేయించడం, బాల్య వివాహాలు మొదలగు సమస్యలను పూర్తి నిర్మూలించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు వారికి ఎటువంటి న్యాయ సమస్యలున్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి మాట్లాడుతూ అనాధ పిల్లలు, తల్లిదండ్రుల నిర్లక్ష్యం వల్ల బాధింపబడుతున్న పిల్లల సంక్షేమం వివిధ ప్రభుత్వ శాఖలపై ఉంటుందన్నారు. ఎలాంటి పిల్లలు కనిపించినప్పుడు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలన్నారు.

ఈ సమావేశంలో పర్మనెంట్ లోకదాలత్ ఛైర్మన్ ఎ. గాయత్రి దేవి పర్మనెంట్ లోకదాలత్ ద్వారా ప్రజలు వివిద ప్రభుత్వ ప్రయివేటు సంస్థలతో వారికున్న వివాదాలకు పరిష్కారం పొందవచ్చని తెలిపారు. పర్మనెంట్ లోకదాలత్ యొక్క విధివిదానాల పై అవగాహన కల్పించారు.




ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పి.డి. కె. విజయ కుమారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ పి. సూర్య ప్రభావతి, అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ కే. భాస్కరరావు, జె జె బి మెంబర్స్, చైల్డ్ వెల్ఫేర్ పోలీసు అధికారులు తదిరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్.పి కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**కాకినాడ అక్టోబర్ 28 (ప్రభాతవార్త):**

రామాయణ కర్త వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకుని శనివారం కాకినాడ జిల్లా ఎస్.పి. ఎస్. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సెల్యూట్ చేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి.సతీష్ కుమార్ మాట్లాడుతూ రామాయణ కర్త వాల్మీకి స్వగుణ ధర్మముతో బోయవాడిగా పుట్టి మహర్షి గా రూపాంతరం చెందారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి.తో పాటు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి.శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ ఎంఆర్ బి. సత్యనారాయణ, ఆర్.ఐ. (అడ్మిన్) వి.జి. శ్రీహరి రావు, జిల్లా లోని పోలీసు అధికారులు, సిబ్బంది మహర్షి వాల్మీకీ చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులు అర్పించారు.



# రాజమండ్రి సెంట్రల్ జైలు లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

- -సెంట్రల్ జైలు లోని ఖైదీలకు జె ఏ ఎస్ వైద్య శిబిరం
- -ప్రత్యేక మహిళా కారాగారం లో జె ఏ ఎస్ వైద్య శిబిరం
- -156 మంది మహిళా ఖైదీలకు వైద్య సేవలు
- -కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్
- \- ప్రత్యేక మహిళా జైల్ సూపరింటెండెంట్ వసంత కుమారి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 28 (ప్రభాతవార్త):**

రాజమండ్రి కేంద్రకారాగారము, రెండవ రోజు "జగనన్న ఆరోగ్య సురక్షా" మెగా మెడికల్ క్యాంపును, ప్రత్యేక మహిళా కారాగారం నందు ఒకరోజు జె ఎ ఎస్ క్యాంపు ని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కె. మాధవిలత ఆదేశాల మేరకు మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి లు ఎస్. రాహుల్ , ప్రత్యేక మహిళా కారాగార పర్యవేక్షణాధికారిణి వసంత కుమారి లు తెలిపారు.

ఈ మెగా మెడికల్ క్యాంపు నందు రాజమహేంద్రవరం లో ఉన్న ప్రభుత్వ ప్రభుత్వేతర వైద్యశాల ప్రత్యేక వైద్య బృందం, ఆశా వర్కర్స్, తదితరులు ఖైధీలకు వైద్య సేవలు అందించటం లో తమ వంతు కృషి చేసారన్నారు.

ఈ మెడికల్ క్యాంపు నందు కారాగారపు రిమాండ్ ముద్దాయిలు (1025) మంది 'జగనన్న ఆరోగ్య సురక్షా' వైద్య సేవలు పొందియున్నట్లు కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్ తెలిపారు.

ప్రత్యేక మహిళా కారాగారంలో మహిళా కారాగారంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ మాధవీ లత, ప్రత్యేక కృతజతలు తెలిపారు. ఖైదీలకు వైద్య పరీక్షలు కోసం తీసుకుని వెళ్లి రావడం అనే ప్రక్రియ లేకుండా కారాగార గృహంలోనే శిబిరాన్ని నిర్వహించడం ద్వారా ఖైదీలకు ఆరోగ్య భరోసా కల్పించామన్నారు. సాధారణ వైద్య చికిత్స అవసరం అయిన వారికి పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రత్యేక వైద్య సేవలు అందించే అవసరం ఉన్న వారికీ రిఫర్ చేసినట్లు తెలిపారు.

హంద్రోహ, జనరల్ మెడికల్, అర్థో పెడిక్, కార్డియాలజీ, అర్థో పెడిక్ , అప్త మలజి, డెంటల్, జనరల్ సర్జన్, జనరల్ మెడిసిన్, డెంటల్, సైకాలజీ, ఈ ఎన్ టి, సైకాలజీ విభాగాల్లో స్పెషలిస్ట్ డాక్టర్లు , పారా మెడికల్



సిబ్బంది, టెక్నిషియన్స్, స్పెషలిస్ట్ డాక్టర్ల తో పాటు గైనిక్ డాక్టర్లు కూడా వైద్య సేవలు అందించడం కోసం ఈ శిబిరంలో పాల్గొన్నట్లు తెలిపారు. వారందరికీ కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నా మని వసంత కుమారి తెలిపారు.

కారాగారా డిప్యూటీ సూపరింటెండెంట్లు మరియు జైలర్స్ మరియు కారాగారా వైద్యాధికారులు పి. కోమల, హరికా, రవి కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే. వెంకటేశ్వరరావు, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డా. ప్రియాంక , పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి -ప్రిన్సిపాల్ డా. కె. రవిశంకర్

**గండేపల్లి అక్టోబర్ 28 (ప్రభాతవార్త)**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రవిశంకర్ 60వ పుట్టినరోజు పురస్కరించుకొని కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగానికి చెందిన విద్యార్థులు క్యాంపస్ నందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ డా. కె. రవిశంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ పుట్టిన రోజు పెళ్లి రోజు తదితర ప్రత్యేక దినాలలో పర్యావరణ హితంగా మొక్కలు నాటడం అలవాటు చేసుకుని ప్రకృతి పరిరక్షణ కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. తన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అధికారులకు,మిత్రులకు, శ్రేయోభిలాషు లందరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈసందర్భంగా ఆదిత్య కన్స్ట్రక్షన్ విభాగం డైరెక్టర్ మేడపాటి భాస్కర చంద్రా రెడ్డి మాట్లాడుతూ మూడు దశాబ్దాల పైబడి ఫార్మసీ ఉపాధ్యుడుగా ఎందరికో విద్యాబుద్ధులు నేర్పి, పలువురు పి.హెచ్.డి అభ్యర్థులకు గైడ్ గా మార్గనిర్దేశం చేసి,ఫార్మా రంగంలో విద్యార్థులకు విలువైన పుస్తకాలు అందించిన రచయితగా గుర్తింపు పొంది పుస్తకాల ద్వారా వచ్చిన ధనాన్ని మదర్ తెరీసా సంస్థకు చెందేలా విరాళంగా ఇచ్చిన గొప్ప దాత డా. రవిశంకర్ అని కొనియాడారు.రవిశంకర్ మరిన్ని వసంతాలు ఆయుఃఆరోగ్యాలతో జీవించాలని కోరుతూ ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్.డా డోలా సంజయ్, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్.డా.ఆదిరెడ్డి రమేష్, గ్లోబల్ బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. సంజయ్ కుమార్,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.టి.వి.ఎస్.కుమార్, ఆదిత్య కన్స్ట్రక్షన్ విభాగం డైరెక్టర్ మేడపాటి భాస్కర చంద్రారెడ్డి, జాతీయ పర్యావరణ మిత్ర తోటకూర గంగాధర్, ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# తెలుగుదేశం పార్టీ కార్యాక్రమాలను అడ్డుకునేందుకే చంద్రబాబు అక్రమ అరెస్టు.

### - ధీటుగా పార్టీ శ్రేణులంతా ప్రజలతో మమేకం కావాలి.

### -నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో సత్యానందరావు.

**కొత్తపేట రూరల్ అక్టోబర్ 28 (ప్రభాతవార్త):**



ప్రజలతో మమేకం అవుతున్న తెలుగుదేశం పార్టీని అడ్డుకునేందుకే జగన్ మోహన్ రెడ్డి కుట్ర పన్ని చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేశారని కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని, రాజకీయ రంగంలో ఓటర్ లిస్ట్ భగవద్గీత వంటిదని, కానీ ఈసైకో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్థం మార్చేసాడని, ఓటర్ లిస్ట్ ను ఎప్పటికప్పుడు గమనించుకోవాలని అన్నారు.జోన్2 పరిశీలకులు మందలపు రవికుమార్ మాట్లాడుతూ బాబు గారి కోసం ఎవరు అధైర్య పడొద్దని, త్వరలో సింహంలా బయటకు వస్తారని అన్నారు. అమలాపురం పార్లమెంట్ ఇంఛార్జీ గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ సైకో జగన్మోహన్ రెడ్డి ఇంటికి వెళ్ళే టైమ్ దగ్గర పడిందని, రాబోయే ఎలక్షన్ లో వైసీపీ పార్టీ తుడిచిపెట్టుకొని పోతుందని అన్నారు.

# కనకదుర్గ ఆలయంలో చండీ హెూమం ఆలయం లో అన్నదానం

**శంఖవరం అక్టోబర్ 28 ప్రభాతవార్త**

కత్తిపూడి విజయకనకదుర్గ ఆలయంలో వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య పలువురు దంపతులచే చండీ హెూమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో బ్రిడ్జి వద్ద గల విజయ కనకదుర్గ ఆలయంలో పవిత్ర పౌర్ణమి పురస్కరించుకుని చండీ హెూమం నిర్వహించారు. ఆలయ పురోహితులు ద్వి వేదుల నాని ఆలయ నిర్వహకులు ఆధ్వర్యంలో వేదపండితులు పూజా కార్యక్రమం నిర్వహించారు పూజలో భాగంగా విగ్నేశ్వర పూజ కలశ ప్రతిష్ట మండపారాధన నవగ్రహ నవదుర్గ ఆ వాహనం అష్టోత్తర పూజ హెూమం పూర్ణాహుతి మంత్ర పుష్ప నీరాజనం ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలయ కమిటీ నిర్వాహకులు గౌతు అర్జీ బాబు మాట్లాడుతూ ప్రతి నెల పౌర్ణమి రోజు అమ్మవారి ఆలయంలో చండీ హెూమం నిర్వహిస్తామని భక్తులు పాల్గొని అమ్మవారి దర్శించుకోవాలని గత ఏడాది కార్తీకమాసంలో పౌర్ణమి రోజు పూజా కార్యక్రమం ప్రారంభించామని ప్రతి పౌర్ణమికి చండీ హెూమం నిర్వహిస్తున్నామని .భక్తుల సహకారంతో ప్రతి శుక్రవారం అమ్మవారి ఆలయంలో భారీ అన్నదానం నిర్వహిస్తున్నామని, అధిక సంఖ్యలో భక్తులు పాలుగోని అమ్మవారిని దర్శించుకున్నారు. పౌర్ణమి పూజలో .పలువురు దంపతులు పాల్గొన్నారు. అన్నదానం పూజలో పాల్గొన్న దంపతుల చేతుల మీదు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం, తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యం -డిసిసి అధ్యక్షులు కామన

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 28 (ప్రభాతవార్త)**

అటు కేంద్రంలో, ఇటు తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోనికి రావడం ఖాయమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు ధీమా వ్యక్తంచేశారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ వివిధ నియోజక వర్గాల కన్వీనర్ల సమా వేశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు అధ్యక్షత న శనివారం నిర్వహించారు. మండపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనికోసం తీసుకోవాల్సిన చర్యలు పై చర్చించారు. తెలంగాణ తో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేస్తుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వం లో కాంగ్రెస్ తిరిగి పూర్వవైభవం పొందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకొనేలా నాయకులు సమిష్టి గా కృషి చేయాలన్నారు. ఈ సమావేశం లో ఆయా నియోజక వర్గాల పార్టీ కార్యక్రమంలపై సమీక్ష నిర్వహించారు. మండల కమిటీ లు, జిల్లా కమిటీల నియామకం కోసం చర్చించారు.. ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ ఆరిఫ్, సంగిత సత్యనారాయణ, మాచవరపు శివన్నారాయణ, కోట శ్రీనివాస రావు, రసిదుల్లా ఖాన్, పిల్లి అప్పన్న, మగ్గం జాకబ్ రాజు తదతరులు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# బిఆర్ఎస్, కాంగ్రెస్ బిసి వ్యతిరేక పార్టీలు

● బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ● బిఆర్ఎస్ అధికారంలో ఉన్నంత వరకు కల్వకుంట్ల కుటుంబంలోని వ్యక్తే సిఎం!

● బిసిని సిఎం చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర కార్యాలయం వద్ద సంబురాలు చేసిన నేతలు



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సంబురాల్లో పాల్గొన్న ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, కాంగ్రెస్ బిసి వ్యతిరేక పార్టీలని ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణలో బిజెపిని గెలిపిస్తే బిసిని ముఖ్యమంత్రి చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో సంబురాలు జరిగాయి. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ బిజెపి చారిత్రాత్మక నిర్ణయం ప్రకటించిందన్నారు. ఇన్ని రోజులు రాజకీయ పార్టీలు బిసిలను ఓటర్లుగానే చూశాయని, లీడర్లుగా చేసిన ఘనత బిజెపికి దక్కిందన్నారు. కేంద్ర కేబినెట్‌లో 27 మంది ఓబిసి మంత్రులుగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ బిసి వ్యతిరేక పార్టీ అన్నారు.

రాష్ట్రంలో 54శాతం బిసిలు ఉంటే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముగ్గురే మంత్రులు ఉన్నారన్నారు. ఐదుశాతం జనాభా లేని సిఎం సామాజిక వర్గానికి ఐదు మంత్రి పదవులు ఇవ్వడంపై లక్ష్మణ్ మండిపడ్డారు. మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ బిజెపిని గెలిపిచేందుకు బిసిలంతా ఒక్కతాటిపైకి రావాలంటూ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మూడు కోట్ల మంది ఓటర్లలో కోటి 65లక్షల మంది బిసిలేనన్నారు. మనం అనుకుంటే బిసి ముఖ్యమంత్రి కావడం సులభం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలో ఉన్నంత వరకు కల్వకుంట్ల కుటుంబంలోని వ్యక్తే సిఎం అవుతారన్నారు.

ఇతర వర్గాలకు చెందిన వ్యక్తి సిఎం కారనేది వాస్తవం అన్నారు. పార్టీ అధ్యక్ష పదవిలోనూ కల్వకుంట్ల కుటుంబ సభ్యులే ఉంటారన్నారు. ఇతర రాష్ట్రాల బిఆర్ఎస్ ఇంచార్జ్‌లు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులే ఉంటారన్నారు. ఇతర వర్గం, ఇతర కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వరన్నారు. తెలంగాణ వస్తే బడుగులకు అధికారం, జీవితాల్లో వెలుగు వస్తుందన్నారు. కానీ ఒక్క కుటుంబంలోనే మాత్రం వెలుగు వచ్చిందన్నారు. దేశానికి ఓబిసి ప్రధానిని అందించిన ఘనతే బిజెపిది అన్నారు. గిరిజన బిడ్డను రాష్ట్రపతి చేసిన ఘనత బిజెపికి దక్కుతుందన్నారు. కేంద్రంలో 70శాతానికిపైగా అణగారిన వర్గాలకు చోటు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్ రాజ్‌లు పాల్గొన్నారు.

# టిఎస్‌సెట్ పరీక్షలకు 75 శాతం హాజరు

30 వరకు రెండు సెషన్‌ల్లో కొనసాగనున్న పరీక్షలు

40,838 మంది దరఖాస్తు

సెట్ మెంబర్ సెక్రటరీ మురళీకృష్ణ

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్) పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. మేనేజ్‌మెంట్, జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ మరియు లైఫ్ సైన్సెస్ రంగాల్లో శనివారం పరీక్షలు జరిగాయని టీఎస్ సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు 40,838 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి రోజు 35 కేంద్రాల్లో జరిగిన మొదటి సెషన్‌కు 76.85 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మద్యాహ్నం సెషన్‌కు 81.20 శాతం మంది హాజరయ్యారు. మూడు రోజులపాటు జరగనున్న పరీక్షలు మరో రెండు రోజులపాటు జరగనున్నాయి.రోజుకు 2 సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. టీఎస్ సెట్ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో నిర్వ హించ నున్నారు. హైదరబాద్, రంగా రెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీం నగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొం డతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, కర్నూల్, వైజాగ్‌లో పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో గుజ్జ కృష్ణ తదితరులు

# కాంగ్రెస్ రెండు జాబితాల్లో బిసిలకు అన్యాయం

బిసినే ముఖ్యమంత్రి.. బిజెపి ప్రకటనను స్వాగతిస్తున్నాం

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్ రెండు జాబితాలలో బీసీలకు అన్యాయం చేసిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. శనివారం కాచిగూడలోని హోటల్ అభినందన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీసీ వాదం బలంగా ఉందని గుర్తించిన బీజేపీ బీసీలకు ఎక్కువ సీట్లు కేటాయించటమే కాకుండా అధికారంలోకి వస్తే బీసీనే ముఖ్య మంత్రిని చేస్తామని ప్రకటించటం అభినందనీయమని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీసీలను గుర్తించకపోవటం, బీసీలకు కేవలం 20శాతం సీట్లు కేటాయించటం శోచనీయమని మండి పడ్డారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు సీట్లు బీసీలకు కేటాయిస్తామని ఊరించిన కాంగ్రెస్ చివరకు ఆశాభంగం కలిగించిందని, బీసీలకు అన్యాయం చేసిన పార్టీలన్నీ అగ్రకుల పార్టీలుగా ముద్ర వేసుకున్నాయని విమర్శించారు. బీజేపీ పార్టీ బీసీ సిఎంతో సరిపెట్టకుండా బీసీ బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని, అప్పుడే బీసీలకు 50 శాతం రిజర్వు అవుతాయని, బీసీలు ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే అవసరం ఉండదని స్పష్టం చేశారు. మహిళా బిల్లు పార్ల మెంటులో పాస్ అయిందని, అదే విధంగా బీసీ మహిళలకు సబ్‌కోటా పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీలందరూ రాజకీయాలకు అతీతంగా బీసీ బిల్లుకై పోరాడాలని పిలుపు నిచ్చారు. బీసీ బిల్లు వస్తేనే ఎస్సీ ఎస్టీలకు నియో జకవర్గాలు ఎలా కేటాయించారో అదేవిధంగా బీసీలకు కేటాయి స్తారని, బీసీ బిల్లే అన్ని సమస్యలకు పరిష్కార మని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుజ్జ కృష్ణ, ఎర్ర సత్యనారాయణ, గుజ్జ సత్యం, రాజ్‌కుమార్, సురేష్ పాల్గొన్నారు.

# పెరిగిన బొగ్గు ఉత్పత్తి, పంపిణీ

రెండు క్వార్టర్లలో 428.25 మిలియన్ టన్నుల ఉత్పత్తి

విద్యుత్ ప్లాంట్లలో ఆందోళనకరంగా నిల్వలు

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** దేశంలో బొగ్గు ఉత్పత్తి క్రమేపీ పెరుగుతోంది. ఇదే సమయంలో పంపిణీ కూడా పెరుగుదల చోటు చేసుకుంటోంది. అయితే విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల వద్ద బొగ్గు నిల్వలు తగ్గిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలోని రెండు త్రైమాసికాలకు సంబంధించి 428.25 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. గత ఏడాది ఇదే సమయానికి 382.16 మిలియన్ టన్నులు ఉత్పత్తి కాగా, ఈ సారి దాని కంటే 12.06 శాతం పెరుగుదల నమోదైంది. ఈ మేరకు కోల్ ఇండియా తాజాగా వెల్లడించిన వివరాల ప్రకారం గత నెలలో బొగ్గు ఉత్పత్తి 15.8 శాతం పెరిగింది. కోల్ ఇండియా బొగ్గు ఉత్పత్తి గత ఏడాది సెప్టెంబరులో 45.87 మిలియన్ టన్నులు ఉత్పత్తి జరగ్గా, ఈ ఏడాది ఇదే నెలకు 12.6 శాతం పెరిగి 51.44 మిలియన్ టన్నులకు చేరుకుంది. ఇదే సమయంలో విద్యుత్ ఉత్పత్తి తదితర సంస్థలకు బొగ్గు పంపిణీ గత ఏడాది 67.21 మిలియన్ టన్నులు కాగా, ఈ ఏడాది సెప్టెంబరు నెలలో 15.2 శాతం పెరిగి 70.33 మిలియన్ టన్నులకు చేరుకుంది. ఇదే నెలవారీ ప్రాతిపదికన బొగ్గు ఉత్పత్తి చూస్తే 2 శాతం సెప్టెంబరు నెల్లో తగ్గుదల చోటు చేసుకుంది.

ఉత్పత్తి, పంపిణీ, నిల్వల స్థాయి చెప్పుకోదగ్గ స్థాయికి పెరగడంతో బొగ్గు రంగంలో అసాధారణ వృద్ధి రేటు సాధించినట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కాగా రాబోయే నెలల్లో బొగ్గు లభ్యత కీలకంగా కోల్ ఇండియా భావిస్తోంది. మరోపక్క విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లలో బొగ్గు నిల్వల విషయంలో ఒకింత ఆందోళన వ్యక్తమవుతోంది. సెప్టెంబరులో వార్షిక ప్రాతిపదికన బొగ్గు ఉత్పత్తి, పంపిణీ మెరుగుపడినప్పటికీ విద్యుత్ ప్లాంట్లలలో మాత్రం నిల్వలు క్షీణించాయి. అంతర్జాతీయ విద్యుత్ పోర్టల్ ప్రకారం దేశీయ బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లలోని బొగ్గు నిల్వలు సెప్టెంబరు నెలాఖరుకు 21.7 మిలియన్ టన్నులు ఉండగా, రోజువారీ అవసరాలకు 2.6 మిలియన్ టన్నుల అవసరం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం విద్యుత్ ప్లాంట్ల వద్ద ఉన్న బొగ్గు నిల్వలు సాధారణ నిల్వలతో పోలిస్తే 46 శాతంగా ఉంది. అయితే ప్రమాదకర స్థాయిలో బొగ్గులు నిల్వలు ఉన్న విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల సంఖ్య 54కు చేరింది. కాగా ఈ అక్టోబరులో కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ దాదాపు 7 మిలియన్ టన్నుల లోటును అంచనా వేసింది. బొగ్గు కొరతను దృష్టిలో ఉంచుకుని 2024 మార్చి నెలాఖరు వరకూ 4 శాతం బొగ్గును దిగుమతి చేసుకోవాలని విద్యుత్ మంత్రిత్వ శాఖ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల జెన్‌కోలను ఆదేశించింది.

# హెడ్‌కానిస్టేబుల్‌పై లైంగిక వేధింపుల కేసు

**వికారాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ప్రజల ధన, మాన ప్రాణాలు కాపాడాల్సిన పోలీసే..కీచకుడిలా వ్యవహరించాడు. ఓ మైనర్ బాలికపై లైంగిక వేదింపులకు పాల్పడటంతో జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత పోలీసు అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్‌లో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా నర్సిములు విధులు నిర్వహిస్తున్నాడు. నర్సిములు వికారాబాద్ మండలంలోని ఓ గ్రామం కావడంతో ప్రతినిత్యం విధులు పూర్తి చేసుకుని స్వగ్రామానికి వెళ్లివచ్చేవాడు. అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికను లైంగికంగా వేదించడంతో కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి వెంటనే స్పందించి సంబంధిత హెడ్ కానిస్టేబుల్ పై విచారణ జరిపి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని వికారాబాద్ సీఐ టంగుటూరు శ్రీను ని ఆదేశించారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, ఎవరు తప్పు చేసినా..చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ టంగుటూరు శ్రీను తెలిపారు.

# బిసిలకు 60 సీట్లు కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

● జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్

**హైదరాబాద్(సైఫాబాద్), అక్టోబరు 28, ప్రభాత వార్త:** రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బిసిలకు 60 సీట్లు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ కమిటీ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలను డిమాండ్ చేసింది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా బిసిని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్రమోడీ, అమిత్‌షా, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికి కమిటి ధన్యవాదాలు తెలిపింది. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిసి అభ్యర్థిని సిఎంగా ప్రకటించిన పార్టీకే బిసిల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. దశా బ్దాలు తరబడి బిసిలు జెండాలు మోయడానికి, జిందాబాద్‌లు కొట్టడానికి కాదని రాజ్యాధికారంలో వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ 119 స్థానాల్లో బిసిలకు కేవలం 23 సీట్లు కేటాయించి, అగ్రకులాలకు 60 సీట్లు కేటాయించిందని, బిసిలను మోసం చేసిందని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌లో 34 సీట్లు కేటాయిస్తామని ప్రకటించి ఇప్పటి వరకు 20 సీట్లు మాత్రమే కేటాయించిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రెడ్ల పార్టీగా మారిందని ధ్వజమెత్తారు. ఎఐసిసి నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ చేతులు ఊపుకుంటూ వచ్చేరే తప్ప సామాజిక తెలంగాణ అంటే తెలియదని ఆరోపించారు. కాంగ్రెస్‌కు, బిఆర్ఎస్‌కు దమ్ముంటే సిఎం అభ్యర్థిగా బిసిని ప్రకటించాలని, అర శాతం ఉన్న వెలమ కులస్తుడైన కెసిఆర్ పార్టీ అధ్యక్షుడిగా 14 సార్లు ఎన్నికైనారని, బిసి అభ్యర్థికి పార్టీ అధ్యక్షుడిగా, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించే దమ్ము ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిసి నాయకులు కుందారం గణేషాచారి, విక్రమ్‌గౌడ్, దుర్గయ్యగౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మొద్దు

బిఎస్పీ రాష్ట్ర చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఇచ్చే మోసపూరిత వాగ్ధానాలకు మోసపోవద్దని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోసపూర్తి వాగ్ధానాలను ఇస్తున్న అధికార బీఆర్ఎస్‌తోపాటు కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓట్లు వేయవద్దన్నారు. రాష్ట్రంలో 9 ఏళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాబోయే ఎన్నికల్లో కేవలం ఓట్ల కోసమే కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, పార్టీలు మోసపూరిత హామీలతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నాయని ప్రవీణ్ కుమార్ విమర్శించారు. కేసీఆర్ ఇచ్చే ఆచరణ సాధ్యం కాని, మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలు విసిగిపోయారని తెలిపారు. తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామన్న అమిత్ షా వ్యాఖ్యలపై స్పందించారు ప్రవీణ్ కుమార్. బీసీ కులానికి చెందిన బండి సంజయ్‌ని పార్టీ అధ్యక్షుడిగా ఉంటే ఓర్వలేని బీజేపీ బీసీని ముఖ్యమంత్రిని చేస్తాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రస్తుతం దేశంలో బీసీ వ్యక్తి దేశ ప్రధానిగా ఉన్నప్పటికీ బీసీ కులగణన ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికలలోన తాము బీసీలకు 60 సీట్లు కేటాయిస్తామని ప్రవీణ్ కుమార్ ప్రకటించారు.

# దెబ్బతిన్న మెట్ట పంటలు

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** వానాకాలంతో వేసిన వర్షాధారిత మెట్ట పంటలు దెబ్బతిన్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈ సంవత్సరం వానాకాలం సీజనులో సాగు చేసిన పలు పంటలు పాడయ్యాయి. సకాలంలో వర్షాలు కురియకపోవడంతో రాష్ట్రంలో వేసిన మొక్కజొన్న పంట పలు ప్రాంతాల్లో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఇక కంది, జొన్న తదితర పంటలు అరకొరగా చేతికొచ్చాయి. ఈ విధంగానే మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 15 వేల ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొనన పంట ఏపుగా ఎదిగి రైతులకు సిరులు కురిపించాల్సింది పోయి, పూర్తిగా ఎండిపోయి పశువుల పాలయ్యిందని రైతులు వాపోతున్నారు.

పంట సాగు చేసినప్పటి నుండి దాని ఎదుగుదలకు అవసరమైనంత మేర వర్షం కురియకపోవడంతో అది ఎదుగూబొదుగూ లేకుండా పూర్తిగా ఎండిపోయింది. దీంతో మొక్కజొన్న పంటను పశువులకు మేతగా ఉపయోగిస్తున్నారు.

మరోపక్క జిల్లాలోని రైతులకు ప్రధాన ఆర్థిక వనరులగా ఉన్న పత్తి పంట సైతం ఎదుగు బొదుగు లేకుండా రైతులను కన్నీటి పర్యంతం చేసింది. పత్తి మొక్కల నుండి కొంత పత్తి లభించినా అది రైతులకు ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చ లేదు. అలాగే వర్షాకాలం ప్రారంభంలో సాగు చేసిన జొన్న పంట అక్కడక్కడ కొన్ని ప్రాంతాల్లో మాత్రమే కొంత మేర చేతికొచ్చింది. జిల్లా వ్యాప్తంగా సుమారు 300 ఎకరాల్లో సాగు చేసిన కంది పంట కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో దిగుబడిని ఇవ్వ లేదు.

జిల్లాలో సుమారు దశాబ్ద కాలం తర్వాత ఈ సీజన్‌లో మెట్ట పంటు పెద్ద ఎత్తున దెబ్బతినడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

# అత్యల్ప బకాయిలు ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఫస్ట్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** దేశంలోనే అత్యల్పంగా బకాయిలు ఉన్న ఐదు ప్రధాన రాష్ట్రాల్లోన తెలంగాణ నిలిచింది. వివిధ ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేషన్ల రుణాలతో సహా తెలంగాణ మొత్తం బకాయిలు 5.17 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం రాష్ట్ర యాజమాన్యంలోని కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా పొందిన రుణాలతో సహా అన్ని బకాయిలు కలిపి 5.17 లక్షల కోట్ల రూపాయలుగా వెల్లడైంది.

మార్చి 2023 నా టికి తమిళనాడులో అత్యధికంగారూ. 7.53 లక్షల కోట్లు, ఉత్తరప్రదేశ్ రూ. 7.1 లక్షల కోట్లు, మహారాష్ట్ర రూ.6.08 లక్షల కోట్లు, పశ్చిమ బెంగాల్ రూ. 5.37 లక్షల కోట్లు, కర్ణాటక రూ. 5.35 లక్షల కోట్లు, ఆంధ్రప్రదేశ్ రూ. 4.42 లక్షల కోట్లు, గుజరాత్ రూ. 4.23 లక్షల కోట్లు, కేరళ రూ. 3.9 లక్షల కోట్లు, మధ్యప్రదేశ్ రూ. 3.78 లక్షల కోట్ల మేర రుణాలు ఉన్నాయి.

# సుంకరి ఇస్సాదారులను వంతులవారీగా కొనసాగించాలి

● ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు నక్కా హారీశ్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** నిజాం కాలం నుంచి వందల సంవత్సరాలుగా మనుగడలో ఉన్న ఇస్సాదారుల వ్యవస్థను జీవో



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న నక్కా హారీష్, జంగం నరేష్, సంపత్‌కుమార్ తదితరులు

81,82 ద్వారా మొత్తం ఇస్సాదారుల కటుంబాల్లో చిచ్చుపెట్టారని ఇస్సాదారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నక్కా హారీష్ మండిపడ్డారు. గతంలో లాగా వంతులవారీగానే పని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడఉతూ తెలంగాణలో రాష్ట్రంలో సుంకరి, మస్కురి, నిరటి దారులుగా పలుచోట్ల పిలవబడే వ్యవస్థ నాటి నిజాం కాలం నుంచి వందల సంవత్సరాలుగా కొనసాగుతుందన్నారు. తాతలు, ముత్తాతలు వెట్టిచాకిరి చేస్తూ జీతాలు లేని వ్యవస్థను నాటి కాలం వెల్లదీశారన్నారు. కాల క్రమేణా ప్రభుత్వాలకు వెసులుబాటు తీసుకురాగా సుంకరలలో ఒకరికి పట్టాచేసి మిగతా కుటుంబసభ్యులందరూ వంతుల వారీగా పనిచేసుకుంటూ పట్టాదారుమీద జీతం తీసుకునేవారన్నారు.

అయితే బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంతసున్నితమైన అంశాన్ని ,ఇస్సాదారుల జీవన మనుగడను పక్కన పెట్టి ..కేవలం పట్టాదారున్నే ప్రభుత్వ ఉద్యోగిగా క్రమబద్ధీకరించడం పట్ల ఒకేవ్యక్తికి లబ్ధి చేకూరుతుందన్నారు. తద్వారా ఇతరకుటుంబాల్లో పనిదొరకక ప్రస్తుతం పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అందరికీ న్యాయం చేయాలని లేకుంటే సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్, కామారెడ్డితోపాటు 50అసెంబ్లీస్థానాల్లో పోటీ చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగం నరేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్థ సంపత్‌కుమార్, కార్యదర్శి మంచవేని అశోక్, బత్తుల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నెలకు 4 వేల రూపాయల

# నిరుద్యోగ భృతి ఇస్తాం



శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎఐసిసి సెక్రటరీ, సిడబ్ల్యుసి సభ్యుడు వంశీచంద్‌రెడ్డి

టిఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేస్తాం

ఎఐసిసి సెక్రటరీ వంశీచంద్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెలకు నాలుగు వేల రూపాయలు నిరుద్యోగభృతి ఇస్తామని ఎఐసిసి సెక్రటరీ సిడబ్ల్యుసి సభ్యుడు వంశీచంద్‌రెడ్డి తెలిపారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ జూన్ 2 నుంచి సెప్టెంబర్ 17వరకు ప్రతి ప్రభుత్వశాఖలో ఖాళీలను గుర్తించి క్యాలెండర్ రూపొందించి వాటిని ప్రతి ఏటా భర్తీ చేస్తాం అని తెలిపారు. టిఎస్ పిఎస్‌సిని ప్రక్షాళన చేసి నూతన బోర్డును నియమిస్తాం. ఎల్‌బి స్టేడియంలో ప్రియాంక చేసిన యూత్ డిక్లరేషన్ మేరకు బిస్వాల్ కమిటి నివేదికను అనుసరించి నియామకాలు జరుగుతాయని వంశీచంద్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో 3607 మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నా రని కెసిఆర్ కుటుంబ పాలన అంతమైతేనే వారి ఆత్మశాంతిస్తుంది. బంగారు తెలంగాణ కాకుండా నిరుద్యోగ తెలంగాణ ఏర్పాటు చేసిన కెసిఆర్‌ను బిఆర్ఎస్‌పార్టీని రానున్న ఎన్నికలలో ఓడించి బుద్ధిచెప్పాలని ఆయన కోరారు.బిస్వాల్ కమిటి నివేదిక ప్రకారం 1.91 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. ఉన్నత విద్యలో 12857 ఖాళీలు వున్నాయి. 22లక్షల మంది టిఎస్‌పిఎస్‌సిలో నమోదు చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని తెలంగాణ నిరుద్యోగ రేట్ 15.1శాతం వుందని ఆయన ఆవేదన చెందారు. బిఆర్ఎస్ విధానంతో 65లక్షల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కోల్పోయే అవకాశాలు ఏర్పడినాయని ఆయన అన్నారు,. తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇచ్చామని కెటిఆర్ చెబుతున్నారని అదే నిజమైతే బహిరంగ చర్చకు రావాలని వంశీ, కిరణ్‌కుమార్ రియాజ్‌లు కెటిఆర్‌ను సవాల్ చేశారు. మధ్యాహ్నం రెండుగంటలకు చర్చను ఆర్ట్స్ కళాశాల వద్ద జరుపుతామని చెప్పి వారు బయలుదేరి వెళ్ళారుకానీ అధికార పార్టీ నుంచి ఉలుకు పలుకు లేదు. ప్రెస్‌మీట్‌లో టిపిసిసి ఉపాధ్యక్షుడు చామలకిరణ్‌కుమార్‌రెడ్డి, అధికార ప్రతినిధులు రియాజ్ కమాలాకర్ రాంశెట్టి వచన్ పాల్గొన్నారు,

# నువ్వు చేయలేనప్పుడు డిఇఒ పోస్టు ఎందుకు?

**మళ్లీ ఒక నెల తర్వాత వస్తా, అప్పటికి మీలో మార్పు రాకపోతే జూనియర్ అసిస్టెంట్‌గా రివర్షన్ ఇస్తా, డీఈవో పై విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆగ్రహం**



డీఈవోపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం ఉదయం 10:25 గంటలకు నగరంలో తారకరామ కొట్టాలులోని మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ డీఈవో వి.నాగరాజు, డీవైఈవో పద్మప్రియ, ఎంఈవో వెంకటస్వామిలను పిలిచి అనంతపురంలో 30 మంది టీచర్లను ఎందుకు సర్‌ప్లస్ ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 3వ తరగతి గదిలోకి వెళ్ళి ఆ క్లాస్ టీచర్ విద్యార్థత, సబ్జెక్టును అడిగి తెలుసుకున్నారు. తెలుగు టీచర్ మ్యాథ్స్ చెబుతున్నాని, మ్యాథ్స్ టీచర్ తెలుగు చెబుతున్నారని గుర్తించారు. అప్సన అనే ఒక విద్యార్థి పుస్తకాలను తీసుకొని పరిశీలించగా...టీచర్ ఒక్క పేజీ కూడా కరెక్షన్ చేయలేదని, ఓ టీచర్ సెప్టెంబర్‌లో పూర్తి చేయాల్సిన సిలబస్‌ను అక్టోబర్ 28 వచ్చినా పూర్తి చేయలేదని గుర్తించారు. ఈ స్కూల్‌ను మీరు ఇన్‌స్పెక్షన్ చేశారా? లేదా? అని ఎంఈవోను ప్రశ్నించారు. తాను ఇన్‌స్పెక్షన్ చేయలేదని, కేవలం తనిఖీ మాత్రమే చేశానని చెప్పడంతో ఆయన తీరుపై ప్రిన్సిపాల్ సెక్రెటరీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తర్వాత డీఈవోగా నువ్వు ఎప్పుడు జాయిన్ అయ్యావని, ఎప్పటి నుంచి విద్యాశాఖలో పనిచేస్తున్నావని, గత రెండు నెలల నుంచి నువ్వు ఏమి చేశావో చెప్పు అని ప్రిన్సిపాల్ సెక్రెటరీ డీఈవో నాగరాజును ప్రశ్నించగా...తాను సెప్టెంబర్ 25వ తేదీ డీఈవోగా బాధ్యతలు స్వీకరించానని, దాదాపు 30 ఏళ్లుగా విద్యాశాఖలో పనిచేస్తున్నానని చెప్పడంతో ఆయన తీరుపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలుగు టీచర్ మ్యాథ్స్, మ్యాథ్స్ టీచర్ తెలుగు చెబుతున్నారు, స్టూడెంట్ బుక్స్ కరెక్షన్ చేయలేదు, ఎంఈవో కూడా ఇన్‌స్పెక్షన్ చేయలేదు...నువ్వు అయినా ఈ స్కూల్‌ని ఇన్‌స్పెక్షన్ చేశావా? లేదా? అని డీఈవోను ప్రశ్నించగా...తాను ఈ స్కూల్‌ను ఒక్క సారి కూడా ఇన్‌స్పెక్షన్ చేయలేదని చెప్పడంతో ఆయన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ...నువ్వు చేయలేనప్పుడు డీఈవో పోస్టు ఎందుకు తీసుకున్నావని ప్రశ్నించారు. నీకు జూనియర్ అసిస్టెంట్‌గా పోవాలని ఆశ ఉందా ? చెప్పు రివర్షన్ ఇస్తానని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తనకు సెలవు ఉన్నప్పటికీ స్కూల్స్ తనిఖీ చేస్తున్నాను. కానీ మీరెందుకు జిల్లాలో ఉండి స్కూల్స్ ఇన్‌స్పెక్షన్లు చేయడం లేదని గట్టిగా ప్రశ్నించారు. డీఈవో పోస్టు దేవుడు ఇచ్చిన వరం అని, అలాంటి పోస్టులోకి నువ్వు వచ్చి ఏం చేశావో చెప్పు అని డీఈవోను ప్రశ్నించారు. నీపై యాక్షన్ తీసుకోవడానికి ఆరాటపడుతున్నావా?, ఇప్పటి వరకు నువ్వు ఏమి చేశావో చెప్పు అని ప్రశ్నించారు. నేను రెండు రోజులు ముందు నుంచి నీతో ఫోన్లో మాట్లాడుతున్నానని, అయినా కూడా మీరు హుషారుగా లేకుంటే ఎలాగని ప్రశ్నించారు. వారంలో నీకు జూనియర్ అసిస్టెంట్‌గా రివర్షన్ ఇస్తానని, నేను ఆర్డర్ ఇస్తే ఏ కోర్టుకు వెళ్ళినా స్టే ఇవ్వదనే విషయాన్ని గుర్తు పెట్టుకో అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీకు ఒక నెల టైం ఇస్తున్నానని, షెడ్యూల్ ప్రకారంగా సిలబస్ చెప్పని టీచర్‌కు ఇచ్చే పనిష్మెంట్ ఎలా ఉండాలంటే మిగతా టీచర్లు అందరిలో కూడా మార్పు వచ్చేలా ఉండాలని ఆదేశించారు. ఆ తర్వాత 12:05 గంటలకు కోర్టు రోడ్డులోని నెహ్రూ మున్సిపల్ స్కూల్‌కి వెళ్ళి తనిఖీ చేశారు. ఆరో తరగతి గదిలోకి వెళ్ళి టీచర్లను పిలిచి వారి విద్యార్హత, ఏ సబ్జెక్టు చెబుతున్నారోనని ఆరా తీయగా...ఒక్క స్కూల్ అసిస్టెంట్ కూడా లేరని గుర్తించారు. అప్పుడు డీఈవో ఆఫీసులో ఏపీవోగా పనిచేస్తున్న నాగరాజును పిలిచి విద్యార్హత, సబ్జెక్టు అడగగా....ఫలాన సబెక్టు టీచర్ అని చెప్పారు. అలాంటి సబ్జెక్టు టీచర్‌ను డీఈవో ఆఫీసులో పెట్టుకోని ప్రిన్సిపాల్ సెక్రెటరీ వచ్చినప్పుడల్లా టీ, టిఫెన్ అందిస్తున్నారని, నాకు టీ, టిఫెన్ అందించడానికి సబ్జెక్టు టీచర్ అవసరమా?, సబ్జెక్టు టీచర్‌ను డీఈవో ఆఫీసులో పెట్టుకుంటే ఈ స్కూల్లో ఎవరు సబ్జెక్టు బోధిస్తారో చెప్పండి అని డీఈవో, డీవైఈవోలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో 444 మంది సర్‌ప్లస్ టీచర్లు ఉన్నారని, ఈ స్కూల్లో చూస్తే ఒక్క సబ్జెక్టు టీచర్ కూడా లేరని డీఈవో పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థుల పుస్తకాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ స్కూల్లో 1 నుంచి 8వ తరగతి వరకు ఎప్పుడెప్పుడు ఎంత సిలబస్ కంప్లీట్ చేశారు, షెడ్యూల్ ప్రకారంగా పూర్తి చేశారా? లేదా? అని విచారించి రిపోర్టు పంపించాలని డీఈవో, డీవైఈవోను ఆదేశించారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1:48 గంటలకు కోర్టు రోడ్డులోని గవర్నమెంట్ ఐటిఐ కళాశాలను తనిఖీ చేశారు. అక్కడ లెక్చరర్లకు పలు ప్రశ్నలు అడగగా...సరైన సమాధానాలు చెప్పకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులతో కూడా మాట్లాడారు. ఆ తర్వాత మధ్యాహ్నం ఆత్మకూరు మండలం పి.యాలేరు ప్రైమరీ స్కూల్‌ని తనిఖీ చేశారు. ఆ తర్వాత సాయంత్రం 5 గంటలకు తిరిగి అక్కడ నుంచి అనంతపురం బయలుదేరి 5:43 గంటలకు మానినేని హోటల్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత 5:55 గంటలకు రైల్వేస్టేషన్‌కు చేరుకొని 6:55 గంటలకు కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైల్‌లో విజయవాడకు బయలుదేరి వెళ్ళారు. దీంతో విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిసి వరప్రసాద్‌రావు, ఈఈ శివకుమార్, డీఈ జయరామ్, డీవైఈవోలు పద్మప్రియ, శంకర ప్రసాద్, సమగ్రశిక్ష ఏఎంవో చంద్రశేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ సెక్టోరియల్స్ గోపాల్‌కృష్ణ, గోవిందురెడ్డి, ఏఎస్‌వో గురుముని, ఏపివో నారాయణస్వామి, ఆర్ఐవో వెంకటరమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



'ప్రపంచ వ్యాప్త పోటీతత్వం దిశగా పాలిటెక్నిక్ విద్యా విధానంలో మార్పు' సదస్సును జ్యోతి ప్రజ్వలనతో ఆరంభిస్తున్న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్

# ఉపాధిని సృష్టించే విధంగా పాలిటెక్నికల్ కోర్సులు

**రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్**

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధి సృష్టించేలా పాలిటెక్నిక్ విద్య రూపాంతరం చెందాలని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ అన్నారు. ఉపాధి కోసం విద్య అన్న నానుడిని తిరగరాసే దిశలో ఈ మార్పు జరగాలన్నారు.రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ,సాంకేతిక విద్య శిక్షణా మండలి సంయుక్త అధ్వర్యంలో శనివారం విజయవాడలో "ప్రపంచ వ్యాప్త పోటీతత్వం దిశగా పాలిటెక్నిక్ విద్యా విధానంలో మార్పు" అనే అంశంపై ప్రభుత్వ ప్రైవేటు పాలిటెక్నిక్‌ల ప్రిన్సిపాల్స్‌తో ప్రత్యేక సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సురేష్‌కుమార్ సాంకేతిక విద్యామండలి కమీషనర్ చదలవాడ నాగరాణితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసారు.ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ నేటి సమాజానికి పాలిటెక్నిక్ విద్యార్ధుల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. పాలిటెక్నిక్ అంటే ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశం అనే ధోరణిని విడనాటి స్వతంత్ర పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తన కెరీర్‌ను అద్భుతంగా మలచుకునేందుకు ఆన్‌లైన్ అప్ డేటెల్ కోర్సులు నేర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చివరి సంవత్సరం పాలిటెక్నిక్ నాటికి ఒక ఆర్టికల్ రాయగలిగిన స్థాయిలో తీర్చిదిద్దబడాలన్నారు. తప్పుదారి ప్రయాణంలో ఎంతదూరం వెళ్ళినా విజయం సమకూరదన్న విషయాన్ని విద్యార్ధులు మరువరాదన్నారు. యురోపియన్ దేశాల్లో జనాభా తగ్గుతోందని, ఇండియా వంటి దేశాలలో మానవ వనరుల కొరత లేదన్నారు. ఇది రానున్న కాలంలో మనకు మరింతగా అంతర్జాతీయ ఉపాధిని అందిస్తుందని, అయితే నైపుణ్యం కలిగి ఉంటేనే అవకాశాలు దక్కుతాయన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సాంకేతిక విద్యాశాఖ కమీషనర్,సాంకేతిక విద్యా శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్ధులు ప్రపంచ పారిశ్రామిక రంగంలో అత్యుత్తమ ఉద్యోగులుగా నిలిచేలా జాతీయ విద్యా విధానం-2020 రూపుదిద్దుకుంటుందన్నారు. ఎస్ఎస్ క్యూఎఫ్ మార్గదర్శకాలకనుగుణంగా యాడ్ ఆన్ కోర్సులను రూపొందిస్తున్నామని, పాలిటెక్నిక్ విద్యార్ధులకు ఆ కోర్సులో ఇంటెన్సివ్ ట్రైనింగ్ పొందే అవకాశం కల్పిస్తామని తెలిపారు. నేషనల్ క్రెడిట్ ఫ్రేం వర్క్ సూచించిన ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ డాక్టర్ ఏంపీవీ రామకృష్ణ 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్థు.ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్యాశాఖ అదనపు సంచాలకులు వి.పద్మారావు,ఎస్‌బీటీఈటీ కార్యదర్శి కెవి రమణబాబు,ఏయూ రీజియన్ ఆర్జెడీ సత్యన్నారాయణమూర్తి,ఎస్వీయూ రీజియన్ ఆర్జెడీ నిర్మల్‌కుమార్ ప్రియ,కేంద్ర కార్యాలయ ఉన్నతాధికారులు విజయభాస్కర్, జానకిరాం, కళ్యాణ్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు సిఎం జగన్: సామినేని





అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీచేస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, ప్రభుత్వవైద్యశాలకు బెడ్స్ బహూకరిస్తున్న రాంకో సిమెంట్స్ ప్రతినిధులు

**జగ్గయ్యపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైద్యరంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇస్తున్న ప్రాధాన్యత దేశంలోని ఏరాష్ట్రంలో కూడా లేదని, ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు మాదిరిగా సిఎం జగన్మోహనరెడ్డే వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ విప్, టిటిడి పాలకవర్గ సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో శనివారం వైద్యసేవలు పొందేందుకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను పలు వురు బాధితులకు ఆయన అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఒకవైపు ఆరోగ్యశ్రీ పథకంతో ఎందరో పేదలు ఉచిత వైద్య సేవలు పొందుతుంటే మరొకవైపు సిఎంఆర్ఎఫ్ కింద అత్యవసరంగా మరింత మందికి బాసటగా నిలుస్తున్నారని, ప్రతి కుటుంబానికి ఆర్ధికాభివృద్ధి కల్పించేందుకు సిఎం కృషిచేస్తున్నారని అన్నారు.

**మృతుని కుటుంబానికి భోజనాలు ఏర్పాటు:** రాజన్న ఉచిత భోజన కార్యక్రమాన్ని ఒకపక్క కొనసాగిస్తూనే ఎవరి కుటుంబంలోనైనా మరణం సంభవిస్తే వారికి, వారి బంధులకు రాజన్న క్యాంటీన్ ద్వారా దాదాపు 100మందికి సరిపడ భోజనాలను ఉదయభాను పంపిణీ చేస్తూ వితరణ ప్రదర్శించారు. జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన ఆదిమళ్ళ రామయ్య మరణించగా అంత్యక్రియులు జరిగే లోపు ఉచిత భోజనశాల నిర్వాహకులు జివిడి ప్రసాదు, పిపిడి ప్రసాదు ఉదయభాను సూచనలతో వారికి భోజనాలను అందజేశారు. శనివారం భోజన శిబిరంలో1240మందికి భోజనాలు పంపిణీ చేశారు.

**డయాలసిస్ కేంద్రానికి బెడ్స్ అందజేత:** జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలలోని డయాలసిస్ కేంద్రానికి ప్రభుత్వవిప్ ఉదయభాను కృషితో రాంకో సిమెంట్స్ యాజమాన్యం వారు త్రీ ఫోల్డ్ బెడ్స్‌ను వితరణగా అందించారు. శనివారం ప్రభుత్వవైద్యశాల అభివృద్ధి కమిటి సభ్యులు కఠారి హరిబాబు (ఆర్యా)కు డాక్టర్ అజయ్‌రెడ్డి రూ.70 వేల విలువచేసే బెడ్స్‌ను అందజేశారు. కాగా ఇప్పటికే ఉదయభాను కృషితో ప్రభుత్వ వైద్యశాలకు మూడుకోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు చేపట్టగా 30 పడకల నుండి 50 పడకలకు ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేశారు. అంతేకాకుండా ఆసుపత్రి ఆవరణలో రూ.30 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్లు, ఇన్-అవుట్ గేట్లు కూడా ఏర్పాటుచేశారు.

కాగా ఈకార్యక్రమంలో రాంకో సిమెంట్స్ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవత్సవ్, జనరల్ మేనేజర్ రాజ కేశవ ప్రసాదు, జిఎం ఫరూక్ మహ్మద్, డిజిఎం సీతారామరాజు కూడా పాల్గొన్నారు.

# 'నిజం గెలవాలి' నినాదంతో వైఎస్సార్సీ, తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రకంపనలు

**జగన్ మెప్పుకోసం రోజా ఇష్టానుసారంగా దిగజారుడు వ్యాఖ్యలు**

**బాధాతప్త హృదయంతో భువనేశ్వరి ప్రజల్లోకి వస్తే ఆమెపై విమర్శలా?**

**మీడియా సమావేశంలో తెలుగు మహిళ నాయకురాలు సందిరెడ్డి గాయత్రి**



**అమరావతి, అక్టోబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి మెప్పుకోసం రోజా తాను మహిళననే విషయం మర్చిపోయి మాట్లాడుతున్నారని తెలుగుమహిళ నాయకురాలు సందిరెడ్డి గాయత్రి విమర్శించారు. చెక్‌బౌన్స్ కేసు నుంచి తప్పించుకోవటానికి ఈ రాష్ట్రానికి వచ్చి దాక్కున్న రోజాకు భారీవిల్లాలు, లగ్జరీకార్లు, వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయని ఆమె ప్రశ్నించారు. శనివారం టిడిపి జాతీయ కార్యాలయంలో గాయత్రి మీడియాతో మాట్లాడారు. మంత్రిగా ఉన్న రోజా, తన అన్న జగన్‌తో మాట్లాడి తన ఆస్తులపై సిబిఐ విచారణ జరిపించుకోకుండా ఉత్తుత్తి మాటలు చెప్పి తప్పించుకుంటున్నారని అన్నారు. నిజం గెలవాలి' అనే నినాదం వైకాపాలో, తాడేపల్లిప్యాలెస్‌లో ప్రకంపనలు సృష్టిస్తోందని అనటానికి మంత్రి రోజా దిగజారుడు వ్యాఖ్యలే నిదర్శనమని అన్నారు. నిజం గెలవాలని చంద్రబాబుకు మద్దతుగా ప్రజల్లోకి వెళ్లిన భువనేశ్వరిని విమర్శించే ముందు జగన్‌రెడ్డి తన బాబాయ్‌ను చంపినవారికి శిక్షపడాలని, ఆయన హత్యోదంతంలో నిజం గెలవాలని ఎందుకు ప్రజల్లోకి వెళ్లలేకపోయారో చెప్పగల ధైర్యం రోజాకు ఉందా? అని నిలదీశారు. వివేకానంద రెడ్డి హత్యకేసు విచారణ ఏళ్లతరబడి సాగుతున్నా, అసలైన దోషులు న్యాయస్థానాలు, దర్యాప్తు సంస్థల కళ్లుగప్పి బయట తిరుగుతున్నా జగన్‌గానీ, మంత్రులు గానీ, ఎందుకు ఆ విషయంపై పోరాడలేదన్నారు. సొంత బాబాయ్ కోసం జగన్ ముందుకు రాకపోవటానికి ప్రధాన కారణం ఆయనే అసలు దోషి కాబట్టి అని అన్నారు. తన భర్తకు జరిగిన అన్యాయంకంటే, రాష్ట్రానికి, ప్రజలకు జరిగే అన్యాయంపై తీవ్ర కలతచెంది, బాధాతప్త హృదయంతో భువనేశ్వరి ప్రజల్లోకి వస్తే సిగ్గులేకుండా అలాంటి అమెపై విమర్శలుచేస్తారా? అని ప్రశ్నించారు. భువనమ్మ ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చేసిన సేవా కార్యక్రమాలు వెలకట్టలేవని, ఎన్నో వేల కుటుంబాలు, ఎందరి జీవితాల్లోనో తన సేవా కార్యక్రమాల ద్వారా వెలుగులు నింపారన్నారు. అలాంటి మానవవతా మూర్తిని విమర్శించే ముందు రోజా తన బతుకు ఏంటో ఒక్కసారి ఆలోచించుకుంటే మంచిదన్నారు. ప్రజల సొమ్ము కొట్టేసి భారీ ప్యాలెస్‌లు కట్టుకుని వాటిలో రాజభోగాలు అనుభవిస్తున్న జగన్‌రెడ్డి పేదవాడా? అని అన్నారు. రోజాకు, జగన్‌రెడ్డికి ఈ నాలుగున్నరేళ్లలో వచ్చిన అవినీతి సొమ్ము వివరాలు బయటపెట్టే ధైర్యం రోజాకు ఉందా? అని నిలదీశారు. ఎంపి గోరంట్ల వ్యాఖ్యలు జగన్‌రెడ్డి చావు రాజకీయాలకు నిదర్శనంగా నిలిచాయన్నారు. గతంలో కూడా స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తి ఎన్ఎస్‌జి భద్రత లేకపోతే చంద్రబాబు ఫినిష్ అని మాట్లాడారని, వైకాపా ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా పలు సందర్భాల్లో పేట్రేగిపోయి మాట్లాడారని అన్నారు. జగన్ ఒడ్డి సహా ప్రభుత్వ పెద్దల మాటలు గమనిస్తే , వారు ఎంత రాక్షసత్వంగా, కర్కశత్వంతో ఆలోచిస్తున్నారో అర్ధమవుతోందని గాయత్రి అన్నారు.

# తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి గొప్ప మానవతా వాది

**75వ జయంతి వేడుకల్లో పలువురు వక్తలు వెల్లడి**



సభలో మాట్లాడుతున్న తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో :** తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి గొప్ప మానవతా వాది అని, రక్తదాతల ఉద్యమాన్ని దశ, దిశలా చాటి చెప్పిన మహా ఉద్యమ నేత అని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. జనవిజ్ఞాన వేదికలో ఏతువాద సంఘంలో పనిచేసి మూడ నమ్మకాలకు వ్యతిరేకంగా ఎంతో ప్రచారం చేశాడని, మానవతా రక్తదాతల బృందం కన్వీనర్‌గా రక్తదాతల ఉద్యమంలోకీలకంగా పని చేసి ఎందరికో ఆదర్శుడయ్యారని ఆయన జీవితాంతం సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించాలని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. స్థానిక 3వ రోడ్డులోని జిఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి మానవతా రక్తదాతల బృందం వ్యవస్థాపకులు తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి 75వ జన్మదిన వేడుకలను నిరాడంబరంగా మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రజా సంఘాలు, బంధువుల సమక్షంలో కన్నుల పండువగా ఈ సందర్భంగా రచయితలు, ప్రజా సంఘాల నేతలు రాజకీయ నేతలు తమ ప్రసంగాల్లో తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్కే యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ రామకృష్ణరెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కెవిఎస్.వెంకటేశ్వర్‌రావు, ఏపిపిఎస్‌సి మాజీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, డాక్టర్ శైలజానాథ్, మాజీ జడ్పి చైర్మన్ తోపుదుర్తి కవిత, జిల్లా పరిషత్ మాజీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వెన్నపూస రవీంద్రారెడ్డి, బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ కెవి.రమణ, వైసీపీ నాయకులు డి.ఎరిస్వామిరెడ్డి, సిపిఐ నాయకులు రమణ, ప్రముఖ న్యాయవాది ఐదుకల్లు రవీంద్రనాథ్, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, కుమారులు లెనిన్‌బాబు, మాజీ సర్పంచు బికె.ప్రదీప్‌రెడ్డి, బికె.రంగారెడ్డి, గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల అధినేతలు రఘునాథరెడ్డి, వి.కె.వాణి, ప్రముఖ డాక్టర్లు డా.గేయానంద్, డాక్టర్ ప్రసూన, డా.అరుణ, డా.కొండయ్య, డా.శివకుమార్, ప్రముఖ రచయితలు రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ శాంతి నారాయణ, డా.నాగేంద్ర, సిపిఐఎంఎల్ పెద్దన్న, రైతు కూలీ సంఘం నాయకులు నాగరాజు తదితరులు ఎందరో ప్రజా సంఘాల ప్రతినిధులు రిటైర్డ్ అధికారులు శ్రేయోభిలాషులు, బంధువులు కార్యక్రమంలో పాల్గొని తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి సేవలను కొనియాడటంతోపాటు 75వ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



హాజరైన శ్రేయోభిలాషులు, మిత్రులు

# గ్రహణం కాలంలో ఆలయ కవాట బంధనం

**అంగరంగ వైభవంగా గిరి ప్రదక్షిణ**

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం వైదిక కమిటీ సూచనల మేరకు శనివారం రాత్రి రాహుగ్రస్త పాక్షిక చంద్ర గ్రహణం సందర్భంగా ప్రదోష కాలమందు అమ్మవారికి పంచహారతుల సేవ నిర్వహించిన అనంతరం ప్రధానాలయం మరియు ఉపాలయాలు కవాట బంధనం చేయడం జరిగినది. గ్రహణానంతరం కవాట ఉద్ఘాటన గావించి ప్రధాన మరియు ఉపాలయాల దేవతా మూర్తులకు స్నపనాది అభిషేకాలు పూజాధికాలు నిర్వర్తించి ఉదయం 9గంటలకు భక్తులను యథావిధిగా దర్శనము ఆర్జిత సేవలు తదితరాలకు అనుమతించబడతారని ఆలయ అధికారులు తెలిపారు.



పల్లకిలో నగరోత్సవంలో స్వామి అమ్మవార్లు

**అంగరంగ వైభవంగా గిరి ప్రదక్షిణ :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ గంగా పార్వతి సమేత మల్లేశ్వర స్వామివార్లు శోభకృత్ నామ సంవత్సరం పౌర్ణమి సందర్భంగా కొండదిగి భక్తుల మధ్య గిరి ప్రదక్షిణగా నగర విహారంలో కనువిందు చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణలతోమంగళ వాయిధ్య నడుమ భక్తులు అమ్మవారి నామస్మరణ ఘోషతో ఘాట్‌రోడ్డు ఆరంభంలో కొలువైన శ్రీ కామధేను అమ్మవారి ఆలయం ఎదుట ఆలయ స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ ఆద్వర్యంలో వైదిక సిబ్బంది శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షిణ ప్రారంభించగా ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, ఆలయ ఈఇ లింగం రమాదేవి, ఏఈవో పి.చంద్రశేఖర్ మరియు ఆలయ అధికారులు గిరిప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ గిరిప్రదక్షిణ భక్తుల నీరాజనాల నడుమ పూలు పండ్లు కొబ్బరి కాయల సమర్పణలతో కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మసెంటర్, బ్రాహ్మణవీధి గుండా ఉదయం 9 గంటలకు కనకదుర్గానగర్ మహామండపానికి చేరుకున్నది.

**స్వామి అమ్మవార్ల సన్నిధిలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థమై మాజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్ అండ్ డి చైర్మన్ మరియు కేంద్ర రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు డా.జి.సతీష్‌రెడ్డి రాగా ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించి, వారికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించిన అనంతరంవేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము, అమ్మవారి చిత్రపటము, శేషవస్త్రము అందచేశారు.



గ్రహణం సందర్భంగా ఆలయ కవాట బంధనం



ఆలయ ఆశీర్వచన మండపంలో కేంద్ర రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు జి.సతీష్‌రెడ్డి

# తెలంగాణ కందిపప్పు ఎపికి

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ కందిపప్పు సరఫరా కానుంది. దీనికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లోని జగన్మోహన్‌రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్టంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డులు ఉన్న వారందరికీ కందిపప్పు పంపిణీ చేయాలని నిర్ణయించింది. వచ్చే నెల నుండి క్రమం తప్పకుండా రేషన్‌దారులకు కిలో చొప్పున కందిపప్పు అందించనుంది. దీని కోసం ఆంధ్రప్రదేశన అధికారులు 10 వేల టన్నుల కందిపప్పును కొనుగోలు చేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్‌కు (హాకా) ఆర్డర్లు ఇచ్చింది. అయితే అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ తమ వద్ద తగినంతగా కందిపప్పు నిల్వలు లేవని, ఇందువల్ల 7,200 టన్నులను సరఫరా చేస్తామని స్పష్టం చేసింది. ఇందులో ముందుగా తొలి విడగా 3,660 టన్నులు, రెండో విడతలో 3,540 టన్నులను అందించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ అధికారులకు తెలియచేసింది.

కొంత మంది చిన్నారులు ఇంటికెవరైనా బంధువులు, స్నేహితు లొచ్చినప్పుడు ప్రవర్తన మారుతుంది. అందరి ఎందుట అమ్మని ఎంత మాటైనా వెనుకాడకుండా అనేస్తారు. ఈ మార్పు వారిలో ఎందుకొస్తుందో గుర్తించాలి అంటున్నారు నిపుణులు. ఎదుటివారి ముందు ఎలా ప్రవర్తించాలో, ఎలా మాట్లాడాలో నేర్పించాలి. వీటిని అలవరచాలంటే వారిపట్ల పెద్దవాళ్లు ప్రేమగా, సున్నితంగా ప్రవర్తించాలంటున్నారు.



# ప్రేమతో వారిని మార్చుకోవాలి

**చూసి నేర్చుకుంటే..** తోటి పిల్లలు, ఇంట్లో తోబుట్టువులు లేదా తల్లిదండ్రుల ప్రవర్తన చూసి పిల్లలు చాలా నేర్చుకుంటారు. చూసి నేర్చుకోడం మాత్రమే తెలిసే బాల్యాన్ని మంచి అలవాట్లతో నింపే బాధ్యత తల్లిదండ్రులదే. వారెదుట పెద్దవాళ్లు ఒకరినొకరు మాటలతో నిందించుకోవడం, అవమానించుకోవడం వంటివి చేస్తే వారి మనసులో ఆయా వ్యక్తులపై కొన్ని స్థిరమైన అభిప్రాయాలను ఏర్పరుచుకుంటారు. ఎవరైనా వచ్చినప్పుడు తమ మాటల్లో వాటిని ఉపయోగిస్తారు. ఈ సందర్భాల్లో పిల్లలను దండించకూడదు. ఎదుటివారి ముందు వారిని అవమానించకూడదు. ముందుగా ఇంటి వాతావరణం పిల్లలకు అనువుగా ఉందా లేదా ఆలోచించాలి. వారి శారీరక ఎదుగుదల కోసం ఆహారాన్ని ఎలా తినిపిస్తామో, అలాగే వారి మానసికారోగ్యాన్ని పెంపొందించేలా వాతావరణాన్ని కల్పించాలి.

**భయపెట్టి...** కొందరు చిన్నారులేదైనా పొరపాటు చేస్తే క్రమశిక్షణ లేదంటూ వారిని భయపెట్టడానికి పెద్దవాళ్లు చూస్తారు. మరికొందరైతే మరోసారి ఇలా ప్రర్తించావంటే ఇంట్లోంచి గెంటేస్తా అని బెదిరిస్తారు. ఇవన్నీ చిన్నారులపై తీవ్ర ప్రభావం చూపుతాయి. క్రమశిక్షణ మాట అటుంచి వారు మానసికంగా కుంగుబాటుకు గురవుతారు. ఇది పెద్దవాళ్లపై కోపంగానూ మారే ప్రమాదం ఉంది. దీంతో చదువులో వెనకబడటం, తోటి పిల్లలతో కలిసి ఆడకపోవడం లేదా ఎవరైనా వచ్చినప్పుడు వారి కోపాన్ని ప్రదర్శించడం వంటివి చేస్తారు. చిన్నచిన్న పొరపాట్లు చేసినప్పుడు పిల్లలను దండించడం, భయపెట్టడం కాకుండా ప్రేమగా దగ్గరకు తీసుకొని అది సరైనది కాదని నెమ్మదిగా చెబితే చాలు. క్రమేపీ వారిలో మార్పు కనిపిస్తుంది. ❑

# మొదటి తెలుగు మహిళా మైనింగ్ ఇంజినీర్‌గా..

'భూగర్భ గనులు, తవ్వకాలంటే.. మగవాళ్లే గుర్తుకురావాలా? ఈ రంగంలో అమ్మాయి లెందుకు అడుగుపెట్ట కూడదు? పత్రికా ఇంటర్వ్యూలో ఓ మహిళా శాస్త్రవేత్త అన్నమాటలని ఆ అమ్మాయి మర్చిపోలేకపోయింది. ఆ మాటలే ఆమె కెరియర్‌ని మలుపు తిప్పాయి. కోల్ ఇండియాలో అంకం అఖిల సాహితిని మొదటి తెలుగు మహిళా మైనింగ్ ఇంజినీర్‌గా తీర్చిదిద్దాయి. ఆ అనుభవాలని గుర్చి మనం తెలుసుకుందాం.

అబ్బాయిలకు మాత్రమే.. 2019 వరకూ భూగర్భగనుల్లో ఉద్యోగావకాశాల ప్రకటనలు ఇలానే ఉండేవి. ఇప్పుడిప్పుడే అమ్మాయిలు ఈ రంగంలోకి అడుగుపెడుతూ చరిత్ర సృష్టిస్తున్నారు. మాది జగిత్యాల జిల్లా కొదడ కొడిమ్యాల మండలం. నాన్న జనార్దన్ ఆర్టీసీలో కండక్టర్‌గా పనిచేస్తున్నారు. అమ్మ పద్మ.. కొడిమ్యాల మాజీ ఎంపిటిసి సభ్యురాలు. కరీంనగర్‌లో ఇంటర్ అయ్యాక.. కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైన్స్‌లో ఇంజినీరింగ్ చదివా. 2022లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ కూడా చేశా. ఇంట్లో వాళ్లని ఒప్పించి ఈ రంగంలోకి రావడానికి కారణం ఓ ఇంటర్వ్యూ.

**ఆమె స్ఫూర్తితో...** చంద్రాని వర్మ ప్రసాద్.. మన దేశంలో మొదటి మహిళా మైనింగ్ ఇంజినీర్‌ఆమె. వాళ్ల నాన్న మైన్ మేనేజర్. దాంతో ఆసక్తి కొద్దీ ఈ రంగంలో డిప్లొమా చేసినా, మహిళ అన్న కారణంతో క్షేత్రస్థాయిలో పనిచేయడానికి అప్పట్లో తనకి అవకాశం ఇవ్వలేదు. దానికోసం ఆమె పెద్ద పోరాటమే చేశారు. ఆ తర్వాత సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైన్స్ అండ్ ఫ్యూయల్ రిసెర్చ్ సెంటర్‌లో సీనియర్ శాస్త్రవేత్తగా స్థిరపడ్డారు. ఆమె ఇంటర్వ్యూ చూసి, నేనూ మైనింగ్‌పై ప్రేమను పెంచుకున్నా. ఇంట్లో చెబితే ఒప్పుకోలేదు. అమ్మాయిలు అడుగుపెట్టని రంగం ఎలా ఉంటుందోనని కంగారు పడ్డారు. కానీ నా ఉత్సాహం చూసి కాదనలేకపోయారు. వేసవిలో ఒకేషనల్ శిక్షణలో భాగంగా బీటెక్ రెండు, మూడు సంవత్సరాల్లో సింగరేణి ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌లో 45 రోజుల చొప్పున శిక్షణ అందుకున్నా. ఆ తర్వాత చేస్తే అక్కడే పని చేయాలన్నంత పట్టుదలగా ఉండేదాన్ని. కానీ అప్పటికి దక్షిణాది నుంచి భూగర్భ గనుల్లో పనిచేసే అమ్మాయిలే లేరు. మా ప్రొఫెసర్ల ప్రోత్సాహమే నన్ను ముందుకు నడిపించింది.



**కోల్ ఇండియాలో ఉద్యోగం....** ఎంటెక్ చివరి ఏడాది చదువుతుండగానే గేన్‌వెల్ కోమోసేల్స్ సంస్థలో ఉద్యోగం వచ్చింది. ఆ వెంటనే టాటా స్టీల్‌లో. దాంతో టాటా సంస్థలో చేరి నాలుగు నెలలు పనిచేశా. ఆ తర్వాత కోల్ ఇండియాలో అవకాశం వచ్చింది. తెలుగు రాష్ట్రాల నుంచి ఈ సంస్థలో ఉద్యోగం సాధించిన మొదటి అమ్మాయిని. ఇందులో ఎనిమిది విభాగాలు ఉంటాయి. అందులో వెస్టన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ కంపెనీ ఒకటి. ఇందులో చేరిన మొదటి మహిళా ఇంజినీర్‌ని నేను. ప్రస్తుతం మహారాష్ట్రలోని బల్లార్షాలో భూగర్భ గనుల్లో పనిచేస్తున్నా. నిత్యం సవాళ్లు నిండిన పని ఇది. రోజూ భూగర్భ గనుల్లోకి 3కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాలి. మగవాళ్లతో కలిసి పనిచేయాలి. ఎప్పుడైనా ప్రమాదకర వాయువులు వెలువడే అవకాశం ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకొనే పనిచేసుకోవాలి. కానీ మేమెంతో మంది అమ్మాయిలకు స్ఫూర్తి. అందుకే సవాళ్లకు వెనుకడుగు వేయను. జనవరిలో నిర్వహించిన కర్మయోగా ప్రారంభ్ కార్యక్రమంలో భాగంగా మాపై చిత్రీకరించిన వీడియోను ప్రధాని నరేంద్రమోడీ ఎదుట ప్రదర్శించారు. అబ్బాయిలకు దీటుగా అమ్మాయిలు కూడా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు. మైనింగ్‌లో మన దేశంతోపాటు విదేశాల్లోనూ అమ్మాయిలకు మంచి ఉద్యోగావకాశాలున్నాయి. ❑



# బ్రిస్క్ వాక్ చేస్తున్నారా..

**బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు** ఎలా నడుస్తున్నారన్నది చాలా ముఖ్యం. 'సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్' (సిడిసి) నిబంధన ప్రకారం నిమిషానికి 100 అడుగులు ఉండేలా బ్రిస్క్ వాక్ చేయాలి. దీన్ని కన్నా ఎక్కువ అడుగులతో బ్రిస్క్ వాక్ చేస్తే తప్పుగా బ్రిస్క్ వాకింగ్ చేస్తున్నారని గమనించుకోవాలి.



▸ నడిచేటప్పుడు చేతులను ఎక్కువగా ఊపుతూ నడుస్తుంటారు. అలా చేస్తే బ్రిస్క్ వాకింగ్ సరిగా చేయడం లేదని అర్థం. చేతులను ఎక్కువగా ఊపడం వల్ల నడక వేగం ఏమీ పెరగదు. అందుకే మీ శరీరం సెంటర్ లైన్‌ని చేతుల కదలికలు దాటకుండా చూసుకోవాలి. బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు మోచేతులను 90 డిగ్రీల పొజిషన్‌లో ఉంచాలి. చేతులను బిగదీసినట్టు ఉంచకుండా రిలాక్సింగ్‌గా ఉంచాలి.

▸ బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు నడుమును అటు ఇటు తప్పుతుంటారు. ఫాస్ట్ రన్నింగ్ చేసేటప్పుడు అలా సహజంగా జరుగుతుంది. కానీ బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు మాత్రం అలా నడుమును ఇష్టమొచ్చినట్టు అటు ఇటు ట్విస్టు చేయకూడదు.

▸ బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు తల వంచుకుని నడిస్తే అటు ఇటు ట్విస్టు చేయకూడదు. ▸ బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు వెన్నుముకను నిటారుగా ఉంచామా లేదా అన్న దానిపై దృష్టిపెట్టాలి. వీపుగూనిగా పెట్టి ముందుకు వంగుతూ నడవొద్దు.

▸ బ్రిస్క్ వాక్‌లో కాళ్ల కదలికలు కూడా ముఖ్యమే. బొటనవేళ్లు ముందుకుపడేలా అడుగులు వేయాలి. కాలుపైకి ఎత్తి ముందుకు వేస్తూ హిప్ భాగం వద్ద తొడలు ఫ్లెక్సిబుల్‌గా పెట్టుకోవాలి.

▸ ఏటవాలు ప్రాంతంలో బ్రిస్క్ వాక్ చేసేటప్పుడు పాదాలను బ్యాలెన్స్ చేసుకోవాలి. వీపు భాగం నిటారుగా ఉంచాలి. చిన్న చిన్న అడుగులు వేస్తూ నడక వేగం తగ్గించాలి. మోకాళ్లను కొద్దిగా ముందుకు వంచాలి. ఇలా చేయడం వల్ల కీళ్లపై తక్కువ ప్రభావం పడుతుంది. బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు ఈ విషయాలను గుర్తు పెట్టుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. ❑

## చెలి చిట్కా



గోధుమపిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగిపాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# టిక్కా.. టిక్కా.. రుచులు

రేష్మి, తోపు, కాసుంది ముర్గ్, ముల్తానీ పనీర్.. ఇలా టిక్కాల్లో ఎన్ని వైరైటీలో! దేన్ని చూసినా నోరూరుతుంది. కానీ పెద్ద ప్రహసనంలా ఎక్కువ సమయం పడుతుందంటే.. చేసేందుకు కొంచెం వెనకాడతాం. అందుకే.. సులువుగా పూర్తయ్యే ఈ టిక్కా రకాలు చేసి ఆస్వాదించండి!

## రాజ్మా గలౌటి



కావలసినవి :... రాజ్మా బీన్స్-కప్పు, బంగాళదుంపలు-2, బ్రెడ్ ముక్కలు-3 చెంచాలు, ఉల్లిపాయ-1, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, పచ్చిమిర్చి-2, పసుపు-అర చెంచా, కాశ్మీరీ రెడ్ చిల్లీ పొడర్-రెండు చెంచాలు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా-చెంచా చొప్పున, మిరియాల పొడి-అరచెంచా, పుదీనా ఆకులు-కొద్దిగా, కొత్తిమీర తరుగు-చారెడు, వెన్న-చెంచా, నూనె, ఉప్పు.

**తయారీ :** ముందు రోజు రాత్రి నానబెట్టిన రాజ్మా గింజలు, బంగాళదుంపలను ఉడికించాలి. రాజ్మాలో నీటిని తీసేసి గ్రైండ్ చేయాలి. బంగాళదుంపల పొట్టు తీసి మెదపాలి. కడాయిలో నూనె కాగాక.. ఉల్లిపాయ ముక్కలు, పుదీనా ఆకులు, అల్లం వెల్లుల్లి ముద్ద, పచ్చిమిర్చి ముక్కలు, ఉప్పు, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, మిరియాల పొడి, కారం-వరుసగా వేయాలి. అవి కొంచెం వేగాక గ్రైండ్ చేసిన రాజ్మా, బంగాళదుంపల ముద్ద, బ్రెడ్ ముక్కలు వెన్న వేసి రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి దించేయాలి. కాస్త చల్లారనిచ్చి.. కొత్తిమీర తరుగు వేసి మెత్తగా అయ్యేలా కలిపి.. ఆ మిశ్రమంతో గలౌటీలు చేసి, ప్యాన్‌లో వేయిస్తే సరిపోతుంది.

## ఇడ్లీతో..



కావలసినవి : ఇడ్లీ పిండి-పావు కిలో,కొత్తిమీర తరుగు-చారెడు, క్యారెట్ తురుము, సన్నగా తరిగిన బీన్స్, పచ్చి బఠాణీలు - ఒక్కో కప్పు చొప్పున, జీలకర్ర పొడి, కారం-చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా, గరంమసాలా-అరచెంచా, నూనె, ఉప్పు-తగినంత.

తయారీ : ఆవిరి మీద ఉడికించి తీసిన ఇడ్లీలు చల్లారాక.. చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అందులో కొత్తిమీర, క్యారెట్ తురుము, బీన్స్ ముక్కలు, ఉడికించిన బఠాణీలు, కారం, ఉప్పు, పసుపు, గరంమసాలా, జీలకర్ర పొడి-వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని నిమ్మకాయ పరిమాణంలో తీసుకుని టిక్కాలుగా చేసకోవాలి. చేతులకు నూనె రాసుకుని చేస్తే.. అతుక్కోకుండా ఉంటాయి. ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి దోరగా వేయించాలి. వాటిని తిరగేసి రెండోవైపు కూడా వేయిస్తే సరి.. ఇడ్లీలు విసుగనిపించినప్పుడు ఇలా చేస్తే అంతా ఇష్టంగా తింటారు.

## మష్రూమ్స్‌తో..



**కావలసినవి :** యోగర్ట్-కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద - చెంచా, కాశ్మీరీ కారప్పొడి-రెండు చెంచాలు, గరం మసాలా-చెంచా, మెంతి ఆకుల పొడి-చెంచా, వెన్న-చెంచా, నిమ్మరసం-అర చెంచా, బటన్ మష్రూమ్స్-16, రెడ్ క్యాప్సికం-3, గ్రీన్ క్యాప్సికం-3, నూనె, ఉప్పు.

**తయారీ :** ముందుగా మష్రూమ్స్‌ను కడిగి సిద్ధం చేసుకోవాలి. రెడ్, గ్రీన్ క్యాప్సికం కొంచెం పెద్ద ముక్కలుగా కోసుకోవాలి. ఒక పాత్రలో యోగర్ట్, అల్లం వెల్లుల్లి ముద్ద, కాశ్మీరీ కారప్పొడి, గరం మసాలా, మెంతి ఆకుల పొడి, ఉప్పు, నిమ్మరసం, మష్రూమ్స్, క్యాప్సికం ముక్కలు వేసి బాగా కలపాలి. అరగంట నానబెట్టి.. మష్రూమ్స్, రెడ్, గ్రీన్ క్యాప్సికంలను పుల్లలకు గుచ్చిర అవెన్‌లో బేక్ చేయాలి. పది నిమిషాల తర్వాత బయటకు తీసి, బ్రష్‌తో కొంచెం వెన్న అద్దితే సరిపోతుంది. ఇవి గ్రీన్ చట్నీతో చాలా బాగుంటాయి.

## పనీర్‌తో...



**కావలసినవి :** బంగాళ దుంపలు-3, పనీర్-కప్పు, పచ్చిమిర్చి-4, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, పసుపు-పావు చెంచా, జీలకర్ర పొడి, ఛాట్ మసాలా, ఆమ్‌చూర్, కారం-చెంచా చొప్పున, పుదీనా ఆకులు-చారెడు, కత్తిమీర తరుగు అరకప్పు, మొక్కజొన్న పిండి-అరకప్పు, నిమ్మరసం-చెంచా, నూనె, ఉప్పు.

**తయారీ :** బంగాళ దుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లులి ముద్ద, పసుపేఉ, కారం, ఉప్పు, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్, ఛాట్ మసాలా, పుదీనా ఆకులు, కొత్తిమీర తరుగు, మొక్కజొన్న పిండి, నిమ్మరసం వేసి బాగా కలపాలి. మిశ్రమం మృదువుగా అయ్యాక చిన్న ఉండలుగా తీసుకుని టిక్కాలు చేసి బంగారు రంగు వచ్చేదాకా రెండు వైపులా వేయిస్తే సరి. ఘుమఘుమలాడే పనీర్ టిక్కా రెడీ!

## కాశ్మీరీ పాలక్ మలై ..

**కావలసినవి :** యోగర్ట్, మలై- పావుకప్పు చొప్పున, కాశ్మీరీ కారప్పొడి-చెంచా, నిమ్మరసం-చెంచా, వెన్న-చెంచా, అల్లం వెల్లుల్లి ముద్ద, మిరియాలపొడి-అర చెంచా, పచ్చిమిర్చి-3, గరం మసాలా-పావు చెంచా, జీలకర్ర పొడి-అరచెంచా, కస్తూరి మెంతి-చెంచా, మొక్కజొన్నపిండి-చెంచా, ఉల్లిపాయ-1, క్యాప్సికం-2, పనీర్-12 క్యూబ్స్, నూనె, ఉప్పు.

**తయారీ :....** మలై, యోగర్ట్, నిమ్మరసం, అల్లం వెల్లుల్లి ముద్ద, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కాశ్మీరీ కారప్పొడి, ఉప్పు, మిరియాల పొడి, గరం మసాలా, జీలకర్ర పొడి, మెత్తగా నలిపిన కస్తూరి మెంతి, మొక్కజొన్న పిండి, వెన్న, ఉల్లి, క్యాప్సికం ముక్కలు వేసి కలపాలి. అందులో పనీర్ కూడా వేసి చితకకుండా కలిపి అరగంట పాటు నాననివ్వాలి. తర్వాత ఉల్లి, క్యాప్సికం, పనీర్.. ముక్కలను పుల్లలకు గుచ్చి ప్యాన్‌లో కొద్ది నూనెతో వేయించాలి. అంతే వహ్వా అనిపించే కాశ్మీరీ పాలక్ మలై సిద్ధం. ❑



# పెట్రోలియం జెల్లీతో..

చర్మ సంరక్షణలో భాగంగా అనేక సౌందర్య సాధనాలు వాడుతాం. అయితే పెట్రోలియం జెల్లీ రెండు మూడు రకాలుగా ఉపయోగపడుతుంది. మేకప్ తొలగించేందుకు, కనుబొమలను అందంగా మలచుకునేందుకు, పర్ఫ్యూమ్ ఎక్కువ సమయం నిలిచి ఉండేందుకు పెట్రోలియం జెల్లీని వాడవచ్చు. అదెలాగంటే..


▸ పెట్రోలియం జెల్లీ పర్ఫ్యూమ్ ప్రైమర్‌గా పనిచేస్తుంది. ఇది పర్ఫ్యూమ్ అణువులను పట్టి ఉంచి ఎక్కువ సమయం పరిమళం నిలిచి ఉండేలా చూస్తుంది. ఫ్లస్ పాయింట్ల 'చెవుల వెనుక, మెడపై భాగం, ముంజేతి) మీద కొద్ది పెట్రోలియం జెల్లీ రాసుకున్న తరువాత పర్ఫ్యూమ్ స్ప్రే చేసుకోవాలి.

▸ కళ్ల మీది నల్లటి వలయాలు పోవాలంటే కాటన్ బాల్ లేదా మేకప్ రిమూవర్ ప్యాడ్ మీద కొద్ది పెట్రోలియం జెల్లీ రాసి కళ్ల మీద 10 నిమిషాలు ఉంచాలి. దాంతో ఐషాడో కరిగి తొలగించడం సులభం అవుతుంది. అంతేకాదు కళ్ల కింద గీతలు ఏర్పడకుండా చూస్తుంది.

▸ కాటుక సరిపడా లేనప్పుడు పెట్రోలియం జెల్లీతో కనురెప్పలను అందంగా మార్చేయవచ్చు. క్యాటిప్ అంత పెట్రోలియం జెల్లీ తీసుకొని కాటుక మాదిరి కనురెప్పల మీద దిద్దుకుంటే సరి. ❑

# దేవుడికి తగిన సమయాన్ని ఇస్తున్నామా?

'యెహోవా యొద్ద ఒక్క వరము అడిగితిని, దానిని నేను వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును నా జీవితకాల మంతయు నేను యెహోవా మందిరములో నివసింపగోరుచున్నాను' (కీర్తన 27:4). దావీదు మహారాజు రాసిన ఈ కీర్తనలో దేవుడి మందిరంపట్ల ఆయనకున్న ఆసక్తిని, ఆరాధన భావాన్ని మనం గ్రహించవచ్చు. దావీదు ఒక రాజు. ఎన్నో బాధ్యతలు కలిగి ఉండేవి. నిత్యం ప్రజల యోగక్షేమాల్ని చూస్తూ ఉండాలి. శత్రువుల నుంచి తన దేశాన్ని, ప్రజల్ని కాపాడుకోవాలి. ఎన్నో పనుల ఒత్తిడిలు ఉంటాయి. అయినా ఇవేవీ దేవుడి ఆలయానికి వెళ్లేందుకు కానీ, ఆయనను ఆరాధించేందుకు కానీ అడ్డుగా మారలేదు. అవును నిజంగా మనం దేవుడి సన్నిధికి వెళ్లాలి, ఆయనను ఆరాధించాలి అనే దృఢమైన మనసు ఎవరికైతే ఉంటుందో వారు ఆయన సన్నిధికి పరుగులుతీస్తూ వెళ్తారు. ఎన్ని పనులున్నా, పరిస్థితులు అనుకూలించకపోయినా సరే దేవుడి సన్నిధికోసం తపిస్తుంటారు.



మనం దేవుడిని ఎంతగా ఘనపరుస్తామో దేవుడు మనల్ని అంతగా ఘనపరుస్తాడు. మనం దేవుడిపై ఎంతటి భయభక్తులు కలిగి ఉంటామో ఆయన కూడా మనపై అంతటి ఆసక్తిని చూపిస్తాడు. 'ఎవడు దీనుడై నలిగిన హృదయముగలవాడై నా మాట విని వణకుచుండునో వానినే నేను దృష్టించుచు న్నాను' (యెషయా 66:2). దేవుడి కనుదృష్టి మనపై ఉండాలంటే మనం కూడా ఎప్పుడూ దీనమనసుతో దేవుడిని సేవించడం అలవర్చుకోవాలి. ఆయన వాక్యాన్ని ధ్యానించాలి. 'వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి' (అపొ 2:42). దేవుడిని విశ్వసించిన మనం నిత్యం ఈ నాలుగు విధానాల్లో ఉన్నప్పుడే మన ఆధ్యాత్మిక జీవితం బాగుంటుంది. తద్వారా దేవుడిని అన్నివిధాలుగా సేవించగలం. ప్రస్తుతం అపవాది మనల్ని దేవుడి సన్నిధిలో ఎక్కువ సమయం గడపకుండా అనేక పనుల భారాన్ని మనపై వేసి, సమయం లేనివిధంగా చేస్తున్నాడు. కాబట్టి దేవుడికి తగిన సమయాన్ని కేటాయించి, ఆయనను సేవిద్దాం. దేవుడు మనకందరికీ అట్టి కృపను దయచేయును గాక..

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# పోరాడి ఓడిన న్యూజిలాండ్

## ఉత్కంఠ పోరులో 5పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు



**ధర్మశాల:** వన్డేప్రపంచకప్‌లో భాగంగాన్యూజిలాండ్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఆస్ట్రేలియా ఐదు పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అసీస్‌జట్టు 49.2ఓవర్లలో 388పరుగులకు ఆలౌటైంది. ఈలక్ష్యచేధనలో కివీస్ నిర్ణీత 50ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 383 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర (108: 82బంతుల్లో 8ఫోర్లు, 5సిక్స్‌లు ) సెంచరీ వృధా అయ్యింది. డారిల్ మిచెల్ (54: 51బంతుల్లో 6ఫోరున్ల ,1సిక్స్ )తో ఆఫ్‌సెంచరీ చేశాడు. చివర్లో జేమ్స్ నీషమ్ (58: 39బంతుల్లో 3ఫోర్లు, 3సిక్స్‌లు ) దూకుడుగా ఆడినా జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయారు. దేవాన్ కాన్వే (28), విల్‌యంగ్ (32), టామ్ లేథమ్ (21), గ్లెన్ పిలిప్స్ (12) మిచెల్ శాంట్నర్ (17) భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. ఆస్ట్రేలియా బోలర్లలో ఆడమ్ జంపా 3, హేజిల్‌వుడ్ 2, కమిన్స్ 2, మ్యాక్స్‌వెల్ ఒకవికెట్ తీశారు. అసీజ్‌కు ఇదిది వరుసగా నాల్గొవ విజయం కాగా .న్యూజిలాండ్‌కు రెండో ఓటమి.

అంతకుముందు బ్యాటింగ్ చేసిన అసీస్‌జట్టులో ఓపెనర్ ట్రావిస్‌హెడ్ (109: 67బంతుల్లో 10ఫోర్లు ,7సిక్సులు) సెంచరీ సాధించాడు. కేవలం 59బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి వేగవతంమైన సెంచరీ చేసిన ఓపెనర్‌గా రికార్డు సృష్టించాడు. డేవిడ్ వార్నర్ (81: 65బంతుల్లో 5ఫోర్లు, 6సిక్స్‌లు )మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడారు. వీరిద్దరూ కలిసి మొదటివికెట్‌కు 175 పరుగులు జోడించారు.

అయితే కివీస్ బౌలర్లు పుంచుకుని వికెట్లు తీయడంతో అసీస్ ఇన్నింగ్స్ కాస్త నెమ్మదించింది. కానీ చివర్లో గ్లెన్ మ్యాక్స్‌వెల్ (41: 24బంతుల్లో 5ఫోర్లు ,2సిక్స్‌లు), కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (37: 14బంతుల్లో 2ఫోర్లు, 4సిక్సులు )దూకుడుగా ఆడారు. ఇంగ్లీష్ (38), మిచెల్ మార్ష్ (36) పర్వాలేదనిపించారు. స్టీవ్ స్మిత్ (18), మార్నస్ లబుషేన్ (18) విఫలమయ్యారు. కివీస్‌బౌలర్ల లో బౌల్ట్ 3, గ్లెన్ పిలిప్స్ 3, మిచెల్ శాంట్నర్ 2, మ్యాట్ హెన్రీ, జేమ్స్ నీషమ్ చెరో వికెట్ తీశారు.



## నేడు ఇంగ్లాండ్‌తో భారత్ ఢీ

### లక్నో వేదికగా 2గంటలకు మ్యాచ్ ప్రారంభం

**లక్నో:** 2023 వరల్డ్‌కప్‌లో టీంఇండియా దూసుకుపోతుంది. అడిన 5మ్యాచ్‌లల్లో అన్నింటిలోనూ గెలిచి విజయకేతనం ఎగురవేసింది. ఇక తర్వాతి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇంగ్లాడ్‌తో నేడు తలపడనుంది. లక్నోవేదికగా మధ్నాహ్నం 2గంటల నుంచి ఈమ్యాచ్ జరగనుంది. ఓటమి ఎరుగకుండా తన ఫామ్‌ను కొనసాగిస్తున్న చేస్తున్న టీమిండియా ఇంగ్లాండ్‌పై గెలుపుకోసం కన్నేసింది. వరోవైపు భారత్‌పై గెలిచి తమసత్తానిరూపిం చుకోవాలని ఇంగ్లాండ్ భావిస్తుంది. ఇదిలా ఉంటే ..గాయం కారణంగా ఈమ్యాచ్‌కు కూడా టీమిండియా ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా దూరమయ్యాడు. దీంతో ఆతని స్థానంలో సూర్యకుమార్‌ను ఆడించాలనే ఆలోచనతో టీంమేనెజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే .న్యూజిలాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సూర్య ఏమాత్రం ప్రభావం చూపలేదు. అయితే ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో టీంఇండియా ఒకేమార్పుతో బరిలోకి దిగనున్నట్లు సమాచారం. మహ్మద్‌సిరాజ్ ఆడే అవకాశాలు లేకపోవడం..లోక్నోలో స్పిన్‌కు ఎక్కువగా అనుకూలం ఉండటం కారణంగా అతని స్థానంలో వెటరన్ స్పిన్నర్ రవించంద్రన్ అశ్వన్‌ను ఆడించనున్నట్లు తెలుస్తుంది.

## ప్రపంచకప్‌లో మరో సంచలనం

### బంగ్లాదేశ్‌పై నెదర్లాండ్స్ గెలుపు

### 87 పరుగుల తేడాతో ఘనవిజయం



**కలకత్తా:** భారత్ వేదికగా జరుగుతన్న వన్డే ప్రపంచకప్ సంచలనాలకు నెలవుగా మారింది. ఈమెగా టోర్నిలో నెదర్లాండ్స్ మరోజట్టుకు షాకిచ్చింది. మొన్న సౌతాఫ్రికాను ఓడించిన నెదర్లాండ్ నేడు బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. శనివారం కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్స్‌వేదికగా జరిగిన మ్యాచ్‌లో 87పరుగుల తేడాతో విజయం సాధించింది. 230 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ జట్టు 42.2 ఓవర్లలో 142పరుగులకు ఆలౌటైంది. బంగ్లా బ్యాటర్లలో మెహిదీ హసన్ మిరాజ్ (35: 40బంతుల్లో 5ఫోర్లు, 1సిక్స్ )ఫర్వాలేదనిపిచ్చాడు. మమ్మాదుల్లా (20), ముస్తాఫిజుర్ రెహమాన్ (20), మహేదీ హసన్ (17), తాంజిద్ హసన్ (15) రెండు అంకెల స్కోరు సాధించారు. లిటన్‌దాస్ (3), నజ్ముల్ హుస్సేన్ శాంటో (9), కెప్టెన్ షకీబ్ అల్ హసన్ (5), ముష్ఫికర్ రహీమ్ (1)లు విఫలం కావడంతో బంగ్లాదేశ్‌జట్టుకు ఓటమి తప్పలేదు. నెదర్లాండ్స్ బౌలర్లలో పాల్‌వాన్ మీకెరెన్ నాలుగు వికెట్లు తీశాడు. బాస్‌లీడే రెండు వికెట్లు పడగొట్టాడు. లోగాన్ వాన్‌బీక్, అర్యన్ దత్, కోలిన్ అకెర్మాన్ తలా ఒక వికెట్ తీశారు.

**రాణించిన కెప్టెన్ స్కాట్‌ఎడ్వర్డ్స్...**

టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ నిర్ణీత 50ఓవర్లలో 229 పరుగులలకు ఆలౌటైంది. కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (68: 89బంతులోన్ల 6ఫోర్లు)తో హాఫ్ సెంచరీ చేశాడు. వెస్లి బరేసి 41, సిబ్రాండ్ ఎంగెల్‌బ్రెచ్ట్ 35, లోగాన్‌వాన్ బీక్ 23పరుగులు చేశారు. అయితే నెదర్లాండ్ బ్యాటింగ్ మొదట్లో స్వల్ప వ్యవధిలోనే రెండు షాకులు తగిలాయి. 4పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈదశలో అకెర్మాన్ (15)తో జట్టుకట్టిన బరేసి నిలకడగా ఆడి ఇన్నింగ్ చక్కదిద్దాడు. ఈక్రమంలో హాఫ్‌సెంచరీ దిశగా సాగుతున్న బరేసిని ముస్తాఫిజుర్ పెవిలియన్‌కు పంపాడు. తరువాతి ఓవర్‌లోనే షకీబ్‌బౌలింగ్‌లో అకెర్మాన్ ఔటయ్యాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో ముస్తాఫిజుర్ రెహమాన్, షోరిఫుల్ ఇస్లాం, మహేదీ హసన్, తస్కిన్ అహ్మద్‌లు తలా రెండు వికెట్లు తీశారు. కెప్టెన్ షకీబ్ ఓవికట్ పగగొట్టాడు.

## 'మాకు రూ.20 కోట్లు ఇవ్వకుంటే చంపేస్తాం'..

### ముఖేష్ అంబానీకి మరోసారి బెదిరింపులు



**ముంబై, అక్టోబరు 28:** ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీకి మరోసారి బెదిరింపులు రావడం కలకలం రేపింది. అంబానీ కంపెనీకి చెందిన ఓ ఇ-మెయిల్ ఐడికి గుర్తుతెలియని వ్యక్తి నుంచి బెదిరింపు మెయిల్ వచ్చింది. 'మా దగ్గర మంచి షూటర్లున్నారు. రూ.20కోట్లు ఇవ్వకపోతే చంపేస్తాం' అని ఆ మెయిల్‌లో ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో, ముఖేష్ అంబానీ సెక్యూరిటీ ఇన్‌ఛార్జ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన ముంబై గాయ్‌దేవీ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. షాదాబ్ ఖాన్ అనే వ్యక్తి నుంచి ఆ బెదిరింపు మెయిల్ వచ్చినట్లు గుర్తించారు. అతడి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గతేడాది కూడా అంబానీ కుటుంబానికి ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం విదితమే. 2022 ఆగస్టు 15వ తేదీన ఓ వ్యక్తి రిలయన్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న హార్‌కిసాన్ దాస్ ఆసుపత్రికి బెదిరింపు ఫోన్ వచ్చింది. ఆసుపత్రిని పేల్చేస్తామని, అంబానీ కుటుంబాన్ని చంపేస్తామని నిందితుడు బెదిరించాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. 2021లో అంబానీ నివాసం ఆంటిలియా సమీపంలో పేలుడు పదార్థాలతో కూడిన ఓ స్కార్పియో కారును నిలిపి ఉంచడం సంచలనం సృష్టించిన విషయం విదితమే. ఈ ఘటన జరిగిన వారం రోజులకే స్కార్పియో యజమాని మన్‌సుఖ్ హీరేన్ అనుమానాస్పద రీతిలో చనిపోయారు. ఈ కేసులను తొలుత ఇన్‌స్పెక్టర్ సచిన్ వాజే దర్యాప్తు చేపట్టగా, తర్వాత ఆయనే ప్రధాన సూత్రధారిగా తేలడం విశేషం. దీంతో ఎన్ఐఎ అధికారులు ఆయనను అరెస్టు చేశారు. ఈ ఘటన తర్వాత నుంచి ముఖేష్ అంబానీ, ఆయన కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వమే భద్రత కల్పిస్తోంది.

## ఐపిఒకు 'హోసనా కన్జుమర్' లిమిటెడ్



**ముంబై, అక్టోబరు 28:** ఇటీవల వరుస ఐపిఒలకు కొద్దిగా విరామం వచ్చింది. అయితే ఈ గ్యాప్ తర్వాత మార్కెట్లోకి కొత్త కంపెనీ ఐపిఒ ఈ నెలలో ప్రారంభం అవుతోంది. చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్ల కన్ను ఇప్పుడు దీనిపై పడింది. వినియోగదారులకు నేరుగా ఉత్పత్తులను విక్రయించే మామాఎర్త్ మాతృ సంస్థ హోసనా కన్జుమర్ లిమిటెడ్ తన ఐపిఒతో ఈ నెల మార్కెట్లోకి వచ్చేస్తోంది. రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ఈ ఐపిఒ అక్టోబరు 31న తెరవబడుతోంది. నవంబరు 2న ఐపిఒ క్లోజ్ అవుతున్నప్పటికీ అక్టోబరు 30న యాంకర్ ఇన్వెస్టర్ల కోసం తెరవబడనున్నట్లు సెబి ఫైలింగ్స్ ప్రకారం వెల్లడైంది. ఈ ఐపిఒలో రూ.365 కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల ఫ్రెష్ ఇష్యూ ఉంటుందని కంపెనీ వెల్లడించింది. ఇదే క్రమంలో 41.25 మిలియన్ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ఇది గతంలో విక్రయించాలనుకున్న 46.82 మిలియన్ షేర్ల కంటే తక్కువ కావడం విశేషం. ఐపిఒ కోసం కంపెనీ మార్కెట్ రెగ్యులేటరీ సెబీ వద్ద డిసెంబరు 2022లోనే ముసాయిదా సమర్పించినప్పటికీ, ఆగస్టు 2023లో దీనికి సంబంధించిన అనుమతులు వచ్చాయి. కంపెనీ తన షేర్లను ఎన్ఎస్ఇ, బిఎస్ఇలలో ఏకకాలంలో లిస్టింగ్ చేయాలని నిర్ణయించింది. కంపెనీ షేర్లు స్టాక్ మార్కెట్ లిస్టింగ్ నవంబరు 10నఉంటుందని తెలిసింది. ఈ కంపెనీని 2016లో భార్యాభర్తలు వరుణ్-గజల్ అలఘ్ కలిసి స్థాపించారు. అయితే 2022లో కంపెనీ యూనీకార్న్‌గా గుర్తింపుపొందింది. తాజా ఐపిఒ ద్వారా చాలా మంది పెట్టుబడి దారులు కంపెనీలో తమ వాటాలను విక్రయించాలని చూస్తున్నారు. తాజా ఐపిఒలో కంపెనీతన ఉద్యోగులకు కోటి రూపాయలు విలువైన షేర్లను రిజర్వ్ చేసింది. కంపెనీ వ్యాపారం విషయానికి వస్తే బ్యూటీ, బేబీకేర్, స్కిన్‌కేర్ ఉత్పత్తులను తయారుచేసి నేరుగా వినియోగదారులకు విక్రయిస్తోంది.

## '70 పని గంటల' వ్యాఖ్యను స్వాగతించిన జిందాల్



**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటల చొప్పున పనిచేయాల్సిన అవసరం ఉందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి వ్యక్తం చేసిన అభిప్రాయంపై పలువురు ప్రముఖులు స్పందిస్తున్నారు. జెఎస్ డబ్ల్యూ చైర్మన్ సజ్జన్ జిందాల్ నారాయణమూర్తి అభిప్రాయానికి సానుకూలత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని రోజుకు 14 నుంచి 16 గంటలు పనిచేస్తారని వెల్లడించారు. 'నారాయణ మూర్తి అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. ఆయన మాట్లాడింది అంకితభావం గురించి. మనమంతా గర్వపడేలా 2047లో భారత్‌ను సూపర్‌పవర్‌గా మార్చాలి. వేగంగా అభివృద్ధి చెందుతున్న మనలాంటి దేశానికి వారానికి ఐదు రోజుల పని విధానం అవసరం లేదు. మన ప్రధాని మోడీ రోజూ 14 నుంచి 16 గంటలు పనిచేస్తున్నారు. నా తండ్రి రోజుకు 12 నుంచి 14 గంటలు సంస్థ ఎదుగుదలకు కేటాయించేవారు. నేను 10 నుంచి 12 గంటలు పనిచేస్తున్నా' అని జిందాల్ అన్నారు. మోడీ గతంలో చెప్పిన విషయాన్ని ఉదహరించారు. 'మన పనలో ఆనందాన్ని, దేశ అభివృద్ధిని చూడాలి. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన పరిస్థితులు, సవాళ్లు భిన్నమైనవి. ఆ దేశాల ప్రజలు వారానికి నాలుగు నుంచి ఐదు రోజులు పనిచేస్తున్నారు. వారి ముందు తరాలు సుదీర్ఘంగా పనిచేయడమే అందుకు కారణం. అందుకే వేరే దగ్గరి వర్క్ వీక్‌ను మనకు ప్రమాణంగా చూడలేం. భారత్‌కున్న అతిపెద్ద సానుకూలత యువతే. అందుకే భారత్‌కు సూపర్ పవర్ హోదా కోసం యువత విశ్రాంతి కంటే పనికే ప్రాధాన్యత ఇవ్వాలి. మనం పురోగతి చెందుతుంటే, వాటంతట అవే సౌకర్యాలు కూడా వస్తాయి. 2047 నాటికి దేశ యువత మన త్యాగాల ప్రయోజనాలను పొందుతారు' అంటూ అధిక పనిగంటల ప్రాముఖ్యతను జిందాల్ వివరించారు.

## బులియన్ మార్కెట్ కళకళ



**ముంబై, అక్టోబరు 28:** బంగారం ధరలు భగ్గున మండిపోతున్నాయి. ప్రపంచ పరిస్థితులతో అనూహ్యంగా యూటర్న్ తీసుకున్న గోల్డ్ ధరలు భారతీయ కొనుగోలుదారులను నిరాశకు గురిచేస్తున్నాయి. 22 క్యారెట్ల పసిడి ధరలు శనివారం 10 గ్రాములకు రూ.600 పెరిగాయి. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, చెన్నైలో రూ.57,550, ముంబైలో రూ.57,400, ఢిల్లీలో రూ.57,550, కోల్‌కతాలో రూ.57,400, కేరళలో రూ.57,00, పుణెలో రూ.57,400, వడోదరలో రూ.57,450, జైపూర్‌లో రూ.57,550, కోయంబత్తూరులో రూ.57,550, నాసిక్‌లో రూ.7,430, మైసూర్‌లో రూ.57,400, గురుగామ్‌లో రూ.57,550, బళ్లారిలో రూ.57,400, నోయిడాలో రూ.57,550 వద్ద కొనసాగాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల బంగారం ధర 10గ్రాములకు రూ.660 మేర పెరిగింది. దీంతో చెన్నైలో రూ.62,780, ముంబైలో రూ.62,620, ఢిల్లీలో రూ.62,770, కోల్‌కతాలో రూ.62,620, కేరళలో రూ.62,620, పుణెలో రూ.62,620, వడోదలో రూ.62,670, జైపూర్‌లో రూ.62,770, కోయంబత్తూరులో రూ.62,780, నాసిక్‌లో రూ.62,650, మైసూరులో రూ.62,620, గురుగామ్‌ల రూ.62,770, బళ్లారిలో రూ.62,620, నోయిడాలో 62,770 రూపాయలుగా ఉన్నాయి. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లోని నగరాల్లో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల పసిడి ధర 57,400 రూపాయలు, 24 క్యారెట్ల గోల్డ్ రేటు 62,620 రూపాయల వద్ద కొనసాగాయి. ఇక వెండి ధరలు కేజీకి 77,500 రూపాయలుగా ఉంది. ప్రస్తుతం ఉన్న స్థితిలో చాలా మంది బంగారం కొనాలా, వాయిదా వేసుకోవాలా అనే అయోమయంలో ఉన్నారు. యుద్ధ భయాలు కొనసాగుతున్న వేళ మరింత కాలం బంగారంలో పెట్టుబడులకు సరైన సమయం కాదని తెలుస్తోంది.


## వాణిజ్యం

## ప్రైవేటు బ్యాంకులకు ఆర్‌బిఐ ఆదేశం



**ముంబై, అక్టోబరు 28:** బోర్డులో ఎండీ, సిఇఒతోపాటు ఇద్దరు హోల్‌టైమ్ డైరెక్టర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్ని ప్రైవేటు బ్యాంకులు, విదేశీ బ్యాంకుల సబ్సిడరీలను ఆర్‌బిఐ కోరింది. వారసత్వ బదిలీకి వీలుగా ఈ సూచన చేసింది. బ్యాంకింగ్ రంగంలో పెరుగుతున్న సంక్లిష్టతల నేపథ్యంలో ప్రస్తుత, భవిష్యత్తులో రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా సమర్థవంతమైన సీనియర్ మేనేజ్‌మెంట్ బృందం అవసరమని గుర్తు చేసింది. 'ఇలాంటి సమర్థవంతమైన బృందాన్ని ఏర్పాటుచేయడం వల్ల నాయకత్వ బదిలీకి కూడా సాయపడుతుంది. ఎండీ, సిఇఒలకు సంబంధించి గరిష్ట వయసు నిబంధనల అమలుకు వీలు కల్పిస్తుంది' అని ఆర్‌బిఐ తన తాజా ఆదేశాల్లో పేర్కొంది. కార్యకలాపాల స్థాయి, వ్యాపారం, సంక్లిష్టతలు, ఇతర అంశాల ఆధారంగా బోర్డులో గరిష్టంగా ఎంత మంది హోల్‌టైమ్ డైరెక్టర్లు ఉండాలనే అంశాన్ని బ్యాంకుల బోర్డులు నిర్ణయించుకోవచ్చని పేర్కొంది. హోల్‌టైమ్ డైరెక్టర్లకు సంబంధించి ప్రస్తుత బ్యాంకు బోర్డులు కనీస అవసరాలకు అనుగుణంగా లేవంటూ, ఇక్కడినుంచి నాలుగునెలల్లోగా హోల్ టైమ్ డైరెక్టర్ల నియామకం విషయమై ప్రతిపాదనలను సమర్పించాలని కోరింది.

## వన్‌ప్లస్, రెడ్‌మీ స్మార్ట్‌టివిల విక్రయాలు బంద్!



**ముంబై, అక్టోబరు 28:** చైనీస్ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థలు వన్ ప్లస్, రెడ్‌మీలు భారత్‌లో తమ స్మార్ట్‌టివిల ఉత్పత్తి, అమ్మకాలను నిలిపి వేయనున్నట్లు ఒక నివేదిక పేర్కొంది. దీనికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియలేదు. అయితే కంపెనీల అధికారులు ఈ విషయంపై ఇంకా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. పరిశ్రమ వర్గాలు పేర్కొన్న దాని ప్రకారం, ఇండియాలో స్మార్ట్ టెలివిజన్ విభాగంలో ఈరెండు కంపెనీలు కూడా మంచి మార్కెట్‌ను కలిగి ఉన్నాయి. అయి నా కూడా తమ ఉత్పత్తి, అమ్మకాలను నిలిపివేయాడానికి నిర్ణయించుకున్నాయని తెలిపాయి. మొదటగా భారత్‌లో స్మార్ట్ ఫోన్ విభాగంలో అడుగుపెట్టిన వన్‌ప్లస్, రెడ్‌మీ కంపెనీలు స్మార్ట్‌టివి విభాగంలోకూడా బాగారాణిస్తున్నాయి. 2022లో కౌంటర్ పాయింట్ రీసెర్చ్ అధ్యయనం ప్రకారం, వన్‌ప్లస్ గత సంవత్సరం వేగంగా అభివృద్ధి చెందుతున్న స్మార్ట్‌టివి బ్రాండ్‌లలో ఒకటి. మరోవైపు షావోమీ కూడా 2022లో దేశంలో స్మార్ట్‌టివిల మార్కెట్లో మెరుగైన స్థానంలో ఉంది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, డిస్నీ ప్లస్‌హాట్‌స్టార్ వంటి స్ట్రీమింగ్ సేవలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో స్మార్ట్ టివిలకు కూడా ఎక్కువగా గిరాకీ ఉంది. ఈ సమయంలో రెండు కంపెనీలు కూడా భారత్‌నుంచి నిష్క్రమించడం అతి పెద్ద విషయం. స్మార్ట్‌టివిల విభాగంలో భారత్ నుంచి వైదొలగినప్పటికీ స్మార్ట్‌ఫోన్ల విభాగంలో మాత్రం ఉత్పత్తి, అమ్మకాలను కొనసాగించనున్నాయని నివేదిక పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.